ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 288, పేజీలు : 12 వెల : 6.50

**ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం**
**రిక్టర్‌స్కేలుపై 6.9గా నమోదు** 9లో

**18గంటల ఎన్‌కౌంటర్: ఐదుగురు ఉగ్రవాదుల హతం**


శుక్రవారం మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

### మధ్యప్రదేశ్ పోలింగ్‌లో ఘర్షణలు

# ఓటింగ్ 71శాతం

## చత్తీస్‌గఢ్ మలివిడతలో 68%

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్17:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర ఉద్రిక్తతలు,హింసాత్మక ఘటనల మధ్య ముగిశాయి. 230 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరగ్గా శుక్రవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నాం 5గంటల వరకు 71.11శాతం పోలింగ్ నమోదైంది.రాజ్‌నగర్ నియోజకవర్గంలో ≫2

# రైతన్నలకు పూర్తిహక్కు

### 35 లక్షల ఎకరాల్లో పేదలకు హక్కుదారు పట్టాలు పంపిణీ
### 53 నెలల పాలనలో 4.10 లక్షల కోట్ల మహిళలకు అందించాం
### నూజివీడు బహిరంగ సభలో సిఎం జగన్



శుక్రవారం నూజివీడులో జరిగిన సభలో అసైన్డ్ భూములకు శాశ్వత హక్కుదారు పట్టాలు అందజేస్తున్న సిఎం జగన్

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు:** ఇప్పటి వరకు కేవలం అనుభవదారులుగా వున్న రైతన్నలకు నేటి నుండి చట్టబద్దంగా సంపూర్ణ హక్కులు కల్పిస్తున్నాం..గత 53నెలల వైసిపి పాలనలో పేదవాడిని గుండెల్లో పెట్టుకుని సంక్షేమపథకాలు అందజేస్తున్నాం..అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం..నా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలపై నా ప్రేమ ఎప్పుడూ చూపిస్తూనే వుంటా..అయితే పెత్తందారులకు ఈ పిలుపు నచ్చదు.. నా పిలుపు మనసులో మాత్రమే కాకుండా 53 నెలల పరిపాలనలో వర్గాల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించామనే దానిని నేడు నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో నిషేధిత జాబితా (22ఏ)లో వున్న అసైన్డ్ భూములు, చుక్కల భూములు, ఇనామీ భూములు, పోడు భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములు, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ భూములు అనుభవదారులకు చట్టబద్ధంగా హక్కుదారులను చేస్తూ పట్టాలు అందించడమే ఇందుకు నిదర్శనం. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు తన గజదొంగల ముఠా కోసం పేదల ప్రయోజనాలను తాకట్టు పెట్టి సామాజిక అన్యాయం చేశారు. వైసిపి 53 నెలల పరిపాలనలో సామాజిక న్యాయం అనేది ఒక విధానంగా అమలు చేస్తున్నాం..మీకు నా వల్ల మంచి జరిగిందని భావిస్తే మీ బిడ్డగా మీరే తోడై సైనికులుగా నిలవండి..మీ అందరి ఆశీస్సులు వున్నంత వరకు ఎవ్వరితో పొత్తులు వుండవు..ఒక్క ప్రజలతో మాత్రమే పొత్తు వుంటుంది..తోడేళ్లు ఏకమై వచ్చినా ≫2

# సంక్షేమం 98% అమలు

### రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులతో ఏకుటుంబం ఉండరాదన్నదే లక్ష్యం
### పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం
### 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎనలేని ప్రోత్సాహం
### ఒక కుటుంబానికి ఒక ప్లాటు: సిఎం జగన్

**విజయవాడ.నవంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్యకు ప్రజల నుంచి అనుహ్యంగా స్పందన లభిస్తుందని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి లభిస్తున్న ఆదరణ మరింత ఉత్సాహన్ని నింపుతుందని వ్యాఖ్యానించారు.ప్రజలందరికి ఏమీ చేయగలనో అవే వాగ్దా నం చేసాను, చేయలేనివి చేస్తానని డాంబికాలకు పోలేదు.అందుకే నవర త్నాలు పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచాను.అన్ని సంక్షేమ పథకాలను 98శాతం అమలు చేసారు.ఇంటింటికి ప్రజాప్రతినిధి పంపించి మరి సంక్షేమం అందని అర్హత కలిగిన లబ్దిదారులకు ప్రయోజనం కలిగించాను.ఏ ఒక్కరు పేదరికంలో ఉండకూడదని,తమకంటూ ఆర్థిక అస్దిత్వం కలిగి ఉం డాలన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం ఇస్తు న్న సమాచారాన్ని గమనిస్తే 2,40కోట్ల కుటుంబాలు సంక్షేమాన్ని అందు కున్నాయి,ఇంకా జగనన్న తమకు అండగా ఉంటాడనే అభిప్రాయం వారిలో ఉందన్నారు.ఎందరో లబ్ది పొందని ప్రజలు అడిగితే జగనన్న ఏమైన మన కోసం చేస్తాడనే విశ్వాసంతో ఉన్నారు.విద్యా,వైద్య,వ్యవసాయ,ఉపాధి రం గాల్లో ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలకు ప్రజల మద్దతు ఉం దన్నారు సంక్షేమాభివృద్ధి పథకాలను ఆర్థికంగా ఎంతటి వ్యయాన్ని చేయ డానికైనా ప్రభుత్వం వెనకడుగు వేయదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహ నరెడ్డి స్పష్టం చేసారు. జగనన్న ఆరోగ్య సురక్ష,విలేజీ క్లినికు ్లలు, నవ రత్నాల పథకాల పరిధిలోని పలు సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా జరగాలని సీఎం సూచించారు.ప్రయోజనం కోసం అర్జీ ్జలుదాఖలు చేసుకున్న వారికి అర్హత ఉంటే నిర్ద్ ష్ట వ్యవధిలో లబ్దికలిగిం చాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్ద ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబ డ్డాయన్నారు.ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు.రైతులందరికి శాశ్వతంగా ఆర్డీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగు తుందన్నారు.ఈ నిర్మాణాలు నిర్దిష్టవ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణా ళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు.సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు,ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేట ప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్దితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత ్తనంగాని, ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ ్ట చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డ ర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్దితి కన్పిస్తుందన్నారు.తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు రైతులకుఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యం ≫2

### ఎస్ఐ నోటిఫికేషన్‌పై
# హైకోర్టు స్టే

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఐ నోటిఫికేషన్‌పై రాష్ట్ర హైకోర్టు స్టేవిధించింది. నియమాకాల్లో తమకు అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ నిర్వహించింది.ఎత్తు అంశంలో అభ్యర్థులకు తీరని అన్యాయంజరిగిందని పిటిషనర్ల న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.గతంలో అర్హులైన వారిని, ప్రస్తుతం అనర్హులుగా ప్రకటించారని పిటిషన్ వేసారు.దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణచేపట్టింది. బాధితుల తరపున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు విన్పించారు.

గతంలో అర్హులైన వారు ప్రస్తుతం ఎలా అనర్హులవుతారని పోలీసు నియామక బోర్డు ఏపీ హైకోర్టు ధర్మాసనం ఎస్ఐ నోటిఫికేషన్‌పై స్టే విధిం చింది. రాష్ట్రంలో ఎస్ఐ రిక్రూట్‌మెంట్‌బోర్డు ఎస్ఐల ఎంపిక కోసం శారీరక దారుఢ్యం, ఎత్తుకు సంబంధించి కొన్ని నిబంధనలను వెలువరించింది. ఈ నిబంధనలు గతంలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఎస్ఐ పోస్టు అభ్యంర్థులు కొందరు ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. న్యాయవివాదాలు ఫలితాలు వెలువడతాయనే క్రమంలో ఎత్తుకు సంబంధించి అర్హత,అనర్హతలపై ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైన పిటిషన్‌ను విచా రించిన హైకోర్టు ఎస్ఐ నోటిఫికేషన్‌పై నిలుపదల చేసింది.



శుక్రవారం స్థానిక హోటల్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి చెల్లుబోయిన, కలెక్టర్

# కులగణనకు భారీ స్పందన

### ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సమగ్ర గణన ద్వారా మేలు
### సిఎం జగన్ చరిత్రలో మిగులుతారు
### రాష్ట్ర సమాచార మంత్రి వేణుగోపాల కృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద వర్గాలకు సామాజిక న్యాయం చెయ్యాలనే ఒక మంచి ఆలోచనతో ప్రజల నుంచి వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకుల ఆలోచనలను సూచనలు, సలహాలను పరిగణలోనికి తీసుకుని సమగ్ర కుల గణన సర్వే చేపట్టడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్ణయం స్వాగతీయమని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిసు ్తన్నారని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి చెల్లు ్లబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మంజీర హోటల్ సమావేశ మందిరంలో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన ప్రతినిధులు, అధికారులు, మేధావులతో ప్రాంతీయ కులగణన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జిల్లా ఎంపి మార్గాని భరత్‌రామ్, ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు, శాసనసభ్యులు జక్కంపూడి రాజా, య ఎం వివిధ సంఘాల, కార్పొరేషన్ల చైర్మన్, సభ్యులు, అధికారులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అట్టడుగున ఉన్న కులాలను గుర్తించి వారికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా గుర్తింపు తెచ్చేందుకు దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కులగణన సర్వే శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు.వెనుకబడిన తరగతులు ఉన్నత వర్గాల్లోని పేదలను ఆదుకోవాలనే ≫2


పులపత్తూరులో ఇంకా గోడల దశలోనే పక్కా ఇళ్లు

## చెయ్యేరు జలవిలయానికి
# నేటితో రెండేళ్లు

### ప్రాజెక్టు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో?
### సర్వస్వం కోల్పోయిన బాధితుల ఇళ్లకు దిక్కేది?

**రాజంపేట అర్బన్, నవంబరు 17 ప్రభాతవార్త:** చెయ్యేరు ప్రాజెక్టు పోయి బోరుమంటోంది. ఆయకట్టు రైతాంగం లబోదిబోమంటోంది. వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులు అష్టకష్టాలు పడుతున్నారు. చుక్కనీరు లేక అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ప్రాజెక్టు పునర్నిర్మాణం ఎప్పుడు జరుగుతుందా అని వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. కొత్త ప్రాజెక్టు కడుతున్నట్లేనని అధికారులు చెబుతున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయిన జలవిలయానికి నేటికి రెండేళ్ళు. విలయం జరిగి రెండేళ్లు అవుతున్నా ఇంకెప్పుడు అన్నమయ్య ప్రాజెక్టు ప్రారంభిస్తారు జగనన్నా అంటూ వేలాది మంది రైతులు ప్రశ్నిస్తున్నారు. సిఎం సొంత జిల్లాలోనే ఒక ప్రాజెక్టు కొట్టుకుపోయి ఇలాంటి దయనీయ పరిస్థితి ఏర్పడిందంటే తాము తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో పాలకులను ప్రశ్నిస్తున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం 2021 నవంబరు 19న జలవిలయంతో నామరూపాలు లేకుండా కొట్టుకుపోయింది. 39 మంది ప్రాణాలు గాలిలో కలిశాయి. 4గ్రామాల ప్రజలు సర్వస్వంకోల్పోయారు. 448ఇళ్లు నామరూపాలు లేకుండా కొట్టుకుపోయాయి. ప్రాజెక్టు దుర్ఘటన జరిగిన అనంతరం వరద గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించి బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టును త్వరగా నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇస్తుందని నమ్మబలికారు. నీటిలో ఏఒక్క హామీ అమలు కాలేదు. జలవిలయంలో మరణించిన కుటుంబాలకు 5 లక్షలు డ్వాక్రా రుణాల మాఫీ మాత్రం జరగింది. దుర్ఘటన జరిగిన ఒకటిన్నర సంవత్స రం తర్వాత కాని పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం పనులు ప్రారంభించలేదు. ఇళ్లు కూడా మీరే నిర్మించుకోవాలని జగన్ సర్కార్ వరద బాధి తులకు షాకిచ్చింది. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఓ కాంట్రాక్టర్‌కు పనులు చేపించే ≫2

# ఉపాధి హామీ నిధులు దారి మళ్లింపు

### కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి
### ఏపిలో పర్యాటక శాఖ ఉందా?
### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



శుక్రవారం నెల్లూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**నెల్లూరు నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం:** ప్రపంచ దేశాలకు ధీటుగా భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా చేయడమే కాకుండా, దేశ ప్రజలకు సుపరిపాలనను అందించడంలో ప్రధాని నరేంద్ర మోదీ తనకు తానే సాటి అన్నట్లు పరిపాలనను కొనసాగిస్తున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కొనియాడారు. శుక్రవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని కస్తూరిబా గార్డెన్స్‌లో శక్తి కేంద్ర ప్రముఖ్, పోలింగ్‌బూత్ అధ్యక్షుల సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. నరేంద్రమోడీ చేస్తున్న అభ్యున్నతిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. దేశ రాజకీయాల్లో ఇప్పటి వరకు ఎలాంటి మచ్చలేని నాయకుడు మోదీయేనని పురంద్రీశ్వరి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యతను ఇస్తూ, అందరి అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాడన్నారు. కరోనా సమయంలో పేదలకు ఉచితంగా 5 కిలోల బియ్యం,1కేజీ కందిపప్పు కేంద్రం అందించిందని, పేదవారికి ఆహారం దానిని అలాగే అందించాలనే ఉద్దేశ్యంతో ఐదేళ్ళపాటు ఉచితంగా బియ్యాన్ని ఇవ్వాలని ఆ పథకాన్ని అలాగే మోదీ కొనసాగిస్తున్నాడన్నారు. పేదవాటి సొంతింటి కోసం ఆవాస్ యోజన పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు. అయితే ఆ పథకం ద్వారా కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇస్తే, ఆ నిధులతో కావలిలో ఇళ్ళను నాశిరకంగా నిర్మించడంతో చిన్నపాటి వర్షాలకు అవి కూలిపోవడం చూస్తుంటే వైసీపీ నేతలు ఎంత దోపిడీకి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని అందులో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. అమృత్ పథకం కింద నెల్లూరు నగరానికి నిధులు ఇస్తే వాటిని ఈ ప్రభుత్వం ఏమి చేసిందో లెక్కలు లేవన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగాన్ని విస్మరించిందని, రాష్ట్రంలో అనేక పర్యాటక రంగానికి ఉపయోగపడే అనేక ప్రాంతాలు ఉన్నాయన్నారు. వాటిని అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి ఆదాయంతోపాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అసలు రాష్ట్రంలో పర్యాటక శాఖ ఉందా అని, పర్యాటక ప్రాంతాలను పట్టించుకోవడమే ఈ ప్రభుత్వం మానేసిందన్నారు. గూడూరు నుంచి విజయవాడకు మూడో రైల్వేలైన్ కేంద్రఏర్పాటు చేసిందని ఆమె ≫2



### ఫార్మా కోర్సులకు
## బైపిసి నుంచి సీట్లు
### క్రీడల కోటా కింద భర్తీకాని సీట్లు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మసీ కోర్సుల కోసం ఇంటర్మీడియట్ బైపిసి విభాగం నుండి నిర్దేశించిన సీట్లు కేటాయింపును శుక్రవారం పూర్తి చేసినట్లు ఏపీఇఎపిసెట్-2023 ప్రవేశాల కన్వీనర్ ,సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బిఫార్మాశీ, ఫార్మాడి, ఫార్మా స్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి 192 ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలల్లో 10,423సీట్లు అందుబాటులో ఉండగా 141 సీట్లు మినహా 10,282 సీట్లు భర్తీ చేసామన్నారు.తుది జాబితా రానందునే క్రీడా కోటా సీట్లు వాయిదా వేసామన్నారు.బైపిసీ స్ట్రీమ్‌కు ఫార్మా కోర్సుల కోసం సమోదైన వారి సంఖ్య 15,456గా ఉందన్నారు.వీరిలో 15,395 మంది అర్హత సాధించగా, 14,832 మందికి తుది ఎంపికలో సీట్లు కేటాయించామని చదలవాడ నాగరాణి వివరించారు.రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ నుండి తుది మెరిట్ జాబితా రావలసి ఉన్నందన్నారు.అందుకే ,47 క్రీడల కోటా సీట్లును భర్తీ చేయలేదని వివరించారు. తుది గడువులోగా వీటిలో కుడా విద్యార్థులను కేటాయిస్తామని తెలిపారు,ఫార్మా ఇంజనీరింగ్ కోర్సులకుసంబంధించి ఒకవిశ్వవిద్యాలయం, మూడు ప్రైవేటు కళాశాలలనుంచి 150 ≫2



# భారీ తిమింగలం

### భావనపాడు తీరానికి కొట్టుకొచ్చిన వైనం

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) నవంబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాకుళంజిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్రతీరానికి శుక్రవారం ఉదయం మృతిచెందిన ఒక భారీ తిమింగలం కొట్టుకువచ్చింది.ఈ తిమింగలం సుమారు 10 టన్నులు బరువు ఉంటుందని స్థానిక మత్స్యకారులు తెలిపారు. ఈ తిమింగలం సుమారు 45 మీటర్ల పొడవు, పది మీటర్ల వెడల్పుఉంది. సముద్రంలో ట్రాలర్లకు తగలడంతో మృతిచెంది కెరటాలకు కొట్టుకువచ్చిందని మత్స్యకారులు అంటున్నారు.సముద్రతీరానికి సుమారు ≫2



శుక్రవారం నూజివీడులో సిఎం జగన్‌కు వీణ బహూకరిస్తున్న దృశ్యం

# రైతన్నలకు పూర్తిహక్కు

≫ సింహం ఒంటరిగానే ఎదురునిలుస్తుందని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అశేష జనవాహిని హర్షధ్వానాల మధ్య చెప్పారు. 2003వ సంవత్సరానికి ముందు ఏలూరు జిల్లాలోని నూజివీడు ప్రాంతంలో అసైన్డ్ భూములను అనుభవిస్తున్న రైతులకు శుక్రవారం నూజివీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శాశ్వత హక్కుదారు పట్టాలను సిఎం జగన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సిఎం జగన్ మాట్లాడుతూ గత స్వాతంత్ర్య చరిత్రను తిరగరాస్తూ 100 ఏళ్ళ తర్వాత పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ-సర్వే చేపట్టి అనుభవదారులైన 20,24,709 లక్షల మందికి 35,65,866 లక్షల ఎకరాల్లో పేదలకు హక్కుదారుల పట్టాలు పంపిణీ చేశామని, ఇది పెత్తందారీ పోకడలపై వైసిపి ప్రభుత్వం సాధించిన ఘన విజయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిపిటి ద్వారా రూ.2.40 లక్షల కోట్లు నేరుగా మహిళల ఖాతాల్లోకి జమ చేయగా నాన్ డిపిటి ద్వారా 1.70 లక్షల కోట్లను మహిళలకు సంక్షేమ పథకాలుగా అందజేయడం జరిగిందని ఇందుకు తాను ఎంతో గర్వపడుతున్నానని చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నేటి వరకు రాష్ట్రంలో 4 లక్షల మంది ఉద్యోగులు వుంటే వైసిపి అధికారం చేపట్టిన తర్వాత 2 లక్షల 7వేల మందికి శాశ్వత ఉద్యోగావకాశాలు కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను 6.10 లక్షలకు తీసుకువెళ్లిందన్నారు. వైసిపి ప్రభుత్వం భర్తీ చేసిన ఈ 2 లక్షల ఉద్యోగాల్లో 80 శాతం మంది ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాలకు చెందిన వారే వున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. రాష్ట్రంలో 30,65,315 లక్షల మంది మహిళలకు 71,811 వేల ఎకరాల భూమిని సేకరించి 17,005 లేఅవుట్లలో ఇళ్ళ స్థలాలను అందజేశామన్నారు. గత టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు తన గజదొంగల ముఠా కోసం జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి ప్రజా ధనాన్ని దోచుకుని పంచుకున్నారని విమర్శించారు. చంద్రబాబు మూడుసార్లు కూడా మోసంతోనే సిఎం అయ్యాడని అన్నారు. తొలిసారి ఎన్‌టిఆర్‌ను వెన్నుపోటు పొడిచి సిఎం అవ్వగా 2వ సారి కార్గిల్ యుద్ధం పుణ్యమా అని చంద్రబాబు సిఎం అయ్యాడని ఎద్దేవా చేశారు. ఇక 3వ సారి 2014వ సంవత్సరంలో రైతులకు 87,612వేల కోట్లు రుణాలు మాఫీ చేస్తానని చెప్పడంతో పాటు, డ్వాక్రా మహిళల రుణాలు రద్దు చేస్తానని చెప్పి గద్దెనెక్కి మోసం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోవద్దని అన్నారు. అంతేకాకుండా దళితులను హేళన చేస్తూ ఎస్సీ కులంలో పుట్టాలని ఎవరనుకుంటారని, బిసిల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు అహంకారంతో చెప్పిన మాటలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. మహిళలను పలకని భావంతో మాట్లాడటం వంటి అంశాలు ప్రజలు నేటికీ మర్చిపోకూడదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మోసపూరిత మాటలను ప్రజలు గమనించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 42,307 మంది రైతులకు 46,463.82 వేల ఎకరాలకు శాశ్వత హక్కులు కల్పిస్తూ డికెటి పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని నూజివీడు పట్టణం నుండి శ్రీకారం చుడుతున్నామన్నారు. బ్రిటీష్ కాలంలో నిర్ణేరు రికార్డులు లేని కారణంగా 1.7 లక్షల మంది రైతులు సాగు చేసుకుంటున్న 2.6 లక్షల ఎకరాలు చుక్కల భూములుగా మిగిలిపోయి ఎటువంటి హక్కులు లేని రైతులకు వైసిపి ప్రభుత్వం శాశ్వత పట్టాలను అందిస్తున్నదన్నారు. అలాగే గత టిడిపి హయాంలో 2016వ సంవత్సరంలో సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ క్రిందకు తీసుకువచ్చి నిషిద్ధ జాబితాలో చేర్చారని ఆ విధంగా వున్న 1,61,584 లక్షల మంది రైతులకు చెందిన 1,58,113 లక్షల ఎకరాలను నిషేధిత జాబితా నుండి తొలగించామన్నారు. ఎన్నో ఏళ్ళుగా లంక భూములను సాగు చేసుకుంటున్న వారికి ఏ,బి,సి కేటగిరీలుగా గుర్తించి మొత్తం 17,765 మంది రైతులకు 9,064 వేల ఎకరాలకు పట్టాలు అందిస్తున్నామన్నారు. అటవీ ప్రాంతాలు, కొండల్లో నివసిస్తున్న 1,56,605 మంది గిరిజనులకు 3,25,982 లక్షల ఎకరాలను పంపిణీ చేశామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూకొనుగోలు చేసిన 22,346 మంది దళితులకు చెందిన 22,387 వేల ఎకరాలను రుణ మాఫీ చేసి పట్టాలు అందజేశామన్నారు. 1934వ సంవత్సరంలో సర్వే రిజిస్ట్రేషన్ రిమార్క్ కాలమ్‌లో షరతుల గల పట్టాగా నమోదు చేసి అనుభవదారునికి హక్కుని ఇవ్వకుండా వున్న 22,042 మంది రైతులకు చెందిన 33,394 వేల ఎకరాల భూములకు సర్వహక్కులు కల్పించడం జరిగిందని సిఎం అన్నారు. ఈ సభలో మంత్రులు పినిపే విశ్వరూప్, ధర్మాన ప్రసాదరావు, తానేటి వనిత, మేరుగు నాగార్జున, సిఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశీల రఘురాం, ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను, ఎంపిలు మిధున్ రెడ్డి, కోటగిరి శ్రీధర్ ప్రభృతులు పాల్గొన్నారు.



శుక్రవారం మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చూపుతున్న సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ దంపతులు

# కులగణనకు భారీ స్పందన

≫ ఉన్నత ఆశయంతో సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం రూ.2లక్షల 37వేల కోట్ల రూపాయలు మేర లబ్ధిని చేకూర్చామన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 56 బిసి కులాల సంఘ నాయకులు, మూడు ఎస్సీ సంఘాల, ఎస్టీ తదితర కులాల వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి రాజకీయంగా సామాజికంగా గుర్తింపు నిచ్చిన ఘనత జగనన్నదేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ద 146 బిసి కులాల పరిరక్షణ కోసం మోహనరావు కమీషన్ వేసి శాశ్వత భరోసా కల్పించారన్నారు. బీసీలకు రిజర్వేషన్స్ ఉన ్నప్పటికీ వాటిని పొందలేక పోతున్నారన్న ఆలోచనతో సమగ్ర కులగణన సర్వేకు శ్రీకారం చుట్టడం ఇందుకోసం గత ఏడు నెలలుగా ఎంతో కసరత్తు చేసి అందరికీ సమన్యాయం చేసే దిశలో సర్వే ప్రక్రియకు రూపకల్పన చేశామన్నారు. కులగణన ఆవశ్యకత ప్రభుత్వం గుర్తించిందని, ఈ మేరకు సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. భవిష్యత్తులో సంక్షేమ సంఘ సంస్కర్తగా చరిత్రలో జగన్ శాశ్వత చిరునామాగా నిలుస్తారని మంత్రి వేణుగోపాల్ కృష్ణ అన్నారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాన్ని వైఎస్ జగన్మోహనరెడ్డి ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 ప్రాంతాల్లో కులగణనపై ప్రాంతీయ సదస్సు నిర్వహించి సమగ్ర సమాచారం సేకరణ దిశగా అడుగులు తొలి సమావేశం సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో నిర్వహించుకుంటున్నామంటూ మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ కుల గణనపై తొలి ప్రాంతీయ సదస్సు వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు ఇచ్చిన సూచనలు, సలహాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగు తుందని పేర్కొన్నారు. ఇంకా ఏమైన సూచనలు సలహాలు ఉంటే ఆయా వర్గాల కుల అభ్యున్నతికి కొరకు ఉపయోగపడే ప్రతి పాదనలు కలెక్టరేట్‌కు అందజేయాలని వాటిపై కూడా సమగ్ర నివేదిక ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమా వేశం విజయవంతం కావడంలో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్కరికి కలెక్టర్ మాధవీలత కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు జక్కం పూడి రాజా మాట్లాడుతూ సమగ్ర కులగణన సర్వే పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ఉన్నారని మరింతగా పేద, నిరుపేద వర్గాలకు అండగా నిలిచేందుకు ఈ సర్వే ఎంతో దోహదపడు తుందన్నారు. ఈ సమావేశంలో పలు సంఘాల ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, అధ్యక్షులు, డైరెక్టర్లు, సభ్యులు, మేధావి వర్గాలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు కులగణనపై వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, ఆర్డీఓలు ఎస్.మల్లిబాబు, ఏ చైత్రవర్షిని, సీపీఓ ఏ ముఖలింగం , ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి, కే.శివజ్యోతి, బీసీ సంక్షేమాధికారి రమేష్, ఎస్సీ సంక్షేమ అధికారి ఎం.సందీప్, వివిధ వర్గాలకు చెందిన మేధావులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం 98% అమలు

≫త పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటుధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తకు ౖవ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంటరీ నియోజకవభూసేకరణలోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందా మన్నారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు,.కొత్తగా నిర్మాణం అవుతున్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్వాహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. బేడ్‌షీట్ల దగ్గర నుంచి. శానిటేషన్ సహా అన్ని అంశాల్లోను ఉత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు. పేషెంట్‌కు ఇచ్చిన గది, పడక దీంతో పాటు ఆస్పత్రి వాతావరణం, రోగులకు అందిస్తోన్న బోజనం ఈ మూడు అంశాల్లో మార్పులు కచ్చితంగా కనిపించాలని తెలిపారు. ఎక్కడా కుడా అపరిశుభ్రత అన్నది కన్పించకూడదన్నారు. ప్రతి ఆస్పత్రిని కుడా నిర్వహించే యంత్రాంగం సమర్ధవంతంగా ఉండాలని తెలిపారు. ఆస్పత్రిలో కార్యనిర్వాహణ, క్లినికల్ వ్యవహారాలు రెండింటిని వేర్వేరుగా చూడాలన్నారు. విలేజీ క్లినిక్‌ల దగ్గర నుంచి భోదనాస్పత్రులు వరకు ఈ విధానం అమలు కావాలన్నారు. దీనికి ఎస్ఒపీలను తయారు చేయాలని తెలిపారు.

# ఓటింగ్ 71శాతం

≫ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తల మధ్యఘర్షణలు చెలరేగగా హస్తం పార్టీకి చెందిన ఓ కార్యకర్త ప్రాణాలు కోల్పోయాడు. కేంద్రమంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ప్రాతినిధ్యం వహిస్తున్న దిమనీ నియోజకవర్గంలో జరిగిన ఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, బిజెపి అధ్యక్షుడు వీడీ శర్మ తదితరులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. డిసెంబర్3న ఓట్ల లెక్కింపు జరగనుంది. చత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత చెదురు మొదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సాగింది. సాయంత్రం 5గంటల వరకు 68.15శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల సంఘం ప్రకటించింది. నక్సల్ ప్రభావిత గరియాబాద్ జిల్లా బింద్రనవాగఢ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పోలింగ్ మధ్యాహ్నం 3 వరకే కొనసాగింది. చత్తీస్‌గఢ్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు ఉండగా, తొలి విడతలో 20 సీట్లకు ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70 స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు నిర్వహించారు.

# భారీ తిమింగలం

≫ ఐదు కిలోమీటర్ల దూరంలో ఈ తిమింగలాలు గుంపులు గుంపులుగా సంచరిస్తుంటాయని, వీటి సంచారం కనబడితే ఆ ప్రాంతంలో మత్స్య సంపద ఎక్కువగా ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు. ఈ తిమింగలం నోరు మూడు అడుగుల పొడవు ఉంది. మృతి చెందిన తిమింగలం ఒడ్డుకు కొట్టుకు రావడంతో పరిసర గ్రామాలప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న అధికారులు సముద్రతీరానికి వచ్చి తిమింగలాన్ని పరిశీలించారు. పరిశీలన అనంతరం ఇది తిమింగలం కాదని, బ్లూవీల్ చేప అని నిర్ధారించారు. అలాగే, దీనిని వాడుక భాషలో దాడిమియా అని కూడా అంటారని అధికారులు చెబుతున్నారు.

# నేటితో రెండేళ్లు

≫ బాధ్యతను అప్పగించినా గిట్టుబాటు కాలేదని ఆ కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. ఫలితంగా పులపత్తూరులో ప్రారంభమైన 322 పక్కా ఇళ్లలో 22 కూడా పూర్తి కాలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించవచ్చు. ఇంకా గుడారాల్లోనే బాధితుల బతుకులు సాగుతున్నాయి. ఇక తొగురుపేట, రామచంద్రాపురంలో పక్కా ఇళ్ల నిర్మాణం ఊసే లేదు. ఇటీవలే రామచంద్రాపురంలో పక్కా ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. పులపత్తూరులో స్వయంగా జిల్లా కలెక్టర్ గిరీషా పలుమార్లు పర్యటించి హెచ్చరించినా పక్కా ఇళ్ల నిర్మాణంలో పురోగతి నామమాత్రమే. ఇంకా గుడారాల బతులకు తెల్లారలేదు. రెండేళ్లనాటి ఘోర హృదయ విదారక దృశ్యాలను పులపత్తూరు, మందపల్లె మరచిపోలేకపోతుంది. రైతుల కష్టాలు తీరలేదు. కొట్టుకుపోయిన ఆలయాల పునర్నిర్మాణం జరగలేదు. ఇక 22500 ఎకరాలకు నీరందించే అన్నమయ్య ప్రాజెక్టు పరిస్థితి సరేసరి. 787 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనుల ఊసేలేదు. మార్చిలో 660.23 కోట్ల అంచనా వ్యయంతో పనులు దక్కించుకున్న రాఘవ ఇన్‌ఫ్రా సంస్థ ఇంకా పనులు ప్రారంభించలేదు. అందుకు జలవనరుల శాఖ కారణాలు కూడా చెబుతోంది. 5 గేట్ల ప్రాజెక్టు 26 గేట్లకు పెరిగింది. 1.85 లక్షల నీటి విడుదల సామర్థ్యం కలిగిన అన్నమయ్య ప్రాజెక్టు డిశ్చార్జ్ సామర్థ్యం 8.22 లక్షలకు పెరిగింది. గతనెల 6న హైడ్రాలజి చీఫ్ ఇంజనీర్ శివకుమార్ నేతృత్వంలో ఇంజనీరింగ్ నిపుణులు అన్నమయ్య ప్రాజెక్టును సందర్శించారు. జిల్లా చీఫ్ ఇంజనీర్ హరినాథ్‌రెడ్డి, ఎస్ఇ శ్రీనివాసులు, అన్నమయ్య ప్రాజెక్టు ఇఇ రవికిరణ్‌తో డిజైన్లపై సుధీర్ఘ చర్చలు జరిపారు. నేటికి డిజైన్లు కొలిక్కి రాలేదు. ఎప్పుడువస్తాయో చెప్పరు. గత నెల 6న నెలరోజుల్లో డిజైన్లకు ఆమోదం లభించవచ్చు అన్నారు. నేడు అదే ఇంజనీర్‌లు ఇంకా సమయం పడుతుందంటున్నారు. పేరుకే పాత ప్రాజెక్టు అని, కట్టేది మొత్తం కొత్త ప్రాజెక్టే కదా అని వాఖ్యానిస్తున్నారు. తొందరపడితే ఎలా అని చెబుతున్నారు. సిఎం ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రతినెలా చెబుతూనే ఉన్నారు. అది ఎప్పుడో తెలియదు అంతర్గత సంభాషణల్లో గుత్తేదారు సార్వత్రిక ఎన్నికలు జరిగాకే ప్రాజెక్టు పనులు మొదలు పెడతారని చెబుతున్నారు. సిఎం అన్నమయ్య ప్రాజెక్టు శంకుస్థాపన చేసేవరకు ఇలాంటి మాటలు ఇంటూ ఉండాల్సిందే. మరి జగనన్న ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో? నిధులు ఎప్పుడు కేటాయిస్తారో? వేచి చూడాల్సిందే.

# ఫార్మా కోర్సులకు బైపిసి నుంచి సీట్లు

≫ సీట్లు ఉండగా అన్ని భర్తీ చేసామన్నారు. బిఫార్మశీలో 8 విశ్వవిద్యాలయాల కళాశాలల్లో 476 సీట్లు ఉండగా అన్ని భర్తీ అయ్యాయన్నారు. 115 ప్రైవేటు కళాశాలల్లో 8288 సీట్లు ఉండగా 8,147 పూర్తి చేసామన్నారు. ఫార్మాడీ కోర్సులలో రెండు విశ్వవిద్యాలయ కళాశాలల్లో 59సీట్లు, 63 ప్రైవేటు కళాశాలల్లో 1448 సీట్లు ఉండగా అన్ని భర్తీ అయినట్లు తెలిపారు. సీట్లు పొందిన వారు ఈ నెల 21వ తేదీ లోపుగా ఆయా కళాశాలల్లో రిపోర్టు చేయాలని తెలిపారు.

# ఉపాధి హామీ నిధులు దారి మళ్లింపు

≫ వెల్లడించారు. రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదని అనడం తప్పని, ఇస్తున్న నిధులకు కేంద్రానికి లెక్కలు చెప్పకపోవడమే కాకుండా, ఆ నిధులను దారి మళ్ళిస్తున్నారని దగ్గుబాటి ఆరోపించారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టుకు ప్రత్యేక రహదారిని నిర్మిస్తోందని ఆమె వివరించారు. అలాగే కావలి, సీతారాంపురానికి కూడా జాతీయ రహదారిగా మార్చి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. జలవనరుల శాఖను గాలికొదిలేసిందని అందుకు నిదర్శనం సోమశిల, కండలేరు కాలువ కింద ఉన్న వరిసాగు చేసే పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందడం లేదన్నారు. కనీసం ఆ కాలువల్లో ఉన్న గుబ్బపు డెక్కను కూడా తొలగించకపోవడం చూస్తూంటే జలవనరుల శాఖ ఉందో లేదో కూడా రైతులకు అర్థం కాని అయోమయ పరిస్థితుల్లో వారు కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేంద్రం ఇస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తూ, ఆ నిధులను వైసీపీ నేతలు దోచేస్తున్నారని పురంధ్రీశ్వరి వెల్లడించారు. దోపిడీలను ప్రశ్నిస్తే కక్షపూరిత రాజకీయాలను చేస్తూ అసభ్యపదజాలంతో మాట్లాడుతున్న తీరు అసహ్యం కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మేము ప్రశ్నిస్తే బీజేపీ మరోపార్టీకి మద్ధతు ఇస్తుందంటూ ప్రతి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కేంద్రం అందించిన ఉపాధి హామీ నిధులు ఏమౌతున్నాయో అర్ధం కావడం లేదన్నారు. పంచాయతీలకు నిధులను విడుదల చేయకుండా సర్పంచులను దిష్టిబొమ్మలా చేసేరారన్నారు. దీంతో గ్రామాల అభివృద్ధి అటకెక్కిందని దగ్గుబాటి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపేందుకే తాను ఈ పర్యటన వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, దోపిడీలను ప్రజలకు తెలియచేస్తూ బీజేపీబలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఆ సమావేశంలో నేతలు వాకాటి నారాయణరెడ్డి, శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, పుట్టేటి సురేంద్రరెడ్డి, గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, కర్నాటి ఆంజనేయరెడ్డి, చిలక ప్రవీణ్, కందుకూరి సత్యనారాయణ, గడ్డం విజయకుమార్, కందికట్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

# కాళహస్తి ఆలయ ఇన్‌చార్జిగా కనకదుర్గమ్మ ఇఓ

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాదాయ,ధర్మాదాయ శాఖ అనుహ్య బదిలీలను నిర్వహిస్తుంది. ఇటీవల కాళహస్తి ఇవోను బదిలీ చేసింది. ఆయన స్థానంలో నిన్న ఈవోగా వెళ్ళిన అజాద్‌ను దేవాదాయ శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఆయన స్థానంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ కార్యనిర్వహణాధికారి రామారావుకు ఇన్‌చార్జీ బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అన్నవరం ఇన్‌చార్జీ ఇవోగా రామచంద్రమోహన్‌కు అవకాశం కల్పించింది.

## వారం - వర్జ్యం

తేది : 18-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
పంచమి ఉ.9.18, ఉత్తరాషాఢ
రా.12.06, వ.ఉ.8.53-10.25,
2) రా.3.53-5.24,
దు.ఉ.6.13-6.58, విశాఖ కార్తె
శుభసమయం ఉ.7.40-8.05
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూలపడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** వేదాంతధోరణిని కనబరుస్తారు. ప్రత్యర్ధులను పరాజయం పాలు చేస్తారు.

**మిథునం:** ఇష్టంలేని అంశాలపట్ల అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తారు. ముఖ్యమైన పత్రాలు చేతికందుతాయి.

**కర్కాటకం:** నేర్పును కనబరుస్తారు. నేల విడిచి సాము చేయరు. భూమిని మించిన ఓర్పును కనబరుస్తారు.

**సింహం:** ఆత్మసాక్షికి విరుద్ధంగా వ్యవహరించవలసి వచ్చినప్పటికీ పరిస్థితులకు లొంగరు.

**కన్య:** ప్రయోజనాలకు ముప్పువాటిల్లకుండా జాగ్రత్త పడతారు. దైవదర్శనం చేసుకుంటారు.

**తుల:** ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. నలుగురిలోనూ ఆకర్షణ బిందువుగా నిలుస్తారు.

**వృశ్చికం:** అనుకూలమైన బదిలీకోసం చేసే ప్రయత్నాలలో సానుకూలత కనబడుతుంది.

**ధనుస్సు:** అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కీలక వ్యవహారాలలో ఆచితూచి వ్యవహరిస్తారు.

**మకరం:** విద్యార్థినీ విద్యార్థులకు అనుకూలం. క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** మనీ రొటేషన్స్ స్కీములు, లక్కీడ్రాలు అమితంగా ఆకర్షిస్తాయి. ఆరోగ్యం సాధారణం.

**మీనం:** స్వల్పకాలిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 749969
2nd Prize Rs.7000/- 70961
3rd Prize Rs.3500/-
06990 11566 20146 21881 27146
41236 79792 81072 84188 89790
4th Prize Rs.200/-
0872 2048 2085 2704 2870 3093 4937
6404 8496 8657
5th Prize Rs.100/-
2111 4346 6323 7039 8158 8247 8376
8912 9134 9229
6th Prize Rs.50/-
0050 1563 3194 4974 6396 7743 9172
0058 1733 3222 5351 6648 7868 9243
0117 1738 3390 5367 6707 8108 9255
0144 1831 3450 5425 6927 8145 9447
0187 1841 3506 5443 6937 8188 9560
0361 1901 4199 5494 6991 8295 9709
0464 1968 4255 5508 7008 8426 9727
0732 1991 4292 5628 7045 8478 9795
0797 2010 4567 5726 7172 8698 9837
0860 2129 4625 5728 7187 8839 9919
0873 2175 4720 5806 7208 8860
1002 2210 4736 5865 7372 8874
1023 2638 4789 6226 7562 8961
1370 2806 4790 6264 7663 9053
1469 2866 4944 6311 7723 9099

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 347154
2nd Prize Rs.7000/- 38945
3rd Prize Rs.3500/-
13706 19966 36299 43580 49231
54078 75030 83271 91242 91661
4th Prize Rs.200/-
0387 0810 1476 4590 6527 6654 7437
7478 8544 9891
5th Prize Rs.100/-
0069 1338 2244 2777 3263 3686 5313
5382 5993 9347
6th Prize Rs.50/-
0029 1794 2621 3680 5268 7215 8228
0111 1964 2764 3735 5577 7338 8289
0314 2052 2827 4058 5600 7350 8571
0354 2079 2860 4070 5755 7410 9039
0476 2104 2996 4072 6388 7520 9111
0744 2164 3001 4090 6637 7562 9356
0745 2205 3241 4180 6698 7612 9395
0768 2254 3278 4201 6761 7674 9413
1044 2279 3289 4418 6971 7712 9508
1197 2339 3318 4429 7051 7827 9538
1232 2349 3352 4573 7082 7934
1256 2351 3376 4583 7085 7944
1327 2413 3560 4596 7179 8120
1331 2533 3587 4861 7194 8131
1518 2548 3604 5072 7203 8134

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 584936
2nd Prize Rs.7000/- 26805
3rd Prize Rs.3500/-
13407 19033 21580 43691 49837
63861 76195 77278 95763 96934
4th Prize Rs.200/-
0467 1428 3287 5257 7416 7512 7848
8068 9131 9591
5th Prize Rs.100/-
0189 1076 2035 5881 6245 6263 7023
7730 8366 9794
6th Prize Rs.50/-
0102 1275 2561 4036 5297 7229 9001
0197 1388 2664 4039 5355 7258 9129
0350 1560 2680 4042 5396 7611 9171
0363 1563 2802 4076 5441 7759 9254
0451 1595 2837 4282 5829 7785 9400
0469 1860 2941 4372 6120 7831 9407
0528 1939 3059 4544 6162 7862 9555
0544 1981 3177 4599 6237 7941 9614
0570 2044 3395 4635 6338 7956 9807
0654 2130 3505 4777 6350 8085 9864
0711 2203 3721 4794 6693 8262
0831 2207 3821 4835 6932 8272
0868 2271 3905 5012 7113 8448
0890 2350 3982 5156 7176 8686
1185 2510 3984 5280 7222 8943

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 636174
2nd Prize Rs.7000/- 10696
3rd Prize Rs.3500/-
05760 12902 34242 43731 55064
69341 86193 92687 95047 95850
4th Prize Rs.200/-
1410 1835 1850 2358 3859 5913 6036
7438 8263 8368
5th Prize Rs.100/-
0656 1415 2268 2853 4453 5728 6478
6573 8396 8885
6th Prize Rs.50/-
0021 1663 2889 4588 5517 7196 8478
0118 1700 3054 4894 5894 7374 8600
0307 1828 3126 4943 6157 7448 8815
0314 1829 3158 4953 6197 7542 8918
0330 1871 3517 4984 6257 7690 8997
0483 1977 3627 5246 6259 7738 9067
0689 2054 3637 5301 6311 7811 9138
0881 2353 3672 5318 6367 7892 9759
1203 2413 3732 5331 6526 7963 9890
1221 2509 3814 5334 6599 7966 9996
1252 2557 3915 5351 6755 8074
1335 2625 3979 5386 6883 8124
1358 2856 4095 5413 7018 8280
1480 2858 4392 5459 7073 8303
1499 2880 4509 5504 7155 8348

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 459191
2nd Prize Rs.7000/- 02265
3rd Prize Rs.3500/-
00598 17901 34214 46273 50972
52489 69413 72354 81268 96473
4th Prize Rs.200/-
0146 0169 0912 1445 3440 4814 4927
7882 8187 8369
5th Prize Rs.100/-
0765 1691 1815 3903 4907 4937 7279
8013 8542 8815
6th Prize Rs.50/-
0013 1781 3033 4548 6192 8069 9435
0050 1982 3076 4720 6292 8110 9529
0078 2020 3099 4722 6428 8137 9615
0160 2108 3222 4919 6531 8270 9619
0347 2124 3380 5178 6777 8358 9624
0471 2133 3588 5192 6793 8383 9628
0529 2228 3785 5344 6863 8408 9657
0786 2416 3906 5350 6979 8460 9828
0843 2654 3963 5360 7203 8719 9851
0922 2739 4053 5482 7267 8999 9892
1145 2740 4063 5550 7289 9101
1423 2824 4081 5556 7442 9208
1639 2835 4179 5614 7496 9214
1646 2836 4298 5715 7609 9260
1747 2915 4310 6072 7629 9333

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 292692
2nd Prize Rs.7000/- 05659
3rd Prize Rs.3500/-
13780 15253 16152 21044 47413
62493 70189 70800 74023 94699
4th Prize Rs.200/-
0299 1252 2904 5341 5472 6438 6761
6901 6940 7611
5th Prize Rs.100/-
1211 1309 2335 2965 4266 7453 7831
7992 8477 8843
6th Prize Rs.50/-
0145 1322 3117 4279 6380 7968 8905
0271 1366 3130 4308 6898 7970 9031
0396 1578 3173 4337 6913 8125 9269
0545 1651 3247 4470 6991 8127 9389
0575 1718 3284 4582 7018 8211 9593
0664 1835 3469 4938 7193 8242 9809
0676 2158 3613 5034 7220 8299 9835
0786 2448 3648 5273 7223 8400 9871
0834 2644 3786 5551 7419 8415 9897
0930 2669 3803 5563 7462 8427 9979
1043 2806 3830 5633 7531 8576
1098 2843 3945 5725 7774 8589
1155 2853 4013 5855 7785 8673
1260 2882 4129 5880 7814 8821
1269 2886 4241 6298 7925 8835

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 883938
2nd Prize Rs.7000/- 23754
3rd Prize Rs.3500/-
04855 30685 38486 40438 60840
62670 68125 85204 97368 99718
4th Prize Rs.200/-
0142 2401 2742 3117 6015 6875 8562
8719 8974 9421
5th Prize Rs.100/-
2453 2842 2979 3169 3575 5473 5822
7493 8149 9941
6th Prize Rs.50/-
0119 1246 2455 3984 4838 6690 8469
0231 1293 2548 4004 4894 6975 8513
0241 1295 2553 4247 5103 7124 8586
0363 1677 2564 4264 5122 7144 9022
0364 1765 2614 4402 5265 7202 9084
0397 1793 2663 4418 5474 7296 9125
0605 1798 2770 4505 5506 7328 9239
0687 1809 2921 4578 5565 7849 9455
0728 1824 3157 4603 5946 7857 9584
0754 1828 3192 4625 5954 7873 9958
0838 1841 3223 4676 5983 7886
0876 1920 3298 4698 6047 8062
0945 1973 3308 4733 6187 8066
1069 2133 3333 4736 6284 8084
1163 2155 3386 4827 6508 8132

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 276717
2nd Prize Rs.7000/- 03356
3rd Prize Rs.3500/-
00614 05873 19330 41612 42995
69143 71997 92762 97195 98949
4th Prize Rs.200/-
0964 1461 3437 4025 5681 6445 8513
8909 9284 9608
5th Prize Rs.100/-
0344 2321 5567 6274 8534 8743 9350
9659 9953 9974
6th Prize Rs.50/-
0393 1602 3443 4542 5523 7457 8800
0478 1890 3463 4594 5674 7462 8915
0826 1989 3546 4749 5693 7488 9026
0882 2093 3630 4777 5771 7548 9208
0960 2185 3702 4954 5800 7703 9211
0963 2249 3843 4963 6092 7730 9221
1011 2269 3860 4985 6541 7774 9343
1063 2326 3941 5071 6572 7906 9725
1099 2377 3956 5093 6680 8098 9808
1145 2392 4083 5191 6697 8170 9932
1160 2545 4125 5194 6862 8191
1256 2559 4190 5200 6939 8245
1374 2818 4209 5218 7224 8349
1488 2976 4287 5229 7294 8472
1561 3333 4397 5320 7349 8483

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 678234
2nd Prize Rs.7000/- 59612
3rd Prize Rs.3500/-
13188 18939 28976 42812 43133
45038 51385 74474 86334 95037
4th Prize Rs.200/-
0701 2002 2704 3104 4044 4886 6491
8247 8974 9101
5th Prize Rs.100/-
0134 1101 1219 2505 3824 4217 4771
6894 8098 9294
6th Prize Rs.50/-
0585 1793 2896 4430 6431 7815 8898
0681 1835 2908 4530 6514 7862 8995
0723 1909 2975 4602 6783 7935 8997
0941 2188 3295 4677 6875 7986 9322
1016 2194 3587 4875 6880 8140 9377
1128 2206 3834 4906 6975 8175 9500
1131 2456 3843 4971 7169 8242 9571
1164 2497 3927 5255 7190 8251 9651
1213 2576 3944 5262 7209 8316 9838
1320 2691 4002 5434 7219 8345 9933
1365 2692 4072 5509 7243 8543
1384 2729 4200 5927 7302 8679
1537 2776 4314 5967 7379 8775
1558 2847 4338 6002 7486 8801
1564 2892 4385 6282 7563 8882

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 184957
2nd Prize Rs.7000/- 43826
3rd Prize Rs.3500/-
14499 18439 19441 22735 48801
53126 55215 77663 83273 94619
4th Prize Rs.200/-
0600 0866 1826 2056 2716 3909 5717
8239 8344 9334
5th Prize Rs.100/-
0974 2988 3309 4933 4959 4972 7143
8109 8611 9242
6th Prize Rs.50/-
0136 1689 2946 4560 6038 7473 8913
0178 1943 3030 4692 6070 7503 8916
0242 2109 3100 4809 6184 7682 8993
0700 2264 3120 4858 6211 7698 9038
0791 2383 3311 4926 6527 7766 9091
0832 2486 3535 4984 6556 8012 9254
0852 2671 3576 5046 6574 8052 9305
0905 2692 3814 5155 6627 8061 9375
0996 2761 3979 5200 6628 8214 9802
1318 2765 4032 5254 6664 8358 9998
1479 2819 4085 5433 6702 8587
1616 2837 4232 5531 6884 8667
1638 2860 4369 5626 7090 8772
1680 2861 4452 5756 7358 8811
1682 2865 4491 5941 7364 8884

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 347948
2nd Prize Rs.7000/- 69179
3rd Prize Rs.3500/-
18390 21963 37485 44882 57583
63549 64893 80756 83905 96456
4th Prize Rs.200/-
1418 2763 3121 5080 5484 6992 7532
9264 9281 9644
5th Prize Rs.100/-
0814 1161 1424 2067 2221 2522 5508
5852 7651 8606
6th Prize Rs.50/-
0021 1713 3034 4643 6916 8126 9544
0102 1746 3054 5011 6919 8149 9593
0242 1767 3143 5172 6931 8189 9649
0281 1814 3299 5312 7136 8195 9672
0468 1819 3430 5766 7265 8202 9742
0509 1920 3581 6091 7390 8287 9906
0577 2174 3590 6108 7522 8521 9932
0768 2176 3639 6125 7564 8554 9972
0898 2253 3663 6248 7713 8620 9976
1046 2433 3680 6286 7725 8629 9997
1064 2438 3813 6367 7914 8750
1391 2508 4008 6524 7928 8838
1427 2777 4102 6713 7974 9019
1555 2873 4455 6738 8028 9109
1593 2999 4491 6841 8067 9523

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 479873
2nd Prize Rs.7000/- 13185
3rd Prize Rs.3500/-
15684 25860 32953 37864 58906
68967 72246 87342 97481 99567
4th Prize Rs.200/-
2155 2628 4101 4331 5447 6384 7918
8413 8955 9171
5th Prize Rs.100/-
0149 1752 1777 1948 2810 4803 6516
7260 7619 8680
6th Prize Rs.50/-
0154 1351 3014 4266 5979 7765 9128
0410 1575 3052 4308 6179 7811 9146
0516 1596 3135 4447 6741 7909 9205
0592 1603 3308 4511 6827 8285 9234
0605 1682 3508 4664 6895 8327 9401
0693 1756 3618 4722 6966 8349 9465
0708 1884 3656 4725 7042 8489 9681
0749 2097 3693 4842 7248 8545 9812
0819 2125 3733 4896 7305 8665 9862
1064 2192 3817 4990 7314 8744 9870
1125 2411 3907 5264 7333 8924
1139 2414 3980 5285 7392 8925
1155 2469 4114 5505 7432 9030
1246 2658 4127 5760 7435 9039
1327 2727 4202 5773 7678 9079

# ఆ ధైర్యం సిఐడికి ఉందా?



**- దేశంలోనే ధనికుడైన సిఎంగా జగన్ ఎలా నిలిచారో నిజాలు నిగ్గుతేల్చాలి**
**- రాష్ట్రప్రజల ముందు వాస్తవాలు బయటపెట్టాలి**
**- ప్రతిపక్షాలపై వైఎస్సార్సీ తప్పుడు ప్రచారం**
**- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బోండా ఉమ ధ్వజం**

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్లుగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసును విచారిస్తున్న సిఐడి చివరకు ఏమీ తేల్చుకోలేక తెదేపా అందిన విరాళాల సొమ్ములో బొక్కలు వెతికే పనిలో పడిందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఎద్దేవాచేశారు. పార్టీకి వచ్చే విరాళాలు వివరాలు ఇవ్వాలని టిడిపి కార్యాలయానికి నోటీసులిచ్చి నట్టే, వివిధ మార్గాల్లో వైకాపాకు వస్తున్న డబ్బుల వివరాలు ఇవ్వాలని అడిగే ధైర్యం సిఐడికి ఉందా? అని ప్రశ్నించారు.. జగన్‌రెడ్డి దేశంలోనే ధనికుడైన సిఎంగా ఎలా నిలిచారో నిజాలు నిగ్గుతేల్చి ప్రజల ముందు వాస్తవాలు ఉంచే ధైర్యం సిఐడికి ఉందా అని ప్రశ్నించారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఉమా మీడియాతోమాట్లాడారు.. జగన్ అవినీతి పత్రికలో తప్పుడు రాతలతో ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్ష నేతల్ని తప్పుడు మనుషులుగా చిత్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. ఒకఅబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజం చేయాలనే జగన్‌రెడ్డి,వైకాపా ఆలోచనా విధానాన్ని వారి సొంత పత్రి తూచా తప్పకుండా పాటిస్తోందని అన్నారు మరోపక్క సిఐడి విభాగం జగన్ రాజకీయ కక్షసాధింపు కోసం పనిచేసే సంస్థగా దిగజారిపోయిందని ఉమా పేర్కొన్నారు. సిఐడి విభాగం మొన్ననే టిడిపి జాతీయ కార్యాలయానికి నోటీసులు పంపిందని, ఆ నోటీసులో సిఐడి తమకు సంబంధంలేని తాము అడకూడని వివరాలు అడిగిందన్నారు. తెదేపాకు వచ్చే విరాళాల వివరాలు, ఆదాయ వ్యయాలకు సంబంధించిన సమాచారానిన నిబంధల ప్రకారం ఎప్పటికపుడు ఎన్నికల కమిషన్‌కు అందిస్తోందన్నారు. తమ పార్టీ ఎన్నికల కమీషన్‌కు ఇచ్చే వివరాలు, వాస్తవాలు కళ్లముందు కన్పిస్తున్నా కూడా, జగన్‌రెడ్డి అవినీతి పత్రిక కావాలనే తెలుగుదేశంపై బురద జల్లుతోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన కోట్లాది రూపాయల్ని హవాలా ద్వారా టిడిపి దారిమళ్లించిందని తప్పుడు ప్రచారంచేసిందన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్ల 8 నెలలు అవుతోందని, ఇప్పటికీ వాస్తవాలు కనిపెట్టకుండా తప్పుడు ప్రచారం చేస్తారా? అంటూ నిలదీశారు. చంద్రబాబు పైనా అవినీతికి పాల్పడలేదని తెలియటంతో చివరకు తెదేపాకు ప్రజల నుంచి వచ్చే విరాళాల సొమ్ముని అవినీతిసొమ్ముగా చూపేందుకు పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. తెదేపాకు వచ్చి విరాళాల విరాలు ఎన్నికల కమిషన్‌కు అందించినట్టే నేడు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. 2014-15లో సభ్యత్వాల ద్వారా టిడిపికి వచ్చిన విరాళం రూ.53 కోట్లు, సభ్యత్వం పొందిన వారు 52, 94,247 మం ది ఉన్నా ర న్నారు. 2015-16ఆలో ఆన్‌లైన్‌ద్వారా సభ్యత్వం తీసుకునే అవకాశం కల్పిస్తే 1,15,477 మంది సభ్యత్వం పొందా రన్నారు. 20 16-17లో 60,75,031 వ ం ంది సభ్య త్వా లు పొందా ర న్నారు. రెండు తెలుగు రాష్ట్రాల కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సభ్యత్వాలు నమోదు చేశారన్నారు. 2016 -17లో సభ్యత్వాల ద్వారా తెలుగుదేశానికి వచ్చిన సొమ్ము అంతా 1300 బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా వచ్చిందన్నారు. తెలు గు దేశం పార్ట్ కి వచ్చే ప్రతి రూ పాయి , ఖర్చుపెట్టే ప్రతిపైసాకి లెక్క ఉంటుందన్నారు. జగన్‌రెడ్డి లాగా లక్షల కోట్ల ప్రజల సొమ్ముకొట్టేసి, హవాలా మార్గాల్లో విదేశాలకు తరలించి, ఆ సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలనే దుర్మార్గపు ఆలోచనలు టిడిపి చేయదని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు, నేతల ద్వారా వచ్చే విరాళా సొమ్మేకాదు.. కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చుపెట్టామో కూడా చెప్పామన్నారు.కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.100 కోట్ల వరకు బీమా సొమ్ముకింద అందించామని, అదే తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు. జగన్‌రెడ్డి అక్రమార్జన, అతని ఆస్తులు, వైకాపాకు వస్తున్న విరాళాలకు సంబంధించిన వివరాలు నిగ్గేతేల్చి ప్రజలముందు ఉంచే ధైర్యం సిఐడికి,ఆయన పత్రికు ఉందా? అని నిలదీశారు. టిడిపి బాధ్యతగల రాజకీయపార్టీగా ఎప్పటికపుడు ఎన్నికల కమిషన్‌కు, ఇన్‌కంటాక్స్‌కు వివరాలు సమర్పిస్తోందని తెలిపారు.

## ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే నరేంద్రపై అక్రమ కేసులు: అచ్చెన్నాయుడు విమర్శ

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితా కాంటే వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల జాబితా ఎక్కువగా ఉందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. నాలుగున్నరేళ్లుగా టిడిపి నేతలపై వందలాది అక్రమ కేసులు పెట్టి ఏం సాధించారని అని అన్నారు.. ఇంకా కేసులు పెట్టి ఏం చేస్తారంటూ నిలదీశారు.. పాడిరైతుల ప్రగతికి కృషిచేసే నరేంద్ర రైతులపైనే దాడి చేయించారంటే ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. సంగం డెయిరీని ఆక్రమించు కోవాలని ప్రభుత్వం విశ్వప్రయత్నం చేసిం దన్నారు. అది ఫలించకపోవటంతోనే దింపుడు కళ్లం ఆశలా రైతులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

## టిడిపి-జనసేన ఆధ్వర్యంలో నేడు, రేపు రోడ్లపై నిరసనలు

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై టిడిపి-జనసేన ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీల్లో పార్టీల శ్రేణులు రోడ్లపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.. ఈకార్యక్రమంలో టిడిపి-జనసేన శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇరుపార్టీలు పిలుపునిచ్చాయి.

# తిరుమల సమాచారం

## పుష్పయాగానికి నేడు అంకురార్పణ - రేపు పుష్పయాగం, ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్స వమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మయలప్పస్వామికి ఆదివారం (రేపు)మధ్యాహ్నం పుష్పయాగమహోత్స వం జరగనుంది. ఇందుకు నేటి (శనివారం)రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్స వాలు అనంతరం దేవదేవుడు శ్రీనివాసుడి ఉత్స వమూర్తులకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీ. 19వతేదీ ఉదయం ఆలయంలో మూలవిరాట్టుకు రెండవ అర్చన,రెండవ గంట,నైవేద్యం అనంతరం ఉత్స వర్లను సంపంగి ప్రదక్షిణలోని కల్యాణోత్స వమండపంకు వేంచేపు చేసి అక్కడ పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం,పసుపు తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు పలు రకాల సువాసనల పుష్పాలు, పత్రాలతో వేడుకగా శాస్త్రోక్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం స్వామివారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఆదివారం ఆలయంలో జరిగే కల్యాణోత్స వం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్స వం రద్దయ్యాయి.

## 2024 జనవరి 14 నుండి 22వరకు హనుమాన్ చాలీసా నామ కోటి పారాయణ మహాయజ్ఞం - ముక్కామల మఠం పీఠాధిపతి స్వామిశ్రీధరశర్మ



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థంవిశ్వశాంతి కోరుతూ 2024 జనవరి 14 నుండి 22వరకు హనుమాన్ చాలీసా నామ కోటి పారాయణ మహాయజ్ఞం సంకల్పం చేపట్టినట్లు ముక్కామల మఠం పీఠాధిపతి స్వామిశ్రీధరశర్మ తెలిపారు. ఇందుకు టిటిడి సహకారం కూడా అందిస్తుండటం శుభకర మన్నారు. తిరుమల అంజనాద్రిపై ఆంజనేయుడు జన్మించాడని పురాణాల ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా తెలియజేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. నామ కోటి పారాయణ మహాయజ్ఞం సంకల్పంవ్రతం విజయవంతం కావాలని కోరుతూ కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం నాగులచవితి పర్వదినం సందర్భంగా దర్శించు కుని ఆశీస్సులందుకోవడం జరిగిం దన్నారు. తనతో బాటు ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి సీతారా మాంజనేయులు, విహెచ్‌పి ప్రతినిధి రాఘ వులు సహకారం మరింతగా విజయ వంతంగా ఉంటుం దన్నారు. త్వరలోనే మహా యజ్ఞం కరపత్రాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఇటీవలే దివ్యదీపావళి పేరుతో అయోధ్యలో 24లక్షల దీపాలు వెలిగించడం జరిగిందన్నారు. హిందూ సనాతన ధర్మప్రచారంలో ఇదోక భాగమన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ముగ్గురూ కలసి శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి సేవలో న్యాయమూర్తులు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం ఇరువురు న్యాయ మూర్తులు కుటుంబంతో కలసి దర్శించు కున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెవి విశ్వనాథన్, మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టీస్ డి.వెంకటరమణ ఉదయం వేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందు కున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నాగులచవితి పర్వదినాన పెద్దశేషునిపై శ్రీమన్నారాయణుడు



**తిరుమల,నవంబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో దీపావళి పర్వదినం తరువాత నాల్గవరోజు విశేషమైన నాగులచవితి పర్వదినాన ...శుక్రవారం సాయంత్రం మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగారు. దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారిని విశేష ఆభరణాలం కృతుడ్నిచేసి మాఢవీధుల్లో ఊరేగించారు. చల్లటిగాలులు వింజామరలా వీస్తుండగా మలయప్ప భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



## 'జగన్మోహనం అభివృద్ధి పథం'లో ఎపి పుస్తకావిష్కరణ

**సచివాలయం,నవంబర్ 17,ప్రభాతవార్త :** జగన్మోహనం అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ పుస్తకాన్ని శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ మంత్రి చాంబర్‌లో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరించారు.అతిపిన్న వయస్సులో ముఖ్యమంత్రిగా ఏపిలో పేదరిక నిర్మూలన,విద్య,వైద్యం సంక్షేమం కార్యక్రమాలపై ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత తాడికొండ వేణుగోపాలరెడ్డి రచించటంపై అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శవంతంగా ఉండడం ఇలాంటి విషయాలు భావితరాలకు తెలియజేయడం మంచిదని వివరించారు.

## దేవుని దర్శనానికి వచ్చా రాజకీయాలు మాట్లాడను - మంత్రి అంబటి



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్రజలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు తెలిపారు. తన వారితో కలసి అంబటి శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో దేవుని చెంత రాజకీయాలు పై ఎలాంటి వ్యాఖ్యలు చేయనని, మాట్లాడనని చెప్పారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల అదాలత్

సచివాలయం,నవంబర్ 17,ప్రభాతవార్త : నేడు రాయపూడిలోని విద్యుత్ భవన్ నందు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఆర్‌డిఎ సర్కిల్ ఎస్ఇ పి.విజయ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి విజయవాడ సిఆర్‌జెఫ్ చైర్మన్ రిటైరు జడ్జి ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్ ముఖ్యఅతిధిగా హాజరవుతున్నట్లు ఎస్ఈ తెలిపారు.మరి ముఖ్యంగా వినియోగదారులకు విద్యుత్ వినియోగం, ఇబ్బందులు పరిష్కారాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.కావున విజయవాడ సర్కిల్ పరిధిలోని వినియోగ దారులు పాల్గొని తమ ఫిర్యాదులు నమోదు చేసుకొని పరిష్కారాలు పొందవచ్చని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. నేడు అనగా ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# ఒక దొంగకి టిటిడి పగ్గాలా?


## ధర్మారెడ్డి ఛాలెంజ్‌ని స్వీకరిస్తున్నా - ఆనం వెంకటరమణారెడ్డి



**నెల్లూరు నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి ఒక దొంగని అలాంటి వ్యక్తికి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే ఆయనని ఆ పదవి నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశాడు.. శుక్రవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ చల్లా కొండయ్య కమిషన్ నిర్ణ యాలను ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీలో ఆమో దించిందని, రాజశేఖర్‌రెడ్డి సీం అయిన తరువాత ట్రైటిఫిల్‌లో ధర్మారెడ్డి వోఎస్‌డిగా నియమితులై య్యారన్నారు. జగన్ సీఎం అయిన తరువాత కొత్తపోస్టు సృష్టించి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారని తెలిపారు. వైఎస్ కుటుంబం కోసం డిల్లీలో చక్రం తిప్పే ధర్మారెడ్డికి తిరుమలలో ఉద్యోగం ఇచ్చారని విమర్శించాడు. 1987 చట్ట ప్రకారం ఈవో, జేఈవో ఉండగా అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్‌ను ఎలా నియ మిస్తారని ఆయన ప్రశ్నించాడు. దీనికి అసెంబ్లీ ఆమోదం ఉందాని, లేదు కాబట్టే ఆయన ఒక డమ్మీ అని వ్యాఖ్యానించాడు. రక్షణశాఖ ఎస్టేట్ ఆఫీస్ అయిన ధర్మారెడ్డి తనస్థాయి ప్రిన్సిపల్ సెక్రెటరీ అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తహశీల్దారు, ఆర్డీవోగా కూడా పనిచేయని ధర్మారెడ్డికి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేసే అర్హత లేదన్నారు. రూ.4వేల కోట్లు ఉన్న టీటీడీకి తిరుమల బడ్జెట్‌కు ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా అధికారిగా చంద్రబాబు వేశారని, ఐఎఎస్ అధికారి ఉంటే దేవస్థానం డబ్బులు దొంగిలించడానికి వీలుండదు కాబట్టి ఒక చార్టెడ్ అకౌంట్‌గా ఉన్న ఆఫీస్‌ను ఛీప్ అకౌంట్ ఆఫీసర్ గా నియమించారని ఆయన పేర్కొన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ధర్మారెడ్డికి సంబంధం ఉందని వెంకటరమణారెడ్డి ఆరో పించారు. స్వయాన వివేకా కూతురే ఆ విషయం వెల్లడించిందన్నారు. సెంట్రల్ సర్వీసెస్‌లో ఉన్న ధర్మారెడ్డికి డిల్లీలో వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంట్లో ఏమి పనని ఆయన ప్రశ్నించాడు. ప్లేస్ ఎప్పుడైనా ఎక్కడైనా ధర్మారెడ్డి చేసిన ఛాలెంజ్‌కి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. త్వరలో వీఆర్ఎస్ తీసుకుని ధర్మారెడ్డి నంద్యాల ఎంపి స్థానం నుండి బరిలో నిలుస్తానని మండిపడ్డాడు. వెంకటేశ్వరస్వామిని చూసి ప్రేమతో కానుకలు చెల్లిస్తుంటే తనను చూసి పెట్టుబడులు వస్తు న్నాయి అని అనడం సిగ్గుచేటన్నారు. నాలుగేళ్ళలో రూ.16వేలకోట్లు ఇష్టానుసారం చెక్కులు రాసుకున్నారని ఆనం ఆరోపించాడు. ప్రతి లెక్క తేల్చుతామని, చంద్రబాబు తిరుమల కోసం నిబద్ధతతో పనిచేశారని గుర్తుచేశారు. తిరుమలలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపై విచారణ జరగాలని డిల్లీలో జగన్‌కి బ్రోకర్ పనిచేస్తున్న ధర్మారెడ్డిని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాడు. ఈ సమా వేశంలో ఆయనతోపాటు సికిందర్‌రెడ్డి ఉన్నారు.

# ముదిరిన మూఢనమ్మకం

**- ప్రాతివత్యం నిరూపణ కోసం మరిగే నూనెలో చెయ్యి పెట్టాలని హుకుం**
**- సమాచారం తెలిసి అడ్డుకొన్న అధికారులు**
**- చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలో సంఘటన**



మహిళ ప్రాతివత్యం నిరూపించుకోవడానికి మట్టి కుండలో సలసల కాగుతున్న నూనె.

**చిత్తూరు(పూతలపట్టు), నవంబర్ 17 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం తేనెపల్లి ఎస్టీ కాలనీలో మూఢనమ్మకం జడలు విప్పి నాట్యం చేసింది. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగి మనిషి అంతరిక్షం వైపు దూసుకెళ్తున్నప్పటికీ కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ మూఢ అచారాలతో పంచాయతీలు చేసి బాధితులకు కఠిన శిక్షలు అమలు చేస్తుండటం ఆందోళన కల్గిస్తుంది. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం తేనెపల్లి ఎస్టీ కాలనీలో గంగయ్య(52), గంగమ్మ(47)లు భార్యభర్తలు. గత కొంతకాలంగా గంగయ్యకు భార్య గంగమ్మపై అనుమానం ఏర్పడింది. భార్య గంగమ్మపై అనుమానం ఏర్పడటంతో తరచు భర్త గంగయ్య ఆమెను వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో తమ కాలనీలో ప్రాతివత్య నిరూపణ కోసం అనాది నుండి ఒక ఆచారం వుండటంతో అది అమలు చేసి గంగమ్మ ప్రాతివత్యం నిరూపించుకోవాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఆ ఆచారం ప్రకారం సరికొత్త కుండ తీసుకొని దానికి కుంకుమ పూసి పూలు చుట్టి పాత్రలో నూనె పోసి ఆ నూనెను పొయ్యి మీద పెట్టి సలసల మరగించారు. ఆపై మరిగిన నూనెలో గంగమ్మ చేతులు వుంచి ప్రాతివత్యం నిరూపించుకోవాలని ఆజ్ఞాపించారు. ఈ మేరకు మరిగిన నూనెలో చెయి పెట్టిన అనతరం ఎలాంటి గాయాలు ఏర్పడకపోతే ప్రాతివత్యం నిరూపణ అయినట్లు, గాయాలు ఏర్పడితే ప్రాతివత్యం లేనట్లు అక్కడి మూఢనమ్మకం. అప్పటికే భార్య గంగమ్మ తన ప్రాతివత్యంను నిరూపించడానికి మరిగిన నూనెలో చేతులు పెట్టడానికి సిద్ధమైంది. ఈ పరిస్థితుల్లో తేనేపల్లి ఎస్టీ కాలనీలో ఇలాంటి సంఘటన జరుగుతున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి హుటాహుటిగా బయలుదేరి వెళ్ళారు. అధికారులు సంఘటనా స్థలంకు వెళ్ళే సమయానికి భార్య గంగమ్మ గ్రామస్తుల ఎదుట తన ప్రాతివత్యం నిరూపించడానికి మరిగిన నూనెలో చేతులు పెట్టడానికి సిద్ధమైంది. అప్పటికే అక్కడికి చేరుకొన్న ఎంపిడిఓ గౌరి ఈ ఘటనను అడ్డుకొని గంగమ్మ మరిగే నూనెలో చేతులు పెట్టకుండా చేశారు. ఈ ఘటనపై పంచాయతీ చేసిన పెద్దలపై ఎంపిడిఓ విరుచుకుపడ్డారు.

## తిరుమలలో రాజకీయాలు మాట్లాడను - మాజీ మంత్రి సుజనాచౌదరి



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గురించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయనని, తిరుమలలో రాజకీయం మాట్లాడనని బిజెపి మాజీ కేంద్రమంత్రి సుజనాచౌదరి అన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని వేడుకున్నానన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.

## షణ్ముఖా..వేలాయుధా! నేడు సుబ్రహ్మణ్యషష్ఠి

**శ్రీకాళహస్తి, నవంబర్ 17 ప్రభాతవార్త** మురుగా..షణ్ముఖా..వేలాయుధా..వడివేలా..అప్పనే..కార్తీకేయ..చెంగల్వరాయ..తిరుత్తణి వాసా..హరోంహరా ఇవన్నీ సుబ్రహ్మణ్యస్వామిని భక్తులుపిలిచే పేర్లు. ప్రతి ఏడాది ఆడికృత్తిక మహోత్స వాలను ఎంతో అంగరంగవైభవంగా నిర్వహి స్తుంటారు. ఈనేపథ్యంలో ప్రసిద్ధపుణ్య క్షేత్రమైన తిరుత్తణితో పాటు, సుబ్రహ్మణ్యస్వామి వెలసిన ఆలయాల్లో ప్రత్యేకపూజలు, వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే శనివారం(నేడు) సుబ్రహ్మణ్యషష్ఠి దీన్నే స్కంధ షష్ఠి అని కూడా అంటారు. సుబ్రహ్మణ్య స్వామి జన్మవృత్తాంతం ఓఅద్భుతఘట్టం. తారకాసురుడు మహారాక్షసుడు. ముల్లోకాలతో పాటు వాటిని ఏలే ఆదీశులను ముప్పతిప్పలు పెడుతుంటాడు. బ్రహ్మదేవుడిని మెప్పించి, పరమశివుడి వీర్యోద్భవుడి చేతిలో తప్ప తమకు మరెవరితోను చావులేదన్న వరం పొందుతాడు. పరమేశ్వరుడు ఐహిక వాంఛలకు అతీతుడు. అంటివాడు..రమించడం ఏమిటి, స్ఖలించడం ఏమిటి అది సాధ్యపడనంతకాలం తన మరణమూ అసాధ్యమేనని తారకాసురుడు అనుకుంటాడు. దేవతలు మాత్రం ఎన్నిరోజులు తాము తారకాసురుడి హింసను భరిస్తామని ఆవేదన చెందుతామని శివునికి మొరపెట్టుకుంటామని వెళ్లారు. అప్పటికి స్వామి.. పార్వతీదేవితో ప్రణయలాస్యంలో ఉన్నాడు. స్వామివారి నుంచి వెలువడిన తేజస్సు అమ్మవారిలో విలీనం కావడానికి సిద్ధం అవుతుండడంతో దేవతల రాకతో శివలాస్యం ఆగిపోయింది. తేజో ప్రస్థానమూ ఆగిపోయింది. దీంతో అమ్మవారు పార్వతీదేవికి తీవ్ర కోపం వచ్చింది. మా ఇద్దరికీ ఆటంకం కలిగించారు కాబట్టి మీకూ సంతానభాగ్యం ఉండదు..గాక అంటూ దేవతల్ని శపించింది. మరి, ఆ తేజోరాశి పరిస్థితి ఏమిటి? అగ్నిదేవుడు ఎంతోకాలం భరించలేకపోయాడు. భూమాత తట్టుకోలేక పోయింది. గంగాదేవి కూడా తన వల్లకాదంటూ కైలాసంలోని శరవణము అనే రెల్లుపొదల తటాకంలో వదిలిపెట్టింది. మార్గశిర శుద్ధషష్ఠి నాడు..అందులోంచి ఓబాలుడు ఉద్భవించాడు. శరవణ తటాకంలో పుట్టాడు కాబట్టి, శరవణభవుడన్న పేరొచ్చింది.

## దివ్యరథంపై పద్మావతి దేవేరి - సకలదేవతా పరివారాలతో విహారం

**తిరుపతి,,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుచానూరులో వేంకటేశ్వరుని దేవేరి పద్మావతిదేవికిజరుగుతున్న కార్తీక బ్రహ్మో త్స వాల్లో శుక్రవారం ఉదయం దివ్యరథంపై భక్తులను కటాక్షించారు.ఎనిమిదవ రోజు రథోత్స వం కన్నుల పండువగా జరిగింది.ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకు న్న తరువాత పద్మావతి అమ్మవారి ఉత్స వమూర్తిని ఆలయం ముందుకు వేంచేపు చేశారు. ఇక్కడ వేద మంత్రోచ్చరణల నడుమ అమ్మవారిని బంగారు గొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింప జేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయ నాలుగుమాఢవీధుల్లో సాగింది.


**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
'E' Procurement Notice No.36/VMC/CDB/2023-24, Dt: 17-11-2023

GGMP, Roads, Drains, Steps, RCC, Repairs, HDPE Pipe Line, Pipe Lines, Roofing Sewerage Line, UGD, Community Halls, Wall, Culverts, Slabs, Toilets, Greenery, RFP for Appointment of Agency/Company for O & M of Public Toilets and Community Toilets in Different places (30 Nos) (offline) (Total 87 works) - Est Amount 11301.52 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in. Offline tender can be seen @ http://www.ourvmc.org/engg/gentenders.asp

Sd/- For COMMISSIONER

వార్త

ప్రకృతిని కాపీ కొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

-రేనాల్డ్స్

# యువజన సంక్షేమమా! సంక్షోభమా?

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో? ఏది చెడో? గ్రహించే విచక్షణ ఈ చదువులతోపాటు పెంపొందించాలి. అందుకు విద్యాబోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులను విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతోపాటు వారు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు వారు రాజబిడ్డలని, రాజరిక ప్రభావం వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు.మన పురాణ ఇతిహాసాలను గమనించినా రాజపుత్రులందరూ విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు వెళ్లినవారే. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన విద్యావిధానంలో కూడా సమగ్రమైన మార్పులు వచ్చాయి. కానీ విద్యాబోధన వసతులు, పరిసరాల్లో మాత్రం వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది. అది రానురాను పెరిగిపోతున్నది. లక్ష్మీపుత్రులు చదువుకునే విద్యాలయాలు వేరు, నిరుపేదల పిల్లలు అభ్యసించే బోధనాలయాలు వేరు. ఈ రెండుచోట్ల పరిసరాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లోని విద్యాలయాలు వక్రమార్గాలు పట్టడానికి అనేక అవకాశాలు కన్పిస్తున్నాయి. అందుకే ఎంతోమంది యువకులు పెడమార్గం పడుతున్నారు. ముఖ్యంగా పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితులను గమనిస్తే రానురాను మన సంస్కృతి అదృశ్యమైపోతున్నదేమోననే కలవరం కలగక తప్పదు. దేశవ్యాప్తంగా పరిశీలించినా రోడ్లపై విద్యార్థులు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలతో దాడులు చేసుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. కత్తిపోట్లకు కూడా వెనుకాడడం లేదు. ఇదంతా టీవీల్లో చూస్తుంటే మన సమాజం ఎటువైపుపోతున్నది? ఎటు దారితీస్తున్నది? అన్న ప్రశ్న ఉదయించకతప్పదు. వెలుగు చూసిన సంఘటనలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.ఆ చర్యలు కూడా ఈ సంస్కృతిని ఆపలేకపోతున్నాయి. ఇక మత్తులో కొందరు యువతీయువకులు చేస్తున్న విన్యాసాలు జుగుప్సాకరంగా మారుతున్నాయి. రేవ్‌పార్టీల పేరుతో జరుగుతున్న ఈ తతంగం పోలీసులకు తెలియందికాదు. అప్పుడప్పుడు పోలీసుల దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. కేసులు, అరెస్టులు జరుగుతూనే ఉన్నాయి. అయినా ఇవేమీ ఆగడం లేదు. ముఖ్యంగా రేవ్ పార్టీల్లో నృత్యాలపేరుతో వేసే వెకిలి చేష్టలు వెర్రితలలు వేస్తున్న విషసంస్కృతి పరాకాష్టగా చెప్పొచ్చు. నగరాల్లో ముఖ్యంగా హైదరాబాద్ లాంటి రాజధాని కేంద్రాల్లో బైక్ రేసులకు అంతే లేకుండాపోతున్నది. ఇందులో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అవి ప్రమాదాలుగా సృష్టించి కేసులు మూసివేయించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. యువతే జాతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి భవిష్యత్ నిర్ణేతలు. యువజనుల శక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ యువత దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. మరొకపక్క యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులేకాదు ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో ఉన్న యువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లోని యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలుగా వెళ్లలేక పరిస్థితుల ప్రభావంతో ఒకవేళ వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. కొద్దో గొప్పో మేధశక్తిఉంది. పనిచేయాలనే ఉత్సాహం, తపన ఉంది. సంఘంలో తమకు ఒక గౌరవం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక మార్గాలు కానరాక నిరుత్సాహంతో, అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇక మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు ఉపాధికోసం స్వదేశాన్ని వదిలి విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామనే విషయం తెలిసి కూడా యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడ సేవలు అందించేందుకు ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్నవారిలో మనదేశం నుంచి వెళుతున్నవారే అధిక శాతంలో ఉన్నారు. అందులోనూ తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఇక యువజన సంక్షేమం కోసం పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. ముఖ్యంగా రాజకీయజోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం అంటూ ఈ పథకాలకు తూట్లుపొడుస్తున్నాయి. ఫలితంగా నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరకుండా డబ్బు పలుకుబడి ఉన్నవారికో లేక కొందరు రాజకీయ నాయకుల అనుచరులకో ఇవి చేరడంతో యువజనుల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ నిరాశానిస్పృహల్లో పడిన యువకులు ఇతర మార్గాలవైపు అడుగులు వేస్తున్నారు. సమాజంపై ప్రేమ,అభిమానం ఉన్న యువకులే అసంతృప్తి, ఆవేదన, పగ,ద్వేషంతో రగిలిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాలి. ఇందుకు ప్రధానంగా పాలకుల వైఖరిలో మార్పురావాలి.

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు

## పథకాల వల్ల ప్రయోజనం శూన్యం

దసరా పర్వదినం పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ సంస్థ ఆయా తేదీల్లో ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు నగదు బహుమతులంటూ ప్రకటన ఇచ్చింది. సెప్టెంబరులో కూడా ఇలాగే ప్రకటించినా నగదు బహుమతులు ఇంతవరకు అందించలేదు. దీనివల్ల ఆర్టీసీకి వచ్చే అదనపు లాభం ఏమిటో తెలియదు. ఇలాంటి లాటరీలు ప్రవేశపెట్టుటకు బదులు ఆర్టీసీ బస్సులను ప్రయాణఇబ్బందులు ఎదుర్కొంటున్న మారుమూల గ్రామాలకు నడపడానికి కృషి చేస్తే బాగుంటుంది. ఆర్టీసీ సంస్థసేవాభావాన్ని మరిచిపోయిలాభాపేక్షతో కార్పొరేట్ సంస్థగా మారిపోయింది. దీంతో ముఖ్యంగా గ్రామీణ ప్రయాణికులు ప్రైవేట్‌వాహనాల్లో ప్రయాణిస్తూ అధికఛార్జీలు చెల్లిస్తున్నారు. ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ప్రాథమిక బాధ్యతగా భావించాలి.ఇలాంటి లక్కీలాటరీ పథకాలవల్ల ప్రయోజనం ఉండదు.

-జి.అశోక్, గోదూరు, కరీంనగర్‌జిల్లా

## హిందూధర్మంపై డిగ్రీ కోర్సు!

హిందూ ధర్మంపై డిగ్రీకోర్సు ప్రతి విశ్వవిద్యాలయం నెలకొల్పాలి. చాలా ఆసక్తికరమైన విషయాలు హిందూ ధర్మంపై ఉన్నాయి. వేదాలు, ఉపనిషత్తులు,రామాయణం, భారతం, పురాణ ఇతిహాసాలు, సూక్తులు ఇలా హిందూధర్మంపై ఉన్నాయి. వాటిని ఇష్టం అయిన వారికి చేరువ చేయాలి. అలాగే హిందూ ధర్మంపై ప్రొఫెసర్లను అసోసియేట్‌ప్రొఫెసర్లను యూనివర్సిటీ స్థాయిలో నియమించాలి. హిందూధర్మం డిగ్రీ కోర్సు చదివిన వారికే పూజారులుగా,ఆలయ సిబ్బందిగా నియమించాలి. వేషధారణ చేసి కొన్ని శ్లోకాలు కంఠస్తం చేసిన వారికి కాదు.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

## ఎన్నెన్నో ఎన్నికల హామీలు

ఎన్నికల సమయంలో మాత్రమే ఢిల్లీలో ఉండే నాయకులు సైతం గల్లీల్లో గస్తీ గా తిరుగుతూ ఓట్లు అడుగుతున్నారు. ప్రజలు అడిగే పనులకు నాయకులు నీటి మూటల వలె అమలుకాని అసాధ్యం అయ్యే హామీలను కూడా ఇస్తున్నారు. లక్షలు, కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే పనులకు కూడా హామీలు ఇస్తూ,ప్రజలను నమ్మిస్తున్నారు. ఎన్నికల తర్వాత ఎవరు అడగరు ఎవరూ కనబడరు. తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ ఇదే హామీల వర్షం. గ్రామాలలో మౌలిక వసతులను కూడా పరిశీలించలేని నాయకులు నానతంటాలు పడుతూ ఓట్ల ఘట్టంపూర్తి చేసుకుంటున్నారు. ఎన్నికలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## బస్సుల సంఖ్యను పెంచాలి

రాష్ట్ర ప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు.ఆర్టీసీబస్సును కదిలే దేవాలయంలా భావిస్తారు ప్రయాణికులు. ఆర్టీసీల అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన సహకారం ఎంతో ఉంది.అయితే రాష్ట్రంలో ప్రభుత్వంతో విలీనంతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎన్నోహక్కులను కోల్పోయారు. ఉదాహరణకు ఒకవేతన ఒప్పందాన్ని సైతంనష్టపోయారు. రివర్స్ పిఆర్సీ కారణంగా ప్రతిఒక్కరు 20శాతానికిపైగా వేతనాలను కోల్పోయారు. మిగితా ప్రభుత్వ ఉద్యోగులకంటే అనేక పారామీటర్లలోఎంతో ముందడుగులో ఉంటూ,ఆర్టీసీ ఉద్యోగులు రేయింబవళ్లు శ్రమిస్తున్నా బోనస్‌లను ప్రభుత్వం వర్తింపచేయలేదు. విలీనం తర్వాత వెంటనే విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఇప్పటివరకు నెరవేర్చలేదు. నేడు రవాణా రంగంలో యేటా 16 శాతంకొత్త బస్సులు డిమాండ్ పెరుగుతోందని కేంద్రప్రభుత్వ రవాణా మంత్రిత్వ శాఖ ఇటీవల అంచనా వేసింది. మన రాష్ట్ర ప్రజలకు ఇప్పుడున్న బస్సులు ఏమాత్రం సరిపోవు సరికదా కొత్తగా కనీసం 30వేల బస్సులు అవసరం ఉంది.

-కె.అంజనేయులు, నల్గొండజిల్లా

## వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మనదేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులు చేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇక గ్రామీణ వృద్ధుల జీవితాలు గాలిలో దీపం చందాన తయారయ్యాయి.వృద్ధులకునిత్యావసరాలు తీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి.

-ఎన్.సాయిరాం, నల్గొండ

## కల్తీపాలను అరికట్టాలి

కొందరు వ్యాపారస్తులు కల్తీపాలను తయారు చేసి విక్రయిస్తున్నారు.ఈ పాలల్లోప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. ఇందువలన ప్రజలకు నష్టం. అలాగే కల్తీ నూనెలు సరుకులు విక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్వలాభాలకొరకు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'ఇసి'ని ఉత్సవ విగ్రహంగా మార్చొద్దు

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకుఅతీతంగా నిష్పక్షపాతంగా, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఓ అర్థం ఉంటుంది.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకపాత్ర వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన గురుతర బాధ్యత మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌పై ఉంచారు. అలాంటి ఎన్నికల కమిషన్ (ఇసి)ను నిర్వీర్యం చేసేందుకు ఒక వ్యూహం ప్రకారం ప్రయత్నాలు ఏనాటి నుంచో జరుగుతున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు ఇసి తమ చెప్పుచేతల్లో పనిచేసేవిధంగా ఉండాలనే ధ్యేయంతో ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉన్నారు. సాధ్యమైనంతవరకు తమకు విధేయులుగా, తమ మాటను ఆదేశంగా భావించి తూ.చ తప్పకుండా అమలు చేసే అధికారులను ఎన్నికల కమిషన్‌లో నియమించేందుకు ప్రయత్నాలు ఏనాటి నుంచో ఆరంభమైనాయి. అధికారంలో ఉన్న పెద్దలు సిబిఐ, ఐటి, లాంటి దర్యాప్తు సంస్థలను తమ పనిముట్లుగా మార్చుకొనేందుకు వెనుకాడని కేంద్రపెద్దలు ఇసిని అదే మార్గంలో నడిపించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతూనేఉన్నారు. ఈ యేడాది మళ్లీ అలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పొచ్చు. ఇప్పటికే భారత్‌లో ఎన్నికలు ఒక ప్రహసనంగా మారిపోయాయి. బడితగల వారిదే బర్రెఅన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కిఅయినా అధికారం దక్కించుకోవాలని ఆరాటపడేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం,పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి.దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపులేకుండాపోతున్నది.డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులా పారించో అవీఇవీ కాకపోతే భయపెట్టో, బతిమాలో ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు.అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమ ఆస్తులను కాపాడుకొనేందుకో, వ్యాపారాలను విస్తరించేందుకో, సంఘంలో గౌరవప్రతిష్టలుంటాయని భావనతో ఇలా రకరకాల ఆలోచనలు, ప్రణాళికలతో రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పదవుల కొనుగోళ్లకు కోట్లాది రూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటి వారికి కొన్ని సందర్భాల్లో పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థికబలం లేని వారికి ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితులు కన్పించడం లేదు. ఒకపక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చే పార్టీనేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయా ప్రాంతాల్లో ఉన్న కులబలమెంత? ఏమేరకు నిధులు సమీకరించగలుగుతారు? ఆర్థిక స్తోమత ఎంత? అంగబలమెంత? తదితర వివరాలు సమగ్రంగా సేకరించివాటి ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్నారు. కప్పదాట్లకు అదుపే లేకుండాపోతున్నది. అధికారం,పదవులు లక్ష్యంగా ఫిరాయింపులు జరిగిపోతున్నాయి. మొన్న ఆ మధ్య ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తెలంగాణలో ఏకంగా స్వామిజీలు కూడా పాల్గొన్నట్టు ఆరోపణలు ప్రజాస్వామ్యవాదులను విస్తుపోయేలా చేస్తున్నాయి.ఫలితంగా రాజకీయ రూపురేఖలే మారిపోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో వెదజల్లుతున్న డబ్బు, ఏరులాపారిస్తున్న మద్యం, కానుకలకు అంతేలేకుండా పోతున్నది. పట్టుబడుతున్నది కూడా తక్కువేమీ కాదు. మొన్న అక్టోబరు నాటికే ఐదురాష్ట్రాల్లో 1,021 కోట్ల రూపాయల విలువైనమద్యం, మాదకద్రవ్యాలు, బంగారం, వెండి, అక్రమ నగదు పట్టుబడినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ బుధవారం ప్రకటించారు. 2021లో ఈ ఐదురాష్ట్రాల్లో రూ.322 కోట్లు, 2022లో రూ. 347 కోట్లు పట్టుబడ్డాయి. ఈసారి ఇప్పటికే మూడింతలు పెరిగిపోయాయి. మొన్న మంగళ, బుధవారాల్లో హైదరాబాద్‌లో జరిగిన తనిఖీల్లో ఒకేచోట ఐదున్నర కోట్లకుపైగా పట్టుబడింది. ఇప్పటికే తెలంగాణలో రూ.577 కోట్లకు చేరిందని ఎలక్షన్ కమిషనర్ ప్రకటించింది. ఎక్కడ ఎన్నికలు ఎప్పుడు జరిగినా, ఎంతపెద్ద ఎత్తున డబ్బులు వెచ్చిస్తున్నారో, మద్యం ఏమేరకు అందిస్తున్నారో బహిరంగ రహస్యమే. మద్యంసేవించి వాహనం నడిపితే కేసులు, శిక్షలు,మత్తులో ఆఫీసులకు వస్తే నేరం, కానీ మద్యం పీకలవరకు తాగి తూలుతూ పోలింగ్ బూత్‌లోకి వచ్చి ఎవరికి ఓటు వేస్తున్నాడో తెలియని మత్తులో అక్కడే పడిపోయినా నేరం కాదు. మద్యం సేవించి పూర్తి మైకంలో ఉన్న వ్యక్తులను పోలింగ్ బూత్‌ల్లోకి

**ఒక్క మాట**

ఎందుకు నిషేధించలేకపోతున్నారు? ఇక నేరచరితులు రాజకీయాల్లో ప్రవేశించడంతో హింసకు హద్దే లేకుండాపోతున్నది. అది క్రమేణా పెరిగిపోతున్నది. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? మద్యం,డబ్బు పంపిణీ చేయకుండా చట్టాలు లేవా?అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నాయి.తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది.చట్టాలు లేకకాదు, చట్టాలున్నాయి. అధికారులున్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని చట్టాలకు మరింత పదునుపెట్టాలనే డిమాండ్ చాలా కాలంగానే ఉంది.అయితే ఉన్న చట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? అనే ప్రశ్న ఉదయించకతప్పదు. వాస్తవంగా పరిశీలిస్తే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలోనే, పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. ఎలా ప్రచారం చేయాలి?ఎంత డబ్బు ఖర్చు పెట్టాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఆ నియమావళి ప్రకారం ప్రస్తుతం నియోజకవర్గంలో అభ్యర్థి మొత్తం ఖర్చు నలభైలక్షల రూపాయలకు మించకూడదు. ఇలాంటి నిబంధనలు ఎన్నో ఉన్నాయి. కానీ ఒక్కొక్క నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలు గుమ్మరిస్తున్నారు.ఇది బహిరంగరహస్యమే. వాస్తవంగా ఈ నియమావళి, నిబంధనలు చాలా కాలం పాటు ఫైళ్లల్లోనే నిద్రపుచ్చారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు టి.ఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎలక్షన్ కమిషన్‌కు గతంలో ఎప్పుడూ లేని ప్రాధాన్యత, గుర్తింపు లభించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి, నిబంధనలున్నాయని సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చేసి చూపించారు. 1990 డిసెంబరు నుంచి 1996 డిసెంబరు వరకు సిఇసి పదవిలో ఉన్న శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు చూపించారు.ఇసి స్వయం ప్రతిపత్తి, సమగ్రతను నిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలు పట్టించారు. కొందరి నాయకులకు పగటిపూటే కలలు తెప్పించారు. చివరకు కరెంటు స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా, మైకుల్లో ఇష్టానుసారంగా ప్రచారం చేయాలనుకున్నా వెనుకాముందు ఆలోచించే పరిస్థితులు తెప్పించారు. తప్పుచేస్తే ఏమూలనుంచో కనిపెట్టి చర్యలకు ఒడిగడుతారోననే భయం అభ్యర్థుల్లోనే కాదు వారిని బలపరుస్తున్న అనుచరులకు కూడా నెలకొనే పరిస్థితులు తీసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఆనాడు ఇదే అధికార గణం ఏమాత్రం వెనుకంజ వేయలేదు.అందుకే ఏకసభ్య కమిషన్‌గా ఉన్న ఇసిని త్రిసభ్య కమిషన్‌గా ఒకవ్యూహం ప్రకారం మార్చారని వాదనను తోసిపుచ్చలేం. గత యేడాది ఎన్నికల కమిషనర్ల ఎంపికకు జాతీయ కొలీజియం అనేవ్యవస్థను నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను విచారిస్తూ శేషన్ నిజాయితీని, నిర్భయత్వాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్ ప్రస్తావించారు. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా శేషన్ నడుచుకున్నారని, అటువంటి ప్రధాన ఎన్నికల కమిషనర్ మళ్లీ రావాలని ఆయన వ్యాఖ్యానించారు. మళ్లీ ఇప్పుడు తాజాగా కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకాల ఎంపిక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్రమంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ బిల్లును మొన్న ఆగస్టులో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ ఎన్నికల సంఘం నియామకాల్లో ప్రభుత్వ జోక్యం, పెత్తనాన్ని పెంచి, ఇసిని కీలుబొమ్మలా చేసేందుకు ఉపయోగపడు తుందని వెల్లువుకే విమర్శలను కొట్టివేయలేం. కేంద్ర పెద్దలు మనస్సుపెట్టి ఆలోచించాలి. రేపు ఈ ప్రభుత్వం ఉండొచ్చు, ఉండకపోవచ్చు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బదులుగా కేంద్ర మంత్రిని నియమించే ప్రతిపాదన ఏమాత్రం సమంజసం కాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఓ అర్థం ఉంటుంది. ●

# ప్రలోభాలకు ఓటు.. ప్రజాస్వామ్యానికి చేటు!

మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో ఓట్ల పండుగ వచ్చిందంటే ఎక్కడ చూసినా సందడే! ఓటర్లకు ఎక్కడలేని గౌరవ మర్యాదలు ఇస్తారు. ప్రజలు తమనుతాము పాలించుకునే గొప్ప అవకాశం ఒక్క ప్రజాస్వామ్యంలోనే ఉంది. అంతటి శక్తివంతమైన ఓటు అనేఅస్త్రాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలి. లేకుంటే అంతకు మించిన అపరాధం మరొకటి లేదు. ప్రజాస్వామ్యదేశంలో ఇదే అన్ని మతాలసారాంశం. అన్ని వర్గాల ప్రజలు, తమ ప్రార్థనా మందిరాలకు వెళ్లి తమకు, తమ కుటుంబ సభ్యులకో ఉద్యోగాలు రావాలనో, మెరుగైన వైద్యం అందాలనో కష్టాలు తీరాలనో కోరికలు కోరుకుంటారు. ఇవన్నీ సాధించుకోవడానికి లౌకిక రాజ్యంలో ప్రజాస్వామ్యం వ్యవస్థలో బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికి సమాన విలువనిచ్చే 'ఓటు' హక్కును కల్పించారు. దాన్నిసరిగ్గా వాడుకుంటే మంచి నాయకులు అసెంబ్లీకి వెళ్తారు.ప్రజాసమస్యలు పరిష్కరిస్తారు. ఇంత చక్కటి అవకాశం వినియోగించుకోవాలని అన్ని మతగ్రంథాల సారాంశం కూడా. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇన్నాళ్లు కాలు కింద పెట్టని నాయకులు ఎసి గదులు, బంగ్లాలు, అట్టహాసాలు వదిలి గల్లి గల్లి తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లకు దండాలు పెడుతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఉన్న విలువ అలాంటిది. కానీ కొందరు పోలింగ్ అంటే అయిష్టత చూపుతుంటారు. ఆ రోజు వేతనంతో కూడిన సెలవు దినం కావడంతో ఇంట్లో కాలక్షేపం చేస్తూ ఉంటారు. మరికొందరు యువత ఓటింగ్ కంటే క్రికెట్ ఆటపై ఆసక్తి కనబరుస్తారు. కానీ ఈసారి మాత్రం ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం యువత తక్షణ కర్తవ్యంగా తీసుకోవాలి. ఈ నెల 30వ తేదీన పోలింగ్ రోజు ఎన్ని పనులు ఉన్నా తప్పనిసరిగా ముందుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలంటున్నారు. ఎన్నికల సంఘంతోపాటు ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఓటు చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ఒకవైపు రాజకీయ పార్టీలు ఓటర్ను ఎన్నో విధాలుగా ప్రలోభపెట్టి



ఓట్లు పొందడానికి నానా ఎత్తులేస్తుంటారు. ఆ భ్రమలో పడకుండా చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యదేశంలో ప్రతి ఒక్కరిపై ఉంది. అలాగే ఫోర్త్ ఎస్టేట్ ప్రచార, ప్రసార సాధనాలు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, ఆధునిక టెక్నాలజీలోని సామాజిక మాధ్యమాలతోపాటు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి పార్టీలు అనేకమార్గాలు ఎంచుకుంటున్నాయి. వీటి భ్రమలో పడకుండా ఇక్కడే ప్రతిఒక్క ఓటరు చైతన్యంతో ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటి ఓటును తప్పనిసరిగా పోలింగ్ కేంద్రం దాకా వెళ్లి వందశాతం ఓట్లను వేస్తూ ప్రజల అవసరాలు తీర్చే నైతిక విలువలతో కూడిన వ్యక్తులను వారికి నచ్చిన వారికి వేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను బోనాలు,బతుకమ్మ, పాటలనుకూడా బాణీలు మార్చి ప్రచారానికి వాడుకుంటున్నారు. ఇలా గ్రామాలు, పట్టణాల్లో మంగళవాయిద్యాలు, డప్పుచప్పుళ్లు,బోనాలు,బతుకమ్మలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాటాల కళారూపాలు ఆటపాటలతో ఆకర్షిస్తూ పార్టీల అధినేతలు బహిరంగసభల్లో జన సమీకరణకు కూడా ఇవి కీలకంగా ఉపయోగపడుతున్నాయి. అలాగే సినిమా మాధ్యమం ప్రజలను అత్యంత ఉత్తేజితపరిచే సాధనం. వీటిలో కూడా సందేశాత్మక చిత్రాలుంటాయి. అందులోని పాత్రలు చెప్పే మాటలు,డైలాగ్స్ తూటాల్లా దూసుకుపోతాయి. అలా కొన్ని చిత్రాలు ఓటు విలువ గురించి ప్రజాస్వామ్య విలువలు మనసుకు హత్తుకునేలా ఉంటాయి.ఎన్నికల్లో విలువలు నిజమైన నాయకుడి వల్ల దేశానికి, సమాజానికి కలిగే ప్రయోజనం ఇలా ఎన్నో సందేశాత్మక చిత్రాలు ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించేలా వచ్చాయి. రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే సాంఘిక, ఆర్థిక, సమానత్వం సాధించాలని రాజ్యాంగ లక్ష్యం. రాజకీయ ప్రజాస్వామ్యం సామాన్యులకు అందకపోతే బాధితులు ఈ రాజ్యాంగ వ్యవస్థను కూల్చేస్తారని నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంటుకు సమర్పిస్తూ అంబేద్కర్ హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలంటే దానికోసం పోరాడే వారికి చైతన్యవంతులై ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. అలా ఈ ఎన్నికల్లో ఓటు విలువని తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా చైతన్యవంతులై ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకోవాలి. ●

# జంతు సంరక్షణ మన సామాజిక బాధ్యత

రామకిష్టయ్య సంగనభట్ల

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులుల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18వ తేదీన భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణకొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరకు బరువు ఉంటుంది. సుమారు ఐదు మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటిమీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్దపులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్దపులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్ద అన్నిరకాల జంతువులు ఉండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి అయి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మనదేశంలో రాయల్‌బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి ఫెలిడే కుటుంబానికి చెందినది. భారతదేశం ప్రపంచంలోకెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం.



వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో ఎక్కువగా భారతదేశంలోనే ఉన్నాయి. పూర్వకాలంలో పులులు ఎక్కువగా ఉండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరవైంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. పులులను వేటాడటానికి, స్మగ్లింగ్ చేయడానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవిగా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు ఉన్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు ఉన్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయడం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మెడలో వేసుకోవడం రాచరికానికి హోదాగా భావించేవారు.జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీద, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయా దేశాల మస్కట్‌లుగా కూడా రూపొందిస్తున్నారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వేటగాళ్ల వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరం లెక్కల ప్రకారం 3,200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్దసైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి ఉంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నోరకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలనే పులుల సంరక్షణ చాలా అవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కీ, భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచవ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టిం పైంది. 2006లో 1,411ఉన్న వీటి సంఖ్య,2010లో 1,706గా ఉన్న పులులసంఖ్య 2014నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకుపైగా పెరిగింది. ఎపిలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. ●

# అమరావతి వార్త

## సిటీ ఐఆర్‌సి గైడెన్స్‌కు అనుగుణంగా ఉండాలి

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 17,ప్రభాతవార్త: నగరం మొత్తం ఇండియన్ రోడ్ కాంగ్రెస్ గైడెన్స్ కనుగుణంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే,ఐఆర్‌సి గైడెన్స్ కీలకం అని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం తన ఛాంబర్లో పోలీస్ ట్రాన్స్‌పోర్ట్,నేషనల్ హైవే,ఆర్ అండ్ బి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అధికారులను ఆదేశించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మున్సిపల్ ఆర్ అండ్ బి,నేషనల్



హైవే శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ఐఆర్‌సి గైడెన్స్ తో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు,కళాశాలలు,ఆస్పత్రులలో సైన్ బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో రోడ్ల వెంట ఆక్రమణ తీసివేయాలని, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి రోడ్డు పునర్ తనిఖీ చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో,రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోకే ముందు,తీసుకున్న తర్వాత ఫొటోలతో ఒక నివేదికను అధికారులకు సమర్పించున్నారు. అధికారులు వారు తీసుకున్న చర్యలను సమర్పించారు. నగరంలో ఉన్న అన్ని బస్సు షెల్టర్లకు మున్సిపల్,ఏపీఎస్ఆర్టీసి, పోలీస్ శాఖల సమన్వయంతో తిరిగి తనిఖీ చేసి,నగరంలో ఉన్న బస్సు షెల్టర్లను గుర్తించి అవసరమైతే కొత్త షెల్టర్ ఏర్పాటు చేయమని సూచించారు. బస్టాప్ వద్ద ఆక్రమ ఆక్రమణలను తొలగించమన్నారు. రోడ్డు ప్రమాదాలకు దారి తీసే హోర్డింగ్‌లను తుర్తించి వాటిని తీసివేయమని అధికారులను ఆదేశించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క రోడ్,ఐఆర్‌సి గైడ్‌లైన్స్ ప్రకారం ఉండాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసి రీజినల్ మేనేజర్ యం.వై దానం,ఆర్అండ్బి ఈఈ డియస్‌యస్ ప్రసాద్,నేషనల్ హైవే ఇంజనీర్ యంవి నాగేశ్వరరావు,అడిషనల్ డిసిపి పోలీస్ డిపార్ట్మెంట్ ట్రాఫిక్ డి.ప్రసాద్,విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు,అడిషనల్ కమీషనర (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,చీఫ్ సిటీ ప్లానర్ జివిజీఎస్‌వి ప్రసాద్,డిసిపి జుబిన్ శిరన్ రాయ్,డిసిపి-1 భాస్కరబాబు,ఎసిపి పి.మోహన్‌బాబు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.నారాయణమూర్తి, వి.శ్రీనివాస,వి.చంద్రశేఖర్, సూపరింటెండ్ ఆఫ్ ఇంజీనర్ వి.నర్సింహమూర్తి పాల్గొన్నారు.

## ‘బాల్య వివాహాలను అరికట్టాలి’

నందిగామ, నవంబరు 17, ప్రభాతవార్త:నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో బాలల వారోత్సవాల్లో భాగంగా చైల్డ్ రైట్స్ ఎడ్వైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపిడివో శ్రీనివాసరావు నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మహిళా పోలీసులకు, అంగన్‌వాడీ టీచర్లకు బాల్య వివాహాల నిరోధించడం, మాదక ద్రవ్యాల నియంత్రణ, దత్తత నియమావళి అంశాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు ఆపడం ప్రతి ఒక్కరి బాధ్యతని, బాలల హక్కులను సవరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు. డిపివో పి.కృష్ణకుమారి మాట్లాడుతూ దత్తత తీసుకొనే విధానంపై మహిళా పోలీసులు అంగన్‌వాడీ టీచర్లు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా చట్టబద్ధమైన దత్తతకు ప్రోత్సాహం కలుగుతుందన్నారు. సిఆర్ఏఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ సిహెచ్ ప్రభాకరరావు , సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా పోలీసులచే బాల్య వివాహాలు నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు.

## మహిళల కోసం సిటీలో పింక్ టాయిలెట్స్ : మున్సిపల్ కమీషనర్

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 17,ప్రభాతవార్త: మహిళల కోసం మహిళలు నిర్వహించేదే ఈ పింక్ టాయిలెట్స్ అని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. బెంజి సర్కిల్ వద్ద నిర్మించిన పింక్ టాయిలెట్స్‌ను ఆయనతో పాటు తూర్పు నియోజక వర్గ ఇంఛార్జ్ దేవినేని అవినాష్,నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,సబ్ కలెక్టర్ అదితి సింగ్,మహిళా కార్పొరేటర్లు,39వ డివిజన్ కార్పొరేటర్ షహీనాబేగం,3వ డివిజన్ కార్పొరేటర్ ప్రభల్లిక,2వ డివిజన్ కారో ఆపరేటర్ నిర్మల కుమారిలు ఈ టాయిలెట్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ చాలా మంది మహిళలు,మహిళా ఉద్యోగస్తులు,ప్రయాణీకులు,కాలేజీ విద్యార్థినిలు,బెంజి సర్కిల్ మార్గం వెంట ఎక్కువగా వెళ్తుంటారని,కాబట్టి ఆ ప్రాంతంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఒక టాయిలెట్‌ను ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం మరుగుదొడ్లు, ఫీడింగ్ రూం,పాలిచ్చే తల్లులకు ఫీడింగ్ రూం,సానిటరీ వెండింగ్ మిషన్‌లో కేవలం ఐదు రూపాయలకు మూడు శానిటరీ నాప్కిన్స్ వచ్చే సదుపాయం కల్పిస్తూ,పింక్ టాయిలెట్స్ మహిళల కోసం ప్రత్యేకంగా ఉంటుందన్నారు. నవంబరు 19న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ఈ మూడు రోజులు మరుగుదొడ్లకు వాటి వాడకం గురించి ప్రజలందరికీ తెలియచెప్పాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం ఉదయం పింక్ టాయిలెట్స్‌ని ప్రారంభించామని మరో రెండు రోజుల కూడ మరుగుదొడ్ల వాడకానికి ప్రజలకు అవగాహన కల్పిస్తామని అందరినీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ తీసుకోవాలని లాబరేటరీలలో నీటి ప్రవాహం అడ్డం ఎలిగే ఎటువంటి మెటీరియల్‌ని వెయ్యకూడదని ప్రజలను కోరారు. తూర్పు నియోజక వర్గ ఇంఛార్జ్ దేవినేని అవినాష్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకించి ఒక టాయిలెట్‌ను కల్పించడం అనేది ఒక



మంచి ఆలోచనని మహిళలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, బెంజి సర్కిల్ వంటి జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఇటువంటి పింక్ టాయిలెట్‌ని నిర్మించడం ఎంతో ఉపయోగపడుతుందని,కమీషనర్ చెప్పినట్లు అందరూ అండర్ గ్రౌండ్ కనెక్షన్ తీసుకోవాలన్నారు.నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకించి ఒక టాయిలెట్స్‌ని 20 లక్షల వ్యయంతో నిర్మించడం వాళ్ళ అవసరాలకనుగుణంగా ప్రత్యేకించి రూములు,గదులను కేటాయించడం,ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ మరుగుదొడ్ల వాడకం పట్ల అవగాహన కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఎంతగానో తోడ్పడుతుందని దీనికి ప్రజలందరూ సహకరించాలని మరుగుదొడ్లనుపయోగించి బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయకూడదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మెరిస్టెల్లా కళాశాల ఉపాధ్యాయురాలు స్వప్న విద్యార్థినులు,విజయవాడ నగరపాలక సంస్థ పింక్ టాయిలెట్స్ నిర్మించడం వల్ల వాళ్ళకు చాల ఉపయోగపడుతుందని అందుకు వియంసికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్(ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి.రత్నావళి,అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర ఇక్బాల్ హుస్సేన్,డిసిపి జుబిన్ శిరన్‌రాయ్,ఎఇలు ఏయస్‌యన్ ప్రసాద్,చంద్రశేఖర్‌లతో పాటు మెరిస్టెల్లా కళాశాల ఉపాధ్యాయురాలు స్వప్న,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ‘త్రైమాసిక పన్ను బకాయిలపై దృష్టి సారించండి’

విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్త: రవాణా శాఖ పరంగా నిర్ధేశించిన ఆదాయ లక్ష్యాన్ని అధిగమించి త్రైమాసిక పన్నుల బకాయిలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వసూలు చేయాలని ఆర్ జెటీసీ ఎన్.శివరామప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బందరు రోడ్డు లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా అధికారులతో,ఉద్యోగులతో సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూకు సంబంధించిన విషయాలపై ఆయన మాట్లాడారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే విధంగా వివిధ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. వాహనల త్రైమాసిక పన్నుల చెల్లింపుల ఎగవేత మీద



ఆరా తీశారు. పన్నులు చెల్లించని వాహనాల జాబితాల ప్రకారం ఏరియాల వారీగా తనిఖీలు చేపట్టాలని అటువంటి వాహనాలను సీజ్ చెయ్యాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వాహనాలపై నమోదు చేసిన కేసుల నుండి జరిమానాలు,త్రైమాసికర పన్నులు,పెనాలిటీలు,సుమారు రూ.47 కోట్లు జిల్లాలో వసూలు చేయాల్సి ఉందని,వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పన్నుల చెల్లింపుల ఎగవేత,జరిమానాలు,పెనాలిటీలు చెల్లించని వాహనాలను ఎప్పటికప్పుడు మండలాల వారీగా విభజించి తనిఖీ అధికారులతో వసూళ్ళు చేపట్టాలన్నారు.తనిఖీ అధికారులకు ఇచ్చిన లక్ష్యంతో పాటు అధిక విసిఆర్‌లు నమోదు చేయాలన్నారు. వాహనాల తనిఖీ చేసే సమయాల్లో అధికారులపై దుర్భాషలాడటం,దురుసుగా ప్రవర్తించడం అనేది నేరమని, తనిఖీ అధికారులతో ఏవైనా ఇబ్బందులుంటే మా దృష్టికి తీసుకురావాలే తప్ప,వాదోప వాదాలు చేయరాదని ఆయన పేర్కొన్నారు. వాహనాల తనిఖీ చేయడం,రూల్స్ అతిక్రమించిన వాహనాలపై కేసులు రాయడం విధుల్లో ఒక భాగమన్నారు. ఎప్పటికప్పుడు వాహనాల రికార్డులు సరిగా పెట్టుకుంటే అసులు కేసలు రాసేదే ఉండదు కదా అని ఆయన పేర్కొన్నారు. శాఖాపరమైన పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలను నవ్వుతూ పలకరించి, వారి పనులను పూర్తి చేసే విధంగా జిల్లా లోని అధికారులు ఉద్యోఉలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిటీసీ యం.పురేంద్ర,ఇంఛార్జ్ ఆర్టీఓ ఆర్.ప్రవీణ్,మోటార్ వాహన తనిఖీ అధికారులు రాంబాబు,రమణ,జివిఎస్ఎన్ మూర్తి,వెంకటేశ్వరరావు,యంవిఎస్ రాజు,కార్యాలయపు ఏవో అబ్దుల్ సత్తార్,చంద్రకళ,యం.రాజుబాబులు పాల్గొన్నారు.

## జంట నాగులకు అభిషేకం



విజయవాడ(గవర్నర్‌పేట), నవంబరు 17,ప్రభాతవార్త: నాగుల చవితి పర్వదినం సందర్భంగా లెనిన్ సెంటర్ లోని శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగ మానసాదేవి మందిరంలో ఆలయ వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వర్యంలో జంట నాగుల విగ్రహాలకు పాలతో అభిషేకం,ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి పుట్టలో పాలు పోసి నాగులకు పూజాదికాలను నిర్వహించారు. గుడ్లు,అరటిపండ్లు పుట్ట వద్ద నాగులకు ప్రసాదంగా అర్పించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన మహిళా భక్తులు నాగుల విగ్రహాలకు పాలతో అభిషేకం చేసి ప్రతేయక పూజాదికాలను నిర్వహించారు. నాగమానసాదేవి,సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకొని పూజాదికాలను నిర్వహించారు. అనంతరం సుధాస్వామి అధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## ఇన్సులిన్ అస్పార్ట్ ఇన్సూక్విక్

విజయవాడ, నవంబర్ 17, ప్రభాతవార్త : భారతదేశపు మొట్టమొదటి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్, ఇన్సూక్విక్‌ని విడుదల చేసినట్లు యుఎస్‌వి ప్రైవేట్ లిమిటెడ్ బయోజెనోమిక్స్ ప్రకటించాయి. భారతదేశంలో పెరుగుతున్న మధుమేహం చికిత్స అవకాశాలను ఇది మెరుగుపరుస్తుంది. దేశ జనాభాలో 11.4శాతం అంటే 101 మిలియన్‌ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. ఇది కాకుండా అధనంగా 136 మిలియన్ల జనాభా ఫ్రీడయాబెటిక్ సమస్యతో తక్కువ సమయంలో డయాబెటిస్‌గా మారే అవకాశం కలిగివున్నారు. ప్రపంచ నాణ్యత ప్రమాణాల కోసం అత్యంత క్లిష్టమైన క్లినికల్ పరీక్షలను ఎదుర్కొని మెట్రో టైర్ నగరాల్లో అందుబాటులో ఉందని తెలిపారు.

## డివిసిలో కిడ్నీ మార్పిడి విజయవంతం

పొన్నూరు, నవంబరు 17,ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి మెమోరియల్ ట్రస్ట్ హాస్పటల్‌లో శుక్రవారం కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పటల్ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిసి హాస్పటల్‌లో ప్రజలందరి సహకారంతో అన్ని సౌకర్యాలతో ముందుకు తీసుకెళుతున్నామని, అందులో భాగంగా ఇక్కడ మొట్టమొదటి సారిగా కిడ్నీ మార్పిడి విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆవుల శ్రీనివాస్, డాక్టర్ ఆత్మకూరు సందీప్, డాక్టర్ వేదాల సురేష్‌ల బృందాన్ని అభినందించారు.యూరాలజిస్ట్ డాక్టర్ సురేష్ వేదాల మాట్లాడుతూ ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి హాస్పిటల్లఓ ఉన్నటువంటి సౌకర్యాలు సర్జరీకి అనుకూలమైనవన్నారు. అత్యంత ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, టెక్నికల్ సపోర్ట్ అలాగే ఎన్విరాన్మెంట్, ల్యాబ్స్ ముఖ్య కారణమన్నారు. ఈ సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళజ్యోతిర్మయి, మెడికల్ డైరెక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అమరేంద్ర, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కరణం, వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ‘డయల్ యువర్ కమీషనర్’కు 11 ఫిర్యాదులు



విజయవాడ క్రైం,నవంబరు 17,ప్రభాతవార్త: డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ఫోన్ ద్వారా ప్రజల నుండి 11 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు,అసాంఘిక శక్తులు,కుటుంబ కలహాలు,ఆర్థిక నేరాలు,స్థలం తగాదాలు ఉన్నాయి. వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో,ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

## సిఎం బహిరంగసభకు తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

ఎ కొండూరు, నవంబరు 17, ప్రభాతవార్త :ఏలూరు జిల్లా నూజివీడు బహిరంగ సభకు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే



కొక్కిలిగడ్డ రక్షణనిధి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎ కొండూరు మండలం నుండి ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) మండల గృహ సారధుల కన్వీనర్, మాజీ సర్పంచ్ దాసరి సతీష్ జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, వైస్ ఎంపిపి గుంటక శివారెడ్డి, ఎంపిటిసి మెంబర్ మాజీ సర్పంచ్ కోట పుల్లారావు, జాలా ముత్తు, మంచికంటి రాజశేఖర్, చిర్రా రామారావు, జరబల పెద్దబాబు, పర్వతనేని చంద్రమోహన్‌రావు, ఎల్ సక్రు కొంగల రవి, చిత్తిమాద గోపాలరావు, రామచంద్రాపురం కోమటికుంట నుండి వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు.

## రహదారుల అభివృద్ధికి 2.91కోట్ల నిధులు మంజూరు

ఎ కొండూరు, నవంబరు 17, ప్రభాతవార్త : ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) పార్లమెంట్ పరిధిలోని మైలవరం, నందిగామ నియోజకవర్గాల్లో రహదారుల అభివృద్ధికి రూ.2.91 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఎంపి నాని కార్యాలయం నుండి తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో రెడ్డిగూడెం, కూనపరాజు పర్వ రహదారిలో రెండు వంతెనల నిర్మాణం కొరకు రూ.1.88 కోటి మంజూరు గతంలో రహదారి నిర్మాణం కొరకు రూ.2.7కోట్లు కేంద్ర నిధులు మంజూరు చేయించారని ఈ నిర్మాణం వల్ల 500 ఎకరాల సాగు భూముల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే ఎంపి పరిధిలోని నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జుజ్జూరు నుండి వెల్లంకి వరకు ఉన్న 4 కి.మీ రహదారి అభివృద్ధికి రూ.1.3 కోట్లు మంజూరు చేసినట్లు ఎంపి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం నరకప్రాయంగా మారిన జుజ్జూరు రోడ్డుకు ఎంపి నాని మోక్షం కల్పించడంతో ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని)కి మైలవరం, నందిగామ అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది మే 23న ప్రతిపాదించిన రహదారుల అభివృద్ధికి రూ.2కోట్ల 91లక్షల 77వేల నిధులకు కేంద్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాబివృద్ధి మంత్రిత్వ శాఖ పాలనాపరమైన అనుమతులు మంజూరు చేయడంతో ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని)కి మైలవరం, నందిగామ నియోజకవర్గాల ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## పథకం ప్రకారమే టిడిపి నేతలపై అక్రమ కేసులు, అరెస్ట్‌లు : ప్రత్తిపాటి విమర్శ

చిలకలూరిపేట,నవంబర్17,ప్రభాతవార్త: రాజకీయంగా ఎదుర్కోలేమనే భయంతోనే సిఎం జగన్ టిడిపి నాయకులపై పథకం ప్రకారం కేసులు పెట్టిస్తూ, అక్రమ అరెస్ట్‌లు చేయిస్తున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. శుక్రవారం పట్టణంలోని టిడిపిక్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు నాలుగున్నరేళ్ల వైఫల్యాలు, పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురైన ఘోరపరాభవం, మరోవైపు సొంత బాబాయి వివేకానంద హత్యకేసులో తమ్ముడి అవినాష్‌రెడ్డి అరెస్ట్‌నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ఈ కుయుక్తులన్నీ అన్నీ జగన్మోహన్‌రెడ్డి పన్నుతున్నారని ప్రత్తిపాటి మండి పడ్డారు. ఈ క్రమంలోనే వైసిపి, జగన్ వైఫల్యాలు, అక్రమాలు, అవినీతిపై ఎవరైతే గట్టిగా పోరాడుతున్నారో వారిని లక్ష్యంగా చేసుకొని అక్రమ అరెస్ట్‌లకు పాల్పడుతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పై అక్రమకేసులు పెట్టి వేదించే ప్రయత్నం చేశారని, అప్పట్లో ఏసిబి అధికారులను ప్రయోగించి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అప్పట్లో హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందని అన్నారు. అలా నాడు వాళ్లు ఎంత ప్రయత్నించినా అనుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో ఇప్పుడు క్రిమినల్ కేసులో ఆయన్ను ఇబ్బంది పెట్టాలని చేస్తున్నారన్నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా హత్యాయత్నం కేసుపెట్టి అరెస్ట్ చేయాలని చూస్తున్నారన్నారు. ధూళిపాళ్లను ఏదోవిధంగా బయటకు రాకుండా చేసి సంగం డెయిరీని హస్తగతం చేసుకోవాలనే మరో కుతంత్రం ఇందులో దాగిఉందని ప్రత్తిపాటి అన్నారు. సిఎం జగన్ సొంత ప్రాంతంలో ఇటీవలే ప్రవీణ్‌రెడ్డి, బిటెక్ రవిలను ఇలానే అక్రమకేసులు పెట్టి అరెస్ట్ చేశారని దుయ్యబట్టారు.

## భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు పూజలు

నందిగామ, నవంబరు 17, ప్రభాతవార్త:మండలంలోని పలు గ్రామాల్లో నాగుల చవితి పర్వదినాన్ని ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి పుణ్యస్నానాలాచరించిన భక్తులు పల్లెలలోని పుట్టల వద్ద బారులు తీరి పసుపు కుంకుమ వేసి ఆవుపాలు పోసి మొక్కుబడులు తీర్చుకున్నారు. నాగేంద్ర స్వామి పుట్ట వద్ద పిల్లలకు చెవులు



కుట్టించుకుని, కంచల మున్నేటి తీరాన అనంత శేష వాసుకి దేవాలయంలో స్వామివారికి ఆవుపాలతో అభిషేకాలు విశేషార్చనలు నిర్వహించారు. దాసాంజనేయ స్వామి ఆలయంలో నాగేంద్ర స్వామి ప్రతిమలకు అర్చక స్వాములు దివి వెంకటరత్నమాచార్యులు, ఆదోక్షజాచార్యులు వేదమంత్రాల నడుమ నాగ ప్రతిమలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ‘న్యూట్రిపుల్ స్టెమ్‌తో కొత్త పిడియాష్యూర్’

విజయవాడ,నవంబర్ 17 ప్రభాతవార్త : పిల్లలు ఎదగటానికి వారి పూర్తి సామర్ధ్యాన్ని చేరుకోటానికి సరైన పోషకాహారం చాలా కీలకం అయినప్పటికి ప్రపంచ వ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు వున్న 149 మిలియన్ల పిల్లలు ఎదుగుదల లోపంతో వున్నారు. వీరిలో మూడోవంతు లేదా 40.6 మిలియన్ల పిల్లలు భారతదేశంలో వున్నారు. అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణ కంపెనీ అయిన అబాట్, పిల్లల ఎదుగుదల, అభివృద్ధికి తోడ్పడేందుకు న్యూట్రీఫుల్ సిస్టమ్ తో కొత్త పిడియాష్యూర్‌ను అవిష్కరించినట్లు ప్రకటించింది, న్యూట్రిఫుల్ సిస్టమ్ అనేది విటమిన్ కె2 విటమిన్ డి విటమిన్ సి, కేసైన్ ఫాస్ఫోపెప్టైడ్స్ వంటి పదార్దాలు ప్రత్యేకమైన కలయిక, ఇది కీలక పోషకాలను గ్రహించటం ద్వారా పిల్లలలో క్యాచ్ అప్ పెరుగుదలకి తోడ్పడుతుందని తెలిపారు.

## ‘గ్రంథాలయాలు విజ్ఞాన భాండారాలు’



ఎ కొండూరు, నవంబరు 17, ప్రభాతవార్త : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఎ కొండూరు శాఖ గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ అధికారి పి.సత్య ప్రసన్న కుమారి నిర్వహించిన ఆటల పోటీలు, డ్రాయింగ్ కాంపిటేషన్‌లలో 40మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కవిసమ్మేళనం నిర్వహించి కవుల గురించి వారి స్వభావాల గురించి తెలియచేశారు. ఆక్రమంలో వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండారాలు అని పేర్కొన్నారు. డ్రాయింగ్ కాంపిటేషన్‌లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 20న గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు రోజు బహుమతులు అంచేయనున్నట్లు స్థానిక ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారని సత్యప్రసన్న కుమారి తెలిపారు.

## క్రీడలకు వర్సిటీ పుట్టినిల్లు: వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు17, ప్రభాతవార్త: వర్సిటీని క్రీడలకు పుట్టినిల్లుగా భావించవచ్చునని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. శుక్రవారం నుంచి ఏపి మొదటి అంతర జిల్లాల సీనియర్ బాల బాలికల బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ప్రారంభానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంరతం ఆయన మాట్లాడుతూ ఏఎన్‌యు క్రీడల నిలయంగా నిలుస్తుందన్నారు. ఇక్కడ జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు, అథ్లెటిక్స్ నిర్వహించుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఎటువంటి పరిస్థితులు వచ్చినా కూడా క్రీడల నిర్వహణకు ఇక్కడ భంగం కలుగదని పేర్కొన్నారు. క్రీడల నిర్వహణలో దేశంలోనే గుర్తింపు పొందిన వర్సిటీగా ఏఎన్‌యు నిలుస్తుందని వివరించారు.వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పి.జాన్సన్, పూర్వపు డైరెక్టర్ ఆచార్య వై.కిషోర్ తదితరులు పాల్లొన్నారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు బి.హరికృష్ణ ప్రసాద్ తొలిరోజు ఫలితాలను వెల్లడించారు. తూర్పు గోదావరి, నెల్లూరు జిల్లాల మధ్య పోటీలో తూర్పు గోధావరి జిల్లా జట్టు 30:27 స్కోరు తేడాతో గెలుపొందింది. కోనసీమ - నంధ్యాల జిల్లాల మధ్య పోటీలో 17:37 స్కోరు మెజారిటీతో నంధ్యాల జట్టు విజయం సాధించింది. విశాఖపట్నం- కర్నూల్ జిల్లా మధ్య పోటీలో విశాఖపట్నం జట్టు 55:21 స్కోరుతో విజయం సాధించింది. అనకాపల్లి, అన్నమయ్య జిల్లాల మధ్య పోటీలో అనకాపల్లి జట్టు 37:27 స్కోరుతో గెలుపొందింది.

## 'ఓటు వేసేటప్పుడు ఆలోచిస్తే ఈ బాధలు ఉండేవి కావు'

చిలకలూరిపేట, నవంబర్17, ప్రభాతవార్త: ఓటేసేటప్పుడే ఎవరికి వేస్తున్నారో వాళ్ల స్థానికంగా ఉండి ప్రజాసమస్యలు, బాధలు పట్టించుకుంటారో లేదో ఆలోచించు కోకపోతే మంత్రి రజిని లాంటి వారితో అవస్థలు పడవలసి ఉంటుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని 29 వార్డులో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని 10



కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలో చేరాయి. వారందరికి ప్రత్తిపాటి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి, స్థానిక మంత్రి విడదల రజిని తీరు నచ్చక, పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతో టిడిపిలో చేరామని వారంతా ప్రత్తిపాటికి తెలిపారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమ ంలో ఆయన మాట్లాడుతూ మంత్రి విడదల రజిని తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిత్యం అందుబాటులో ఉండి పనిచేసే తనకు ఓట్లేయ్యకుండా మొహం కూడా తెలియని ఆమెను గెలిపిస్తే ఇప్పుడు ఎవరికి దొరకడం లేదని, పైగా అన్నింటిలో విచ్చలవిడిగా దోపిడికి పాల్పడుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో అత్యంత ధనవంతులు కావాలనే తమ కోరికగా మంత్రి రజిని, ఆమె కుటుంబసభ్యులు చెప్పుకుంటు న్నారని ఎద్దేవా చేశారు. ఇసుక, మట్టి గ్రానేట్, బియ్యం, కేబుల్ ద్వారా మంత్రి రజిని నెలనెలా కోట్లు దండుకుంటున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. ఏదైనా ప్లానుకు అనుమతులు రావాలంటే ఆమె నుంచి ఫోన్ రావాల్సిన దుస్థితి చిలకలూరిపేటకు దాపురించిందని ప్రత్తిపాటి మండిపడ్డారు. చిలకలూరిపేట మొత్తాన్ని విడదల రజిని కుటుంబమే దోచేసిందని, కోటప్పకొండ, చీరాలకు వెళ్లే రహదార్లలో భూములన్నీ కొట్టేశారని విమర్శించారు. పట్టణంలో ఖాళీగా ఉన్న భూములలో బోర్డులు పెట్టడం, ఉన్నవారినే ఖాళీచేయించడమే పనిగా పెట్టుకున్నారన్నారు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేద్దామని వెళ్లినా తీసుకోవడంలేదని, ఆమెనుంచి ఫోన్ వస్తేనే పోలీసులు స్పందిస్తున్నారని, ఇంత దుర్మార్గపు పరిస్థితులలో చిలకలూరిపేట ఉందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇన్‌చార్జి మద్దిబోయిన శివ, యూనిట్ ఇన్‌చార్జి మద్దుమాల రవి, వార్డు ప్రెసిడెంట్ ఎస్‌కె కరిముల్లా, బూత్ కన్వీనర్ ఎస్‌కె కాలేషా, బూత్ కన్వీనర్ షేక్ కరిముల్లా, నందం చంద్రశేఖర్, సీనియర్ నాయకులు షేక్ మీరావలి, షేక్ మస్తాన్‌వలి, షేక్ రసూల్, షేక్ సాదిక్, ప్రేమ్, షేక్ రబ్బాని, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## 'ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత నిరుత్సాహం'

చిలకలూరిపేట, నవంబర్17, ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత ఉసూరుమంటోందని మాజీమం త్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం నరసరావుపేటలోని నల్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎర్పాటుచేసి ఉద్యోగమేళాను ప్రత్తిపాటి, విజయవాడ ఎంపి కేశినేని నాని, తదితర టిడిపి నాయకులతో కలసి ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళా సదవకాశంను ఆర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే ఇలాంటి చోటుకొచ్చే అవసరం లేకుండానే అందరికీ ఉద్యోగాలు లభించేవని ప్రత్తిపాటి తెలిపారు. జగన్‌రెడ్డి పుణ్యమా అని వాలంటీర్ల ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఉన్నత చదువులు చదువుకున్న యువతకు వారు కోరుకున్న ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఈ ప్రభుత్వంలో లేదన్నారు. యువత కోరుకున్న ఉద్యోగాలు రావాలంటే మళ్లీ చంద్రబాబు సిఎం కావాలని వెల్లడించారు. ఉద్యోగమేళాలతో పనిలేకుండా చంద్రబాబు ఉద్యోగ భద్రత కల్పిస్తారని ప్రత్తిపాటి అన్నారు. ఈ అరాచక ప్రభుత్వంలో ఉద్యోగమేళాలు నిర్వహించాలంటే అనేక ఇబ్బందులకు పెడుతున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. రాష్ట్రానికి వచ్చే కంపెనీలను రాకుండా చేయడం, వారిని భయపెట్టడం, అనేక రకాలుగా పారిశ్రామిక వేత్తలను ఒత్తిళ్లకు గురిచేస్తూ జగన్ యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహ ం వ్యక్తం చేశారు. ఉదో ్యగ మేళాను నిర్వహించిన నల్లపాటి రాముకు ప్రత్తిపాట అభినందనలు తెలిపారు.



## ఏసుబాబుకు పరామర్శ



చిలకలూరిపేట, నవంబర్17, ప్రభాతవార్త: పట్టణంలోని 19వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు ఏసుబాబు ఆరోగ్యనిమిత్తం పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమం త్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఏసుబాబును పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, వార్డు అధ్యక్షులు షేక్ అబ్దుల్‌భాషా పలువురు టిడిపి నాయకులు పాల్గొని పరామర్శించారు.

## కొనసాగుతున్న అన్నక్యాంటీన్ సేవలు


చిలకలూరిపేట, నవంబర్17, ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. అన్నక్యాంటిన్ ద్వారా పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. శు క్రవారం కళామందిర్ సెంటర్‌లో అన్నక్యాంటిన్ ద్వారా 630మందికి భోజనాలు సరఫరా చేశారు. అన్నక్యాంటిన్ వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కువైట్‌సుభాని, అత్తర్‌మీర్సా, కరీమ్, ఉమర్, ఖాజ, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు పాల్గొని తమ సేవలు అందించారు.

## కలెక్టర్‌కు వైకాపా నేతల వినతి



చిలకలూరిపేట, నవంబర్17, ప్రభాతవార్త: ఎండోమెంట్, సర్వీస్ ఇనాం భూములను నిషేధిత జాబితానుండి తొలగించి సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ వైసిసి యువనేత విడదల గోపి ఆధ్వర్యంలో స్థానిక సిఆర్ కాలనీవాసులు శు క్రవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వశక్తితో 50 ఏళ్ల క్రితం కొన్న భూముల్లో ప్రభుత్వం లేఔట్ అనుమతితో అప్పట్లో భవనాలు, నివాసస్థలాలు ఎర్పాటుచేసుకోగా, 2013లో 16-2013 ఆక్ట్ ప్రకారం 1956 నుండి జరిగిన అన్ని రిజిస్ట్రేషన్లు ఏకపక్షంగా 2016లో అప్పటి ప్రభుత్వం రద్దుచేసి నిషేధిత జాబితాలో పెట్టి క్రయవిక్రయాలు నిలుపుదల, బ్యాంక్‌రుణాలు పొందకుండా చేయడతో కాలనీవాసులు మానసిన ఆవేదన చెందుతూన్నరని వారు తెలిపారు. ఈ సమస్య పరిషా ్కరం కొరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు విడదల రజినిని కలవటం జరిగిందన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కారం చేసేవిధంగా చేస్తానని అన్నారని వారు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు




చిలకలూరిపేటటౌన్, నవంబర్17, ప్రభాతవార్త: స్థానిక శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ అభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా నాలుగవ రోజయిన శుక్రవారం చిలకలూరిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అద్యక్షుడు రావికింది మణికుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది, మాజీ ఎజిపి నక్కా కోటేశ్వరమ్మ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో పఠనాసక్తి కలిగించే భాద్యత తల్లిదండ్రులదే అని అన్నారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణంపై, చిత్రలేఖనంపై పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు పోలిశెట్టి నాగేశ్వరరావు, యక్కల దేవేంద్ర రాజేష్, లయన్స్ మహిళా క్లబ్ అధ్యక్షురాలు ఆర్ లీల కీర్తన, ఈదర గోపిచంద్, డాక్టర్ పివి సుబ్బారావు, దార్ల బుజ్జిబాబు, గ్రాంధాలయ ఇన్‌చార్జి అధికారి షేక్ నాగూల్‌మీరావలి తదితర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పేదవాడి ఆకలి తీర్చడమే అన్న క్యాంటీన్ లక్ష్యం : డాక్టర్ కడియాల



నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : పేదవాడి ఆకలి తీర్చుడమే అన్న క్యాంటీన్ లక్ష్యమని టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పల్నాడు బస్టాండ్‌లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి వంద రోజులు పూర్తైన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జనసేన ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ, కడియాల రమేష్, నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ వంద రోజులుగా పేదవర్గాలకు కడుపు నిండా భోజనం పెట్టడం అద్భుతమని తెలిపారు. వారి దీవెనలే తమకు శ్రీరామరక్ష అన్నారు. రోజుకు 500 మందికి పైగా పేదలు భోజనం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## సామాజిక సాధికార బస్సుయాత్రకు ఏర్పాట్లు పూర్తి



నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : సామాజిక సాధికార బస్సు యాత్రకు ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సు యాత్రకు సంబంధించిన ఏర్పాట్ల వివరాలను విలేకర్లకు తెలియజేశారు. స్థానిక ఎస్ఆర్‌కెటి కాలనీ నుండి పల్నాడు బస్టాండ్‌లోని బహిరంగ సభ వేదిక వరకు పాదయాత్ర జరుగుతుందన్నారు. 20వతేదీ సాయంత్రం 3 గంటలకు బస్సు యాత్ర నరసరావుపేటకు చేరుకుంటుందన్నారు. బస్సు యాత్రలో ఎం.పి. విజయసాయిరెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం.పి.లు పాల్గొంటారన్నారు. సుమారు 20 వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రొంపిచర్ల, నరసరావుపేట టౌన్, నరసరావుపేట మండలం నుండి వేల సంఖ్యలో హాజరయ్యే పార్టీ శ్రేణులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. టూ వీలర్స్ మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లోనూ, కారు పార్కింగ్ ఎస్ఎస్ఎన్ కళాశాలలోనూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరికీ భోజన వసతి ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా మహిళలకు, పురుషులకు వేర్వేరుగా భోజన కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పార్టీ నాయకులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సిఎం దృష్టికి ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలు



నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : రాష్ట్ర ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు తెలిపారు. వివరాలను యూనియన్ నాయకులు కృష్టఫర్, నందిగం సుధీర్‌బాబు తెలియజేశారు. రాష్ట్రంలో 20 వేల ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ షాపులు ఉన్నాయన్నారు. వాటి ఓనర్‌షిప్ గురించి వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృషితో తాము సిఎంకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. రెండు వేల కుటుంబాలకు మేలు జరిగే విధానాన్ని ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని, తమకు సానుకూలమైన స్పందన ముఖ్యమంత్రి నుండి వచ్చినట్లు ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తెలియజేశారు.

## బస్సుయాత్రను విజయవంతం చేయాలని ర్యాలీ




నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ వైకాపా ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకుమాను మంగపతిరెడ్డితో పాటు కందుల ఎజ్రా, పంగులూరి విజయ్‌కుమార్, పున్నయ్య, పౌలు, బాబు, ప్రవీణ్‌కుమార్, సురేష్ తదితరులు నాయకత్వం వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో బస్సు యాత్రను అన్ని వర్గాల వారు విజయవంతం చేయాలన్నారు. బలహీన వర్గాల వారికి న్యాయం జరగాలంటే సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఖచ్చితంగా సిఎం వై.ఎస్.జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.


## వచ్చే ఎన్నికల్లో విజయం తథ్యం: తెదేపా నేతలు



నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం వైకాపా ఓటమి తథ్యమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ఆ పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో వారు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో టిడిపి పై దుష్ప్రచారం చేసి ప్రజలలో సానుభూతి పొంది వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. అదే విధంగా విశాఖపట్నం విమానాశ్రమయంలోనూ కోడి కత్తి డ్రామా జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ల్యాండ్, శాండ్, మైనింగ్, వైన్‌లతో కోర్టులు కొల్లకొడుతున్నారని ఆరోపించారు. వైకాపా నాటకాలన్నీ ప్రజలు గమనిసూ ్తనే ఉన్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైకాపాను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా ఇంటింటికి వెళ్ళి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమ వివరాలను ప్రజలకు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు వివరించారు.

## ఎస్ఎస్ఎన్ లో పుస్తక పఠనం - ప్రయోజనాలు

నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : స్థానిక సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు శుక్రవారం జరిగాయి. కళాశాల విద్యార్థినీ



విద్యార్థులకు ఈ సందర్భంగా పుస్తక పఠనం - ప్రయోజనాలు అనే అంశంపై పోటీ నిర్వహించారు. వ్యాసరచన, వకృత్వ పోటీలు జరిగాయి. జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీలను నిర్వహించామని గ్రంథాలయ అధికారి పోతిరెడ్డి రామాంజనేయరెడ్డి తెలియజేశారు. గ్రంథాలయాలు విజ్ఞాన జ్యోతులు అని తెలిపారు. పుస్తక పఠనం నిరంతరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్, అధ్యాపకులు ఎం.అనీల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుక



వినుకొండ, నవంబర్17, ప్రభాతవార్త: స్థానిక తిమ్మాయిపాలెం రోడ్డు వద్ద గల నాగమయ్య పుట్ట వద్ద మహిళలు నాగులచవితి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తును పుట్ట వద్దకు చేరుకొని పుట్టలో పాలు పోశారు. 15వ వార్డు టిడిపి ప్రెసిడెంట్ బత్తుల వెంకటరావు, శివరామకృష్ణ, మాదాల వెంకటసాయి, మారుతి మెడికల్ వారి ఆధ్వర్యంలో నాగులచవితి వేడుకలు కన్నుల పండగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అయోధ్య రాముని అక్షింతల కలశం ఊరేగింపు



వినుకొండ, నవంబర్17, ప్రభాతవార్త: మానవజాతికి ఆదర్శమూర్తి అయిన శ్రీరాముని దేవాలయ నిర్మాణం అయోధ్యలో పురస్కరిం చుకొని అయోధ్య నుంచి బాల రాముని అర్చించిన పవిత్ర అక్షింతలతో కూడిన కలశం వినుకొండ ప్రాంతానికి చేరాయి. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్, హిందుసమాజం ఆధ్వర్యంలో పవిత్ర అక్షింతలతో కూడిన కలశం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. రంగనాయక దేవస్థానం నుంచి మెయిన్ బజారు, బోసుబొమ్మసెంటర్, కోదండరామాలయం, శివయ్య స్థూపం మీదుగా కొత్తపేట, శ్రీపట్టాభిరామాలయం చేర్చడం జరిగింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్, సభ్యులు, హిందుబంధుగణం తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల వారోత్సవాల్లో చిత్రలేఖనం పోటీలు

ఈపూరు, నవంబర్17, ప్రభాతవార్త: గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా మండలంలోని ముప్పాళ్ళ శాఖ గ్రంథాలయం నందు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పిహెచ్ స్కూల్ హెచ్ఎం వి. సాంబనాయక్, నాయక్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవడం వల్ల విజ్ఞానం ఆర్జించవచన్నారు. మంచి పుస్తకానికి మించిన స్నేహితుడు మరెవ్వరూ లేరన్నారు. గొప్ప గొప్ప వ్యక్తులు పుస్తక పఠనం వల్లే తీర్చిదిద్దబడ్డారని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి నాగలక్ష్మి, పిఈటి మాస్టర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## 'బిఎల్‌వోలు అప్రమత్తంగా వ్యవహరించాలి'



యడ్లపాడు, నవంబర్ 17, ప్రభాతవార్త : ఎన్నికల విధులలో ప్రధాన పాత్ర పోషించేవారు బిఎల్‌వోలని, ఎప్పటికప్పుడు అప్రమత ్తతతో ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన పత్రాలు తమవెంట ఉంచుకోవాలని నియోజక వర్గ ఎన్నికలధికారి వసంతబాబు సూచించారు. యడ్లపాడు గ్రామ సచివాలయం ఒకటిలో శుక్రవారం మండల స్థాయిలోని అన్ని గ్రామాలకు చెందిన బిఎల్‌ఒలతో అయన సమావేశం అయ్యి పలు సూచనలు చేశారు. బిఎల్‌ఒలు చేయవల్సిన జీరో డోర్ నెంబరు, పది కంటే ఎక్కువ ఓటర్లు ఒకే డోర్‌లో ఉన్న ఓట్లు, జంక్ క్యారెక్టర్‌లు ఉన్న డోర్ నెంబర్లు, డెత్‌లు వెంటనే పెండింగ్ క్లియర్ చేయాలని, రోల్ అబ్జర్వర్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చే అవకాశాలు ఉన్నందున, ప్రతి బిఎల్‌వో సంబంధిత పత్రాలను ఎల్లప్పుడు తన వెంట అందుబాటులో ఉంచుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ప్రధమ బాధ్యతగా విధులు నిర్వహించాలని, ఫోటో సిమిల్ ఎంట్రీలు, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎ ంట్రీలు త్వరగా విచారించి కార్యాలయానికి నివేదికలు ఇవ్వాలని, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిచేయలవసినదిగా అదేశించారు.

### 'పుస్తక పఠనంతో మేధస్సు'



యడ్లపాడు, నవంబర్ 17, ప్రభాతవార్త : చిన్ననాటి నుండి ప్రతి చిన్నారి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, దాని ద్వారా కొత్త విషయాలతోపాటు అలోచనా శక్తి మేధస్సు పెంపొందించుకోవచ్చునని మండల సీనియర్ పాత్రికేయుడు మానుకొండ రామారావు పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని శాఖా గ్రంధాలయ 56వ వారోత్స వాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగాపాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారిణి సిహెచ్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బికెల్లో అకస్మిక తనిఖీ



యడ్లపాడు, నవంబర్ 17, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని సచివాలయం ఒకటి నందుగల అర్‌బికెను కమీషనరేట్ సభ్యుల బృంధం శుక్రవారం అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో కమీషనరేట్‌కు సంబంధించిన డిడిఎ మరియు సిఎన్‌డిఎ జి వెంకటేశ్వర్లు, ఎడిఎ మరియు సిఎన్‌డిఎ రాజన్, ఏవో, సిఎన్‌డిఎ జి సురేష్‌రెడ్డి, ఎడిఎ మరియు డిఎఒ సిహెచ్ రవికుమార్, స్థానిక ఏవో సిహెచ్ సరిత అర్‌బికెలో ఉన్న ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల లభ్యత వివరాలను తనిఖీచేశారు. తదుపరి డిబిటి నందు రైతులు వివరాలు మరియు ఎరువుల అమ్మకాల నగదు వివరాలు తెల్సుకున్నారు. రైతులకు సకాలంలో అందజేయవలెనని అధికారులను అదేశించారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు..



యడ్లపాడు, నవంబర్ 17, ప్రభాతవార్త : నాగుల చవితి సందర్భంగా మండలంలోని పలు అలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. పుట్టల వద్ద మహిళలు పాలుపోయడానికి బారులుతీరారు. కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితికి విశిష్టత మరియు కార్తీక మాసం తొలిశుక్రవారం కావటంతో భక్తులు దేవాలయాలలో కిటకిటలాడారు. నాగుల చవితి సందర్భంగా శివాలయాలలో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక మాసం అత్యంత మహిమాన్వితమైనదని, అష్టాదశ పురాణాలలో స్కంద, పద్మ పురాణాలు వెల్లడిస్తున్నాయి. అంతటి విశిష్టత కలిగిన కార్తీకమాసంలో పూజలు చేస్తే మంచి ప్రతిఫలం వస్తుందని భక్తుల విశ్వాసం. అందు వలనే నాగుల చవితి నాడు శైవక్షేత్రాలన్నీ శివనామస్మరణతో మార్మోగుతున్నాయి.

## 'జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి'

మాచర్ల, నవంబర్ 17 ప్రభాతవార్తః పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో డిసెంబరు 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి శారద అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రాజీపడదగిన సివిల్, క్రిమినల్, భరణం, గృహహింస, బ్యాంక్ లిటిగేషన్ వంటి కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీ పడదగిన వారు ముందుగా మండల న్యాయ సేవా కమిటి సభ్యులకు గానీ, పోలీస్‌స్టేషన్లో గానీ సమాచారం అందించాలన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## భిక్షాటనతో భాజపా నేతల నిరసన



మాచర్ల, నవంబర్ 17 ప్రభాతవార్తః బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు దేవానంద్ పిలుపుమేరకు బీజేపీ నేతలు శుక్రవారం పట్టణంలో బిక్షాటన చేశారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ పథకాలను నిర్లక్ష్యం చేస్తోందంటూ వారు ఈ నిరసన కార్యక్రమం జరిపారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో దళితులను న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం పట్టణంలోని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కన్వీనర్ నాసరయ్య, క్రాంతికుమార్, వెలిదండి శ్రీనివాసరావు, వరప్రసాద్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## నేడు తెదేపా-జనసేన సమన్వయ సమావేశం

మాచర్ల, నవంబర్ 17 ప్రభాతవార్తః పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించే టీడీపీ, జనసేన సమన్వయ సమావేశానికి తరలిరావాలని ఆయా పార్టీల నేతలు పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు ఈ సమావేశం జరుగుతుందన్నారు. టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరవుతారన్నారు. క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జిలు, పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## 'కైలాస గిరి భక్త సేవా సమితి సేవలు స్ఫూర్తిదాయకం'

తెనాలి, నవంబర్ 17, ప్రభాత వార్త : దైవం మానుష రూపేణ అన్న ఆర్యోక్తికి అద్దం పడుతూ సమాజంలో అన్నదాన సేవలకు విశేష ప్రాధాన్యతను కల్పిస్తున్న కైలాస గిరి భక్త సేవా సమితి నిర్వహించే సేవలు స్ఫూర్తిదాయకమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు యక్కల రామమోహన్‌రావు అన్నారు. స్థానిక మారీసుపేట అలంకార్ థియేటర్ ఎదుట గల కైలాస గిరి భక్త సేవా సమితి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రామమోహన్‌రావు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిత్యం ఒక క్రమ పద్ధతిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్న కైలాసగిరి భక్త సేవా సమితి వ్యవస్థాపకులు శ్రీఖాకొలను లక్ష్మీనారాయణ గుప్తా అభినందనీయులని రామమోహన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా అన్నార్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమ నిర్వాహకులు లక్ష్మీనారాయణ గుప్త మాట్లాడుతూ అన్నప్రసాద విరతణ సేవకు తోడ్పాటునందిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. నిరంతరంగా అన్నదాన సేవలను కొనసాగించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని కైలాసగిరి క్షేత్రంలో లభించిన ప్రేరణతో ఈ కార్యక్రమాన్ని కరోనాకు ముందు నుండి కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు, వేదవతి, పసుపులేటి వెంకట కృష్ణ, సిద్దార్థ, అరుణ,రెడ్డి చర్ల శ్రీనివాసరాజు, గోపు కృష్ణమూర్తి, సూర్యస్వామి, ఎ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాలకు అండగా సిఎం జగన్ : ఎంపి మోపిదేవి

తెనాలి, నవంబర్ 17, ప్రభాత వార్త : సమాజంలో అణగారి వర్గాలకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయని, అదే విధంగా రాజకీయంగా కూడా సామాజిక సాధికారతకు పెద్ద పీఠవేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణరావు అన్నారు. స్థానిక కొత్తపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఎంపిపి ధర్మరాజుల చెన్నకేశవులు పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభ శుక్రవారం వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోపిదేవి వెంకట రమణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ వర్గాలకు జగన్మోహనరెడ్డి పాలనలో అన్ని విధాలుగా ప్రయోజనాలు చేకూరుతున్నాయని ఇది హర్షించ దగ్గ విషయమన్నారు. మరో అతిథి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సాధికారతకు అద్దం పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సేవలను మున్ముందు రోజుల్లో కూడా కొనసాగించుకునేందుకు వీలుగా మరోసారి ముఖ్యమంత్రిగా నిలబెట్టుకునేందుకు అన్ని సామాజిక వర్గాలు సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో రాజకీయంగా ఎంతో అనుభవం గడించిన నాయకులు మోపిదేవి వెంకట రమణ, డొక్కా మాణిక్యవరప్రసాద్‌లను వారి అనుభవాలు ఆలోచనలు రాజకీయాల్లో రాణించేందుకు అవసరం అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోసంక్షేమం దిశగా ఇప్పటి వరకు రూ.18వందల కోట్లు పంపిణీ చేసినట్లు ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే సాధ్యమని అన్నారు. రాజ్యాధికారాన్ని పంచిన జగనన్నకు ప్రతిచోట ప్రజలు జైజైలు పలుకుతున్నారని అదే ఉత్సాహంతో ముందుకు వెళ్ళాల్సిన ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర రజక సంఘం నాయకులు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ బిసి కమ్యూనిటీలో రజక సామాజిక వర్గం అత్యదిక జనాభా గల సామాజిక వర్గంగా గుర్తింపు ఉందని రజక సామాజిక వర్గానికి లభిస్తున్న అవకాశం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎంపిపిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ధర్మరాజుల చెన్నకేశవులు మాట్లాడుతూ తనకు లభించిన పదవి ద్వారా మండలంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్ళడంలో తన వంతుగా కృషి చేస్తానన్నారు. అందరి బాగస్వామ్యంతో మండలాభివృద్దిలో మెరుగైన సేవలను అందించేందుకు పాటుపడతామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, 1వ వార్డు కౌన్సిలర్ గడ్డేటి సురేంద్ర, వైకుంఠపురం ట్రస్టు బోర్డు ఛైర్మన్ కుంభం సాయిబాబు, టి.అంజిబాబు, రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్లు, పలువురు రజక సామాజిక వర్గ నాయకులు పాల్గొన్నారు.




## 'భవిష్యత్‌కు భరోసా' జనసేన-టిడిపి ఉమ్మడి అజెండా: ఆలపాటి

తెనాలి, నవంబర్ 17, ప్రభాత వార్త : రాష్ట్రంలో ఏ సామాజిక వర్గానికి జగన్‌రెడ్డి పాలనలో ఎటువంటి ప్రయోజనం చేకూరకపోగా అనేక సమస్యలను భరిస్తూ ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఈ ప్రభుత్వం తీరు పట్ల విసుగుచెందిన ప్రజలకు జనసేన, టిడిపి ఉమ్మడి నాయకత్వంలో రాబోయే రోజుల్లో భవిష్యత్‌కు భరోసాగా ఉమ్మడి అజెండాను ముందుకు తీసుకువెళుతున్నామని నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారు. మండలంలోని గుడివాడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం భవిష్యత్‌కు గ్యారెంటీ ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా ఇరుపార్టీల నాయకులు ప్రజాక్షేత్రానికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ భవిష్యత్తుకు మంచి మార్గాన్ని ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా రాష్ట్ర భవిష్యత్తు కోసమే తెలుగుదేశం జనసేన పార్టీలు ఉమ్మడి అజెండాతో ముందుకు వచ్చాయని ప్రజలకు వివరించారు. ఓటర్ల జాబితా పరిశీలనలో చోటు చేసుకుంటున్న లోపాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు ఓటర్ల జాబితాలో సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఆ దిశగా జనసేన, టిడిపి కార్యకర్తలు ఇంటింటి సర్వే కొనసాగిస్తున్న తీరును ప్రజలు గమనించాలని సహకరించాలని కోరారు. ఇదిలా ఉండగా జనసేన, టిడిపి అభ్యర్థులుగా ప్రచారంలో ఉన్న నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ క్షేత్రస్థాయిలో సమిష్టిగా ముందుకు వెళుతున్న తీరు పట్ల ఇరు పార్టీల కార్యకర్తలు ఉత్సాహంగా వెంట వచ్చారు. ఈ ఇరు పార్టీల ముఖ్య నాయకులు,మండల పార్టీ నాయకులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



## 'ఓటర్ల జాబితాను సవరించండి' : మాజీ మంత్రి ఆలపాటి

తెనాలి, నవంబర్ 17, ప్రభాత వార్త : తెనాలి నియోజకవర్గంలో లోప భూయిష్టంగా ఉన్న ఓటర్ల జాబితాను సవరించాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆందోళన చేపట్టి అనంతరం సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో ఏ విధమైన తప్పిదాలు ఉన్నాయో వివరించారు. ఒకే డోర్ నెంబర్‌పై 10కంటే ఎక్కువ ఓట్లను సవరించాలని, జీరో డోర్ నెంబర్ ఓటర్లను, దొంగ ఓట్లను, డబుల్ ఎంట్రీ ఓట్లు, మరణాలు, ఓటరు జాబితాలో ఉన్న లోటుపాట్లను ఆలపాటి సబ్ కలెక్టర్‌కు వివరించారు. అదే సందర్భంలో ఒకే ఇంట్లో ఉన్న ఓటర్లను ఒకే బూత్‌లో కాకుండా వేరే బూత్‌లో ప్రాంతాల్లోకి బదిలీ చేయడాన్ని కూడా ఆలపాటి ఆక్షేపించారు. తెనాలి పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, రావి తేజ, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, ఈదర శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దేసు యుగంధర్, కొనుపనేటి త్రిమూర్తి, పార్టీ నాయకులు మంగమూరి హరిబాబు, మల్లవరపు విజయ్, కొవివరం గిరి, పోలుదాసు ప్రణీత్, గుమ్మడి ప్రసాద్, మొహిద్దీన్, కొసరాజు బాలాజీ పాల్గొన్నారు.



## బడిఈడు పిల్లలు విధిగా పాఠశాలకు రావాలి: ఎంఈఓ2

తెనాలి, నవంబర్ 17, ప్రభాత వార్త : బడియీడు పిల్లలు ఏ కారణం వల్ల కూడా విద్యను విస్మరించకూడదని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు విధిగా పిల్లలు స్కూలుకు హాజరు అవ్వాలని విద్యాశాఖ ఎంఈవో వి.జయంత్‌బాబు అన్నారు. పట్టణంలోని 23వ వార్డు ఎస్సీ కాలనీలో 1వ సచివాలయం పరిధిలో పలువురు విద్యార్థుల ఇళ్లకు విద్యాశాఖ అధికారులు సంబంధిత సిబ్బంది వెళ్లి బడికి గైరు హాజరవుతున్న పిల్లల వివరాలను తెలుసుకుంటూ అందుకు గల కారణాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా బడికి గైరు హాజరవుతున్న పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతి పిల్లవాడిని విధిగా బడికి పంపించాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత చదువులు చదివించేలా పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా పలు కారణాలతో చదువు మధ్యలో ఆపేసిన నలుగురు విద్యార్థిని, విద్యార్థులకు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ గురించి అవగాహన కల్పించారు. సచివాలయం ద్వారా దరఖాస్తులు పూర్తి చేయించాలని ఎడ్యుకేషన్ సెక్రటరీ నాగేంద్రకు ఎంఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది, సిఆర్‌పి శ్రీదేవి, సచివాలయ అడ్మిన్, వాలంటీర్లు పాల్గొన్నారు.



## కార్తీక మాసం సందర్భంగా తీరంలో పటిష్ట చర్యలు : కలెక్టర్

బాపట్ల,నవంబర్17,ప్రభాతవార్త : కార్తీక మాసం సందర్భంగా సముద్రతీరంలో స్నానాలు అచరించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో శుక్రవారం రెవిన్యూ,పోలీస్,పంచాయితీ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీకమాసంలో బాపట్ల సూర్యలంక , చీరాల ఒడరేవు,రామాపురం బీచ్‌లో సముద్రసాన్నానాలు అచరించడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అదికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం,కార్తీక పౌర్ణమీ రోజుల్లో లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న ఒదున పటిష్టమైన బందోభస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.కార్తీ మాసం నేపద్యంలో తీరం వద్ద పారిశుద్య కార్యక్రమాలు చెపట్టాలని మున్సిపల్,పంచాయితి అధికారులను అదేశించారు. భక్తులకు స్నానాలు చేయడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను అదేశించారు.తీరానికి వచ్చే భక్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్యశిభిరాలను ఏర్పాటు చేయాలని వైద్య అరోగ్యశాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కోనా రఘుపతి,జిల్లా ఎస్పీ వ కుల్,జిందాల్,డిపివో దాసరి రాంబాబు,వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధకశాఖ జెడి హానుమంతరావు,మత్స్య శాఖ జెడి సురేష్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## 'దళితులను మోసం చేసిన వైకాపా'

పిట్టలవానిపాలెం,నవంబర్17,ప్రభాతవార్త : దళితులను మోసం చేసిన పార్టీ వైసిపి పార్టీ అని బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.మండల పరిదిలోని మండేవారిపాలెం గ్రామంలో మీ మాటే నా బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ఎంతో ఉపయోగపడే 28 పథకాలను వైసిపి పార్టీ రద్దు చేసిందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ధళితులు గృహాలు నిర్మించుకుంటామంటే రూ.2లక్షలు ఇచ్చేవారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో దళితులకు కరెంట్ ఉచితంగా ఉండేదన్నారు. వైసిపిఅధికారంలోకి వచ్చిన నాటి నుంచి కరెంటు చార్జీలు విపరితంగా పెంచడంతో పేదవారికి పెనుబారంగా మారిందన్నారు. రానున్న ఏన్నికల్లో దళితులందరూ ఏకమై టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం టిడిపి విధివిధానాలు నచ్చి మండేవారిపాలెంకు చెందిన 30 మంది వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్ధ పుచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా గెలుపుతోనే ప్రజల భవిష్యత్‌కు గ్యారంటీ:వేగేశన

బాపట్లరూరల్,నవంబర్17,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ గెలుపే ప్రజల భవిష్యత్‌కు నాంధీ పలుకుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పట్టణంలోన 5వ వార్డులో టిడిపి నాయకులతో కలిసి శుక్రవారం మీ మాటే నాబాట ,భవిష్యత్‌కు గ్యారంటి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే రైతులకు ,మహిళలకు ఇచ్చిన మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు పెద్ద పీఠ వేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. మహిళకు ఆర్దిక అభివృద్ధికి అనేక సంక్షేమ పదకాలు అందించటమే కాకుండా డ్వాక్రా రుణాలు అమలు చేస్తామన్నారు. అదే విధంగా పట్టణాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి చేసి సుందరంగా తీర్చే బాద్యత టిడిపిదే నన్నారు. అందువలన రానున్న ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు చమర గీతం పాడి టిడిపి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,నాయకులు తానికొండ దయాబాబు,ఫరీద్ మస్తాన్,నక్కల సీతారామయ్య,ముక్కామల సాంబశివరావు,మారం శ్రీనివాసరావు, తాతా చిన్నబాబు,యెలవల వెంకటేశ్వర్లు,బావన్నారాయణ గోవింద్,పల్లం జీవన్,చెన్నుపాటి కిషోర్,పరిశా రమేష్‌గౌడ్,సరోజిని ,హైమావతి,రాణి, మహాలక్ష్మి,నాగూర్‌బీ, శ్రీదేవి,బిందు ,మస్తాన్‌బీ,మరియమ్మ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



## 'రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు'

బాపట్ల,నవంబర్17,ప్రభాతవార్త : జిల్లాలోని రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకొవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కోనుగోలు చేయడానికి ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంబించడనకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో డిసెంబర్ మొదటి వారంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారబించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. జిల్లాలో మై క్రో ఇరిగేషన్‌ను ఉపయోగించుకోవాలన్నారు. తోటవారిపాలెం ఎత్తిపోతల పధకం కింద అయకట్టు రైతులకు సాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సమావేశంలో శాసన సభ్యులు కోనా రఘుపతి ,జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు దశరధమహారాజు,వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్,పశుసం వర్ధక శాఖజెడి హానుమంతరావు,మత్స్య శాఖ జెడి సురేష్,ఉద్యానవన శాఖ జెడి జెనమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

బాపట్ల,నవంబర్17,ప్రభాతవార్త : జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అదికారులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై డ్రైవర్‌లకు రెస్ట్ ఏరియాలను ఏర్పాటు చేయాలన్నారు. బాపట్ల ఓంగోలు రహదారిపై ప్రమాదాలు జరగకుండా పోలీస్,రవాణాశాఖ అదికారులు పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి ఎ.చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ ప్రసన్నలక్ష్మి,అంకమ్మరావు,రామకృష్ణారెడ్డి,తదితరులు పాల్గోన్నారు.



## యర్రబాలెంలో 35బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

మంగళగిరి,నవంబర్ 17,ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధి యర్రబాలెంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళగిరి రూరల్ పోలీసులు పట్టుకున్నారు.మంగళగిరి రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల మేరకు తాడేపల్లి ఎన్టీఆర్ కరకట్టకు చెందిన చిట్టిపోతుల జోజిబాబు కార్పొరేషన్ పరిధి యర్రబాలెంలో ఇంటింటా తిరిగి 35బస్తాల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేశాడు.అనంతరం ఆ బియ్యాన్ని ఆటోలో రేపల్లెకు తరలించేందుకు సిద్ధమయ్యాడు .పక్కా సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు గురువారం రాత్రి మెరుపుదాడి నిర్వహించి రేషన్ బియ్యం తరలిస్తున్న జోజిబాబును అదుపులోనికి తీసుకున్నారు.ఆటోను సీజ్‌చేసి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఓ రైస్ మిల్లు వ్యాపారి గుట్టుచప్పుడు కాకుండా ఎర్రబాలెంలో ఓ రహస్య ప్రదేశంలో భారీగా రేషన్ బియ్యాన్ని సేకరించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది.ఈ వాదనకు బలం చేకూర్చేలా ఇప్పటికే పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నారు.సదరు మిల్లు వ్యాపారికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో కేసుల్లో ఇరుక్కున్నప్పటికీ రేషన్ అక్రమ వ్యాపారాన్ని యధావిధిగా కొనసాగిస్తున్నట్లు స్థానికంగా చర్చనీయాంశమైంది.



### మండలస్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నాగరాజు



మంగళగిరి,నవంబర్ 17,ప్రభాతవార్త : మండలస్థాయి సివిల్ సప్లయ్ విజిలెన్స్ కమిటీ సభ్యులను నియమిస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి ఉత్తర్వులు జారీచేశారు.మండలస్థాయి విజిలెన్స్ కమిటీకి తహసీల్దార్ జివి రామ్‌ప్రసాద్ ఛైర్మన్‌గా, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ దుర్గారావు కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు.కమిటీ సభ్యులుగా 17మందిని నియమించగా అందులో ప్రింట్ మీడియా తరుపున సీనియర్ జర్నలిస్టు,ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ ఇన్‌చార్జీ నాగరాజు నాయుడు కు అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారమొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు (ఎండియూ) ఆపరేటర్లు,రేషన్ డీలర్లు సమన్వయంతో పనిచేసిఇంటింటా రేషన్ సరుకులు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు,గర్భిణీలకు,బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించేలా కృషి చేస్తానని తెలిపారు.

## 'అధికారం కోసం వైకాపా కుట్రలు, కుతంత్రాలు'

దుర్గి, నవంబర్ 17, ప్రభాతవార్త : కుట్రలు, కుతంత్రాలు, దోపిడి చేసిన ధనంతో వైసిపిపార్టీ తిరిగి అధికారంలోకి రావాలని చూస్తుందని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మరెడ్డి అన్నారు. శుక్రవారం దుర్గి సత్యసాయి కళ్యాణ మండపంలో టిడిపి, జనసేన పార్టీలు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దుర్మార్గపు పాలన నడుస్తుందని, ముఖ్య నాయకులపై అక్రమ కేసులు పెట్టి సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాక్షసానందం పొందుతున్నారన్నారు. పల్నాడు ప్రాంతలో త్రాగునీరు లేకపోయినా మద్యం మాత్రం ఏరులై పారుతుందన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సోదరుడు కనుసన్నలోనే మద్యం



మాఫియా నడుస్తుందన్నారు. పేదవాడిని దోపిడి చేస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని, కరెంట్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశనంటుకుంటున్నాయని, దీనికితోడు ఇంటిపన్ను, రిజిస్ట్రేషన్ చార్జీలుకూడా పెంచిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ అప్పులు రూ.10లక్షల కోట్లకు చేరిందన్నారు. జాబ్‌క్యాలెండర్ అంటే వాలంటీర్ వ్యవస్థేనన్నారు. రైతులను మోసం చేస్తూ సున్న వడ్డీకి సున్నా చుట్టారని మీ బిడ్డనంటూ పేదలను దోపిడి చేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదని పేటసన్నిగండ్ల, ధర్మవరం, జెర్రివాగు, ఎత్తిపోతల పథకాలు నిలిచిపోగా ఎన్నికల సమయం ఆసన్నమవుతుందని వరికపూడిసెల, బుగ్గవాగు త్రాగునీటి పథకాలను వెలుగులోకి తెచ్చారన్నారు. నాలుగున్నర ఏళ్లు గుర్తుకు రాని నిలిచిపోయిన పథకాలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయన్నారు. కల్తీమద్యం, గంజాయి గ్రామ గ్రామాలలో రాజ్యం మేలుతుందని, అధికారం కోసం ప్రజల జీవితాలను పణంగా పెట్టారన్నారు. టిడిపి, జనసేన పార్టీలు కలసి పనిచేసి వైకాపాను తరిమికొడదామన్నారు. జనసేనపార్టీ సమన్వయ కర్త రామాంజనేయులు, పులిహరిలు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ ఆదేశాలను తూచతప్పక పాటించి టిడిపిని సమన్వయంతో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి కృషి చేస్తామన్నారు. కులాల మద్య చిచ్చులు పెట్టేలా వైసిపి పార్టీ వ్యవహరిస్తుందని, ఎవరూ ఆ ఉచ్చులో పడవదన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకలదాసు, దుగ్గెంపూజి జానకిరామయ్య, సూరె వెంకటేశ్వర్లు, సింగు నాగేశ్వరావు, లింగా రమేష్, ఆకుల చిన్నచెన్నయ్య, శెట్టిపల్లి బుగ్గమల్లయ్య, దొండపాటి చెన్నయ్య, కాసుల లక్ష్మీనారాయణ, కె.అయ్యప్ప, వజ్రానాయక్, భాదన్‌భాయి, మునుగోటి రామలక్ష్మయ్య, చిరుమామిళ్ళ రామారావు, ఓర్సు కోటేశ్వరరావు, ఉన్నం నరసింహం, జనసేన నాయకులు తోటకూర శ్రీనివాసరావు, నక్షత్రపు ప్రసాద్, గుండెబోయిన సాంబశివరావు, కొప్పుల వెంకటరమణ, షేక్ మల్లి, గడ్డం మల్లయ్య, కృష్ణబాబు, మొగిలి పుల్లారావు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కలిసి పనిచేద్దాం.. వైకాపాను తరిమికొడదాం: బ్రహ్మారెడ్డి

కారంపూడి, నవంబరు 17 ప్రభాతవార్త: కలిసి పనిచేద్దాం... రాష్ట్రంలో వైసీపీ పార్టీని తరిమికొట్టేందుకు సార్వత్రిక ఎన్నికలే ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం కారంపూడిలోని ఆంజనేయ ఫంక్షన్ హాలులో తెలుగుదేశం, జనసేన పార్టీ నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాలని, అరాచక పాలనను తరమికొట్టాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఇరుపార్టీలు కలిసి పోటీ చేసి వ్యతిరేక ఓటు చీలకుండా నియంత జగన్‌రెడ్డిని సాగనంపాలని రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల ఉద్దేశమని ఆయన తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పోటీ చేసి వైసీపీని రాష్ట్రంలో లేకుండా చేయాలని ఆయన తెలిపారు. రాక్షస పాలన పోయి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఇరుపార్టీల లక్ష్యమని అన్నారు. ఓట్ల చేర్పులు, మార్పులపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నేతలు పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, గోళ్ల సురేష్‌యాదవ్, బాణావత్ బాలునాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, గోరంట్ల నాగేశ్వరరావు, జనసేన పార్టీ నేతలు బూసా రామాంజనేయులు, పులి హరి, కేసానుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## తారురోడ్డుకు 'శ్రీచక్ర' మరమ్మతులు

కారంపూడి, నవంబరు 17 ప్రభాతవార్త: కారంపూడి సమీపంలోని శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీ సమీపంలో తారురోడ్డు గుంతల మయంగా మారడంతో శ్రీచక్ర సిమెంటు యాజమాన్యం గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో యాజమాన్యం ఫ్యాక్టరీ సిబ్బందితో గుంతలు పూడ్చారు. రాత్రుల సమయంలో వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని గ్రహించి మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు సైదిరెడ్డి, సీఎస్‌ఓ లింగమూర్తి, ఫ్యాక్టరీ వలంటీర్ బత్తుల వెంకటేష్ పాల్గొన్నారు.




## గ్రంథాలయంలో వక్తృత్వ పోటీలు

దుర్గి, నవంబర్ 17, ప్రభాతవార్త : గ్రంథాలయ 56వ జాతీయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం దుర్గిశాఖ గ్రంథాలయంలో వృక్తృత్వ పోటీలు జరిగాయి. గ్రంథాలయ అధికారి పులిబండ్ల వేణుగోపి ఆధ్వర్యంలో జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు జరిగాయి. జూనియర్ విభాగంలో సమాజంపై సాంకేతిక ప్రభావం అంశంపై జరిగిన పోటీలలో సెక్రెడ్ హార్ట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శ్రీలత, యస్.మోక్ష ప్రథమ, ద్వితీయ స్థానాలను దక్కించుకున్నారు. శ్రీహర్ష పబ్లిక్ స్కూల్ విద్యార్థిని కె.సరస్వతి తృతీయ స్థానంలో నిలిచారు. సీనియర్స్ విభాగంలో మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్ర ప్రభావాలు అంశంపై జరిగిన పోటీలలో సెక్రెడ్ హార్ట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి వి.అమృత లావణ్య ప్రథమ బహుమతిని, శ్రీహర్ష పబ్లిక్ స్కూల్ విద్యార్థిని డి.శివనందిని ద్వితీయ బహుమతి, దుర్గి జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థి బి.చంద్రశేఖర్‌రెడ్డి తృతీయ బహుమతులను సాధించారు. గ్రంథాలయ భవన మరమ్మత్తులకు సహాయ, సహకారాలందించిన టాటా పార్థసారధిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ పోటీలకు షేక్.అబ్బాస్, పి,లక్ష్మీనారాయణలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. శనివారం క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి వేణుగోపి, యం.మెర్సిలు తెలిపారు.




## ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త : స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ నందు నిమోనియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చిన్నపిల్లలు నిమోనియా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లల వార్డులో, ప్రసూతి విభాగాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి గీతాంజలి, హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ పాల్గొన్నారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ చిన్నపిల్లల్లో నిమోనియా లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని, అలా చేయడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గీతాంజలి, హాస్పటల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఆర్ఎంఓ శోభారాణి, పిపి యూనిట్ వైద్యాధికారి నాగపద్మజ, డాక్టర్ అనూష, గైనకాలజిస్ట్ సుజాత, పిల్లల డాక్టర్ ప్రేమ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, హెడ్‌నర్సు వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణం సాధించిన చిన్నారికి అభినందన

సత్తెనపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన ప్రముఖ గోల్డ్ వ్యాపారవేత్త, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ దేవతి సుబ్బారావు మనవడు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వహించిన అప్టిట్యూడ్ టెస్ట్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. చిన్నారికి ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం తరపున శుక్రవారం అభినందనలు తెలియజేశారు. ఆత్మకూరి వెంకట హరేరామ చెంచయ్య, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# మహేష్ ఫ్యామిలీ ఎంజాయ్ మూమెంట్స్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన సన్నిహితులతో సరదాగా పార్టీలను ఆస్వాదిస్తారనే విషయం తలిసిందే.. ఇటీవల జరిగిన వేడుక కూడ ఇందుకు నిదర్శనంగా నిలిచింది. జేవియర్ అగస్టీన్ పుట్టినరోజు వేడుకల్లో మహేష్ తనస్నేహితులతో ఎంతోవిలువైన సమయాన్ని గడిపారు..





మహేష్‌ఆయన భార్య నమ్రత కూడ పాల్గొన్నారు.. గత రాత్రి వారు తమ సన్నిహితులతో సరదాగా ఎంజాయ్ చేశారు.. పుట్టిన రోజు బాలుడు జేవియర్‌తో విష్కపటమైన క్షణాన్ని సంగ్రహిస్త, సమావేశం చిత్రాలను పంచుకోవటానికి మహేష్ భార్య నమ్రత శిరోద్కర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఫన్ ఈవెనింగ్ అంటూ క్యాప్షన్ కూడ పెట్టారు. నగేష్‌కుమార్, షాలిని భూపాల్,నబీనా అగస్టీన్, నీలిమ దివి, దివ్యరెడ్డి ఇతర స్నేహతులు పాల్గొన్నారు.

# పొలిటీషియన్ గెటప్‌లో అనీల్ రావిపూడి



టాలెంటెడ్ డైరెక్టర్ అనీల్ రావిపూడి కు సంబంధించి వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. అనుకోని విధంగా అనీల్ రావిపూడి తీసుకున్న ఈ నిర్ణయం ఆయన అభిమా నులను, సినీప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.. వీడియో చాలా గ్రాండ్‌గా ఉంది. కెమెరా వంక చూసూ ఆయన చాలా గంభీరంగా మాట్లాడు తున్నారు. మేకింగ్‌కు సం బంధించిన సలహాలు ఇస్తున్నారు. ఈ వీడియోలో ఆయన ఓ రాజకీయ పార్టీ గురించి ప్రస్తా వించారు.. ఇది అందరి లోనూ గందగోళాన్ని సృష్టిస్తూనే నెట్టింట చాలా వేగంగా వైరల్‌అవు తోంది. తెలుగు ఓటిటి ఆహాతో అనీల్ పొలిటికల్ మూవీని చేస్తున్నారా? లేక ఆహా నిర్మాణంలో ఆయన నటించ బోతున్నారా?అంటూ ఈ వీడియో స్ప్రెడ్ అవుతోంది.

# 'యానిమల్' ట్రైలర్




బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణబీర్ కపూర్ , రష్మిక మందన్న జంటగా నటించిన లేటెస్ట్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'యానిమల్'..యువ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీపై అన్నిభాషల ఆడియెన్స్‌లోమంచి అంచనాలు న్నాయి.. కాగా ఈపాన్ ఇండియన్ మూవీని భద్రకాళి పిక్చర్స్, టి. సిరీస్ ఫిలిమ్స్, సినీఫన్ స్టూడియోస్ బ్యానర్లు కలిసి గ్రాండ్ లెవల్లోనిర్మిస్తున్నాయి. ఇప్పటికే యానిమల్ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్ టీజర్, సాంగ్స్ అందరిరీ ఆకట్టుకుని మూవీపై అంచనాలు పెంచేశాయి..ఈ మూవీ ట్రైలర్‌ను శుక్రవారం దుబాయ్ లో గ్రాండ్‌గా ప్రముఖ ఎత్తైన బిల్డింగ్ అయిన బుర్జ్ ఖలీఫాపై ప్రదర్శించారని తెలిసింది.. యానిమల్ చిత్రం డిసెంబర్ 1న పలు భాషల్లో విడుదల కానుంది.

# బాబ్జీ డైరెక్షన్‌లో 'పోలీస్ వారి హెచ్చరిక'

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ తన తొలి ప్రయత్నంగానిర్మిస్తున్న చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'. సింగిల్ షెడ్యూల్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుం టోంది. దసరా పండుగ రోజున ఈచిత్రం సినీ కళామతల్లికి జై ..వర్ధిల్లాలి తెలుగు సినీ పరిశ్రమ ..వర్ధిల్లాలి భారతీయ సినీ పరి శ్రమ..అనే నినాదాల మధ్య ఈ సినిమా ప్రారంభోత్సవం జరగటం విశేషం.హైదరాబాద్, ఘట్‌కేసర్, ఘణపూర్, షామీర్‌పేట తదితర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటూ 50శాతం చిత్రీకరణ పూర్తిచేసు కుంది. డిసెంబర్



మొదటివారానికి షూటింగ్ పూర్తవుతుందని దర్శకుడు బాబ్జీ తెలిపారు.మనపిల్లలకు, మన కుటుంబానికి పంచే ప్రేమలో కొంతైనా మనచుట్టూ ఉండే అనాధ బాలలకు పంచాలని లేకుండా వారు ఆదరణ, ఆప్యాయతలు లేక సంఘ వ్యతిరేక శక్తుల చేతుల్లో చిక్కుకునిసమాజాన్నినాశనం చేసే నేరస్తులుగామారే ప్రమాదం ఉందనే సందేశంతో ఉం టుందన్నారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడారు. అజయ్‌ఘోష్ గతంలో ఏ చిత్రంలో చేయని గొప్ప పాత్రను ఇందులోచేస్తున్నారని, ఆయన చిత్రానికి హైలెట్‌గా నిలుస్తుందని తెలిపారు.

vaartha.com

# వరుస ఆఫర్లు



చిత్రపరిశ్రమలో అడుగుపెట్టిన రెండేళ్లలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది శ్రీలీల... వరుసగా ఆఫర్లు దక్కించుకుంటోంది.. ప్రస్తుతం ఆమె చేస్తున్న, కమిట్ అయిన సినిమాలు దాదాపు పది వరకు ఉన్నాయని తెలుస్తోంది. అతి తక్కువ కాలంలోనే పెద్ద హీరోలతో నటించే అవ కాశాలు ఆమెను వరించాయి. భగవంత్ కేసరి సినిమాలో కీలక పాత్రలో మెప్పించింది తాను కూడ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను చేయగలను అని మెప్పించింది.. ఇదిలా ఉంటే అందాల ఆరబోత విష యంలో అమ్మడు ఒకడుగుముందే ఉంటుందని తెలిసిందే.. సినిమాల్లో సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అమ్మడు అందాల ఆరబోత చేస్తూ అభిమానులు, ఫాలోవర్స్‌కు కనుల విందు చేస్తోంది.. తాజాగా బ్లాక్ చీరకట్టుతో మురిసి మెరిపించింది.. ఈ ఫొటోలను ఆమె షేర్ చేసింది.. శ్రీలీల అందం చూసి మనసు పిచ్చెక్కిపోతోంది..అంటూ నెటిజన్లు కామెంట్లు కురిపిస్తున్నారు.. కెరీర్ పరంగాచూస్తేత్వరలో ఆమెనటంచిన 'ఆదికేశవ' రిలీజ్‌కు రెడీ అయ్యింది. సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో నటించిన 'గుంటూర కారం' సంక్రాంతికి రాబోతోంది.

**రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ లీడ్ రోల్స్‌లోతేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న ఈచిత్రం విడుదలకానుంది.. ఈసందర్భంగా వరలక్ష్మీశరత్‌కుమార్ మీడియాతో మాట్లాడారు.**

నా కెరీర్‌లోఎక్కువ పోలీసు క్యారెక్టర్లు వస్తున్నాయి. తమిళంలో చాలా చేశానుకానీ, తెలుగు ఆడియెన్స్‌కు మాత్రం తొలిసారి పోలీసు గెటప్‌లో కన్పిస్తున్నా.. ప్రస్తుతం ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్ ట్రెండ్ నడుస్తోంది.. వాటిలో పోలీసు ఆఫీసర్‌గానే కన్పించాలి.. అయితే ప్రతి స్క్రిప్టు డిఫరెంట్‌గా ఉంటుంది..ఇది కూడ డిఫరెంట్‌గానే ఉంటుంది. తెలుగు ప్రేక్షకులకు కొత్తగా కన్పించాలని చాలాట్రై చేస్తున్నా.. నేను కథే హీరోగా భావిస్తా.. ఇందులో శ్రీకాంత్ గారు ఒక పోలీసు ఆఫీసర్. నేనొక పోలీసు ఆఫీసర్, ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది..

## ఆ సీన్‌లో స్మోకింగ్ ... ఛాలెంజింగ్ అన్పించింది



పోలీసులపై పొలిటికల్ ప్రజర్ ఏ విధంగా ఉంటుందనేది ఈమూవీ కాన్సెప్ట్.. క్యాట్ అండ్ మౌస్ గేమ్‌లా థ్రిల్ చేసేలా ఉంటుంది.. స్క్రీన్‌ప్లే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.. ఇపుడు ఎలక్షన్స్ టైం కావటంతో మరింత ఆసక్తిగా ఉంటుంది..ఇందులో నా క్యారెక్టర్‌ను బాగా పెంచారు.. ఈచిత్రంలో నాకు స్మోకింగ్ చేయటం ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఇప్పటికీ ఏసినిమాలో ఇలాంటి సీన్ చేయలేదు.. అందుకే చాలెంజింగ్‌గా అన్పించింది. నా క్యారెక్టర్‌కి ఆ సీన్ కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది.. యాక్షన్ కంటే మైండ్ గేమ్ ఎక్కువగా ఉంటుంది..నచ్చితే ఎలాంటి సినిమాన్నైనా చేయటానికి నేను రెడీ.. సంక్రాంతికి నేను నటించిన హను-మాన్ విడుదల కాబోతోంది. కన్నడలో సుదీప్‌తో కలిసి మ్యాక్స్ చిత్రంలోనటిస్తున్నా.. మరికొన్ని ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. త్వరలోనే అనౌన్స్‌మెంట్స్ వస్తాయి,

# 'జై గణేష్' ఫస్ట్‌లుక్ రిలీజ్

మలయాళ స్టార్ ఉన్నిముకుందన్, మహిమా నంబియార్ జంటగా నటిస్తున్న జై గణేష్ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. రంజిత్ శంకర్ దర్శకత్వంలో యుఎంఎఫ్ అండ్ డ్రీమ్ ఎన్ బియాండ్ ప్రొడక్షన్‌నిర్మాణంలో రూపొందుతోంది.. ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఒరియా, వంటి ఐదుభాషల్లో థియేటర్లలో 2024 వేసవిలో



విడుదల కానుంది.. ఈచిత్రంలో ఉన్నిముకుందన్ పాత్ర అత్యంత ఛాలెంజింగ్‌లో ఒకటిగా చెబుతున్నారు.. పిల్లలు, పెద్దలు మెచ్చేలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ బ్యాక్‌డ్రాప్‌తో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉంది.హరీష్ పిరడి, అశోక్, రవీంద్ర విజయ్, నందు తదితరులు నటిస్తున్నారు.

# కంద పద్య సంపుటి 'జమునా రమణా' ఆవిష్కరణ

అందం,అభినయం, అభిజాత్యం కలిగిన గొప్ప నటీమణి జమున అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ 'ఆకృతి' ఆధ్వర్యంలో తాజాగా జూబ్లీహిల్స్‌లోని వెంకయ్యనాయుడు నివాసంలో ప్రముఖ రంగస్థల ,సినీ నటుడు డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ రచించిన కంద పద్య సంపుటి 'జమునా రమణా'ను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కంద పద్యం తెలుగు వారికి చాలా ఇష్టమైన పద్య ప్రక్రియ అన్నారు. ఓ సినీనటిపై పద్య శతి రాయటం ప్రశంసనీయమని అన్నారు. జమున అందంతోపాటు నటనతో ఇతర నటులతో పోటీపడేవారన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సినీ పాత్రికేయుడు ఇమంది రామారావు మాట్లాడుతూ, జమున అందంతోపాటు అభినయంలో కూడ దిట్ట అన్నారు. ప్రముఖ హీరోలైన అక్కినేని, ఎన్టీఆర్‌లతో కలిసి పలు చిత్రాల్లో పోటీపడి నటించారని పేర్కొన్నారు. ఎందరో పేద కళాకారులకు ఆమె జీవన భృతి కల్పించారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనురాధాదేవి మాట్లాడుతూ, సినీరంగంలో మేటి అయినా రంగస్థలంపై నటించటం ఎంతో విశేషమని అన్నారు. జమున కుమార్తె స్రవంతి తనతల్లి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.. 'ఫిక్కీ' సిఎండి అచ్యుత జగదీశ్ చంద్ర జమునపై తన అభిమానాన్ని చాటుకున్నారు.. 'ఆకృతి' సుధాకర్ స్వాగతం పలికారు.



# ఫ్యాషన్ ఐకాన్...



శ్రద్ధ సికిందర్... ఆకర్షణీయమైన అందం, నటనా నైపుణ్యం ఆమె సొంతం.. బల్వీర్.. తో పాటుఇతర చిన్న ప్రాజెక్టుల్లో ఆమె ప్రతిభావంతమైన పాత్రలతో మెప్పించింది.. సికిందర్ తన నటనా ప్రతిభను మాత్రమే కాకుండా సోషల్ మీఇయాలో తన అద్భుతమైన ఉనికిని చాటుకుంటూనే ఉంది.. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఆకర్షణీయమైన ఫొటోలను పోస్ట్ ఫ్యాన్స్‌ను మంత్ర ముగ్ధలను చేసేసింది.. అచంచలమైన విశ్వాసంతో అందాలవిందు వడ్డించింది.. ఫొట్లో ఆమె నిశ్చలమైన వైఖరి, గాంభీర్యం ప్రదర్శించింది. క్షణాల్లో ఈఫొటో అభిమానుల్లో వైరల్ అయ్యింది.. ఫ్యాషన్ ఐకాన్‌గా చిత్ర పరిశ్రమలో మరింత ఆదరణ అందుకుంది.

# తారక్ అన్నయ్యది అత్యంత దయగల హృదయం: అల్లు శిరీష్



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం 'దేవర' సినిమా చేస్తున్నారు. ఈచిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే.. ఈ చిత్రంలోజాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఈచిత్రం వచ్చే ఏడాద ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌కు టాలీవుడ్‌లో అందరి హీరోలతో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి.. వివరాల్లోకి వెళితే.. అల్లు యువ హీరో శిరీష్ తాజాగా యంగ్ టైగర్‌ఎన్టీఆర్‌తోకలిసి దిగిన ఫొటో తన సోషల్‌మీడియా ప్రొఫైల్స్‌లోపోస్ట్ చేశారు. ఈ ఫొటోలో ఎన్టీఆర్‌ను హగ్ చేసుకున్న శిరీష్ అభిమానులకు మంచి ట్రీట్ ఇచ్చారు. ఎవరైనా తారక్ అన్న ఫొటో కోసం అడిగినపుడు నాకు అదే ఆప్యాయత , ప్రేమ కన్పిస్తుందని, ఆయనది అత్యంత దయగల హృదయం అంటూ శిరీష్ తన పోస్ట్‌లోపేర్కొన్నారు. ఈఫొటో ఇపుడు వైరల్ అవుతోంది.

# సినీప్రముఖులచే 'చిట్టిముత్యాలు'కు శ్రీకారం



'వంటల మాంత్రికుడు', దర్శకుడు కూచిపూడి వెంకట్ కిచెన్ కిరీటంలో మరో కలికితురాయి చేరింది. ఫుడ్ ఇండస్ట్రీలో సూపం స్టార్‌గా వెలుగొందుతున్న కూచి పూడి వెంకట్ తాజాగా చిట్టి ముత్యాలు పేరుతో రెస్టారెంట్‌కు శ్రీకారం చుట్టారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, టీజీ విశ్వ ప్రసాద్, దర్శకుడు హరీష్ శంకర్,అనిల్ రావిపూడి ప్రారంభించారు.

# గాజాలో అల్-షిఫా ఆస్పత్రి కింద
# సొరంగం కనిపెట్టిన ఇజ్రాయెల్ సైన్యం



**గాజా, నవంబరు 17:** గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్-షిఫాకింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలను శుక్ర వారం విడుదల చేసింది.'ఆస్పత్రిలోని హమాస్ సొరంగం నెట్‌వర్క్‌ను గుర్తించాం' అని ఇజ్రాయెల్ సైన్యం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ దేశ ప్రత్యేక దళాలు బుధవారం తెల్లవారు జామున తొలిసారి అల్-షిఫా ఆస్పత్రిలో తని ఖీలు చేపట్టాయి. ఆ తర్వాత ఎమ్మారై గదిలో భారీగా ఆయుధాలను గుర్తించాయి. తర్వాత శుక్రవారం సొరంగాన్ని కనుగొన్నారు. ఈ సొరంగం మూతను హమాస్ దళాలు కాంక్రీట్‌తో సీల్ చేసినట్లు ఉంది. దీనికి వెళ్తున పైపులు, కేబుల్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు అక్కడ ఆయుధాలు దాచిన ప్రాంతంలో పేలుడు పదార్థాలతో ఓ ఉచ్చును అమర్చిన కారును అడ్డం పెట్టినట్లు తాము గుర్తించామన్నారు. ఇక తమ ఇంజినీర్లు టన్నెల్ నెట్‌వర్క్‌ను బయటపెట్ట డానికి తీవ్రంగా యత్నిస్తున్నట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు.

**బందీలను అల్-షిఫాలో ఉంచినట్లు ఆధారాలు : ప్రధాని నెతన్యాహు:** ఇజ్రాయెల్ నుంచి కిడ్నాప్ చేసిన బందీలను అల్-షిఫా ఆస్పత్రిలో ఉంచి నట్లు తమ వద్ద బలమైన సంకేతాలున్నాయని ఆ దేశ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. తమ సైన్యం దానిపై ఆపరేషన్ మొదలుపెట్టడంతో ప్రస్తుతానికి వారిని అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించారని పేర్కొన్నారు. కొన్ని రోజుల కిందటి వరకూ హమాస్ అక్కడ కార్యకలాపాలు నిర్వహించిందన్నారు. ఆ వైద్యశాలలోకి తమ దళాలు అడుగుపెట్టడానికి అదే ప్రధాన కారణమని ఆయన అన్నారు. బందీలకు సంబంధించి తమ ప్రభుత్వం వద్ద కీలకమైన నిఘా సమాచారం ఉందని ఆ వివరాలను తాము బహిర్గతం చేయలేమని పేర్కొన్నారు. తమ బలగాలు ఆస్పత్రిలో కచ్చితమైన లక్ష్యాలపైనే దాడులు చేస్తున్నాయని అన్నారు.

హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందంపై నెతన్యాహు స్పందిస్తూ గ్రౌండ్ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని, హమాస్ కాల్పుల విరమణ ప్రకటించేలా ఒత్తిడి పెంచుతున్నామని వెల్లడించారు. హమాస్ మొత్తం బందీలను విడుదల చేస్తే గానీ తాము పాలస్తీనా బందీలను విడుదల చేస్తామన్న ప్రచారంపై మాత్రం నెతన్యాహు ఏమీ మాట్లాడలేదు. కేవలం 'రహస్యం' అని మాత్రమే చెప్పారు. పాలస్తీనాలో నాయకత్వ మార్పు అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాలస్తీనీయులు వారిని వారు పాలించుకొనే అధికారం ఉంది, కానీ, ఇజ్రాయెలీలను భయపెట్టే అధికారం మాత్రం లేదు. అంటే గాజాను నిస్సైనికీకరణ చేయడంతోపాటు, 'డీర్యాడికలైజ్ చేస్తాం' అని నెతన్యాహు స్పష్టం చేశారు.

## పౌర మరణాలను తగ్గించడంలో విఫలమయ్యాం
### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**టెల్అవీవ్, నవంబరు 17:** హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు గాజాపై విరుచుకు పడుతున్నాయి. ఈ క్రమంలోనే యుద్ధంలో పెద్ద ఎత్తున పౌర మరణాలు చోటుచేసుకుంటున్నాయి. సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిణమాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతు..తమ సైన్యం గాజాలో పౌరులను రక్షించేందుకు చేయగలిగిందంతా చేస్తోందని తెలిపారు. అయితే.. ప్రాణ నష్టాన్ని తగ్గించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని చెప్పారు. అక్టోబరు 7న హమాస్



చేసిన దాడికి ప్రతీకారంగా వేల మంది పాలస్తీనీయన్లను చంపడం కొత్త తరంలో ద్వేషాన్ని పెంచుతుందా? అని ఓ టివి ఛానెల్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు నెతన్యాహూ ఈ మేరకు స్పందించారు. 'పౌర మరణాలు విషాదకరం. వాస్తవానికి ఇలాంటి ఘటనలు సంభవించకూడదు. ఎందుకంటే ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పౌరులకు ఎటువంటి హాని కలుగకుండా ఉండేందుకుగానూ చేయగలిగినదంతా చేస్తున్నాం. అయితే హమాస్ ఉగ్రవాదులే వారిని ముప్పు ముంగిట ఉంచుతున్నారు' అని నెతన్యాహు ఆరోపించారు. 'పౌర మరణాలను నివారించేందుకు ముందస్తు హెచ్చరికగా కరపత్రాలు చేరవేస్తున్నాం. యుద్ధ క్షేత్రంనుంచి తరలివెళ్లాలని సెల్ ఫోన్ల ద్వారా సమాచారం అందిస్తున్నాం. దీంతోచాలామంది వెళ్లిపోయారు' అని తెలిపారు. ఇటీవల దక్షిణగాజాలోని పౌరులను కూడా స్వీయభద్రతకోసం ఖాళీ చేయాలంటూ ఇజ్రాయెల్ కరపత్రాలను జార విడిచిన విషయం తెలిసిందే. అయితే వారిని ఎక్కడికి తరలివెళ్లాలని సూచించిందో స్పష్టంగా తెలియదు.

యుద్ధం ప్రారంభంలోనూ ఉత్తర గాజాలోని పౌరులను దక్షిణం వైపు వెళ్లమని ఇజ్రాయెల్ సూచించింది. దీంతో లక్షల మంది పాలస్తీనియన్లు తరలివెళ్లారు. అప్పటికే గాజాను దిగ్బంధం చేయడంతో స్థానికంగా మానవతా సంక్షోభం తలెత్తింది. ఆహారం, నిత్యావసరాలు, ఔషధాలు, ఇంధనం తదితరాల కొరతతో గాజావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆస్పత్రుల్లో పరిస్థితి దిగజారింది.ఇదిలా ఉం డగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న భీకర దాడుల్లో ఇప్పటి వరకు 11,500 మందికిపైగా పౌరులు మృతి చెందినట్లు నివేదికలు వస్తున్నాయి.

## సాధారణ పౌరుల మృతిని ఖండించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 17 :** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడాన్ని ప్రధాని మోడీ ఖండించారు. శుక్రవారం వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ ఖండించారు. శుక్రవారం వాయిస్ ఆఫ్ ది గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. సంప్రదింపులు, దౌత్యమార్గాల ద్వారానే సమస్యను పరిష్కరించేందుకు భారత్ ప్రాధాన్యమిస్తుంది. ఇజ్రాయెల్‌పై జరిగిన దాడిని భారత్ ఖండించింది. అదే సమయంలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడాన్ని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది' అని ప్రధాని మోడీ అన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తలు నెలకొన్నప్పటికీ భారత్ సంయమనంతో వ్యవహరించిందని ప్రధాని గుర్తుచేశారు. 'గ్లోబల్ సౌత్ అనేది 21వ దశాబ్దంలో మారుతున్న ప్రపంచాన్ని ప్రతిబింబించే ప్రత్యేకమైన వేదిక. ఇందులో వందకు పైగా దేశాలున్నాయి. మనందరి ప్రాధాన్యం ఒకటే, దానికోసం మనమంతా ఏకం కావాలి. కన్సల్టేషన్, కమ్యూనికేషన్, కో-ఆపరేషన్, క్రియేటివిటీ, కెపాసిటీ బిల్డింగ్ అనే ఐదు సూత్రాల ఆధారంగా గ్లోబల్ సౌత్ దేశాలు సహకారం అందించుకోవాలి' అని ప్రధాని పిలుపు నిచ్చారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంతర్జాతీయంగా దక్షిణ ఉతనతర దేశాల మధ్య దూరాన్ని పెంచకూడదు అన్నారు.

## చాముండేశ్వరీ అమ్మవారికి 'గృహలక్ష్మి' నెలకు రూ.2వేలు జమ

**బెంగళూరు,నవంబరు 17:** కర్ణాటక సర్కారు అర్హులైన మహిళలకు గృహలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ. 2వేలు చొప్పున జమచేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా లబ్దిదారుల జాబితాలో సాక్ష్యాత్తూ మైసూరు చాముండేశ్వరీ అమ్మవారు కూడా ఉండనున్నారు. మహిళా శక్తికి ప్రతీక అయిన చాముండేశ్వరీ దేవికి నెలకు 2వేల చొప్పున ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ, పార్టీ మీడియా విభాగం అధ్యక్షుడు దినేశ్ గోలిగౌడ శుక్రవారం వెల్లడించారు. గృహలక్ష్మి పథకం కింద అమ్మవారికి నెల నెలా డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తాను లేఖరాసినట్లు దినేశ్ పేర్కొన్నారు. నా లేఖకు డిప్యూడీ సిఎం తక్షణమే స్పందించారు. ప్రతినెలా చాముండేశ్వరీ దేవీ ఆలయ బ్యాంకు ఖాతాకు రూ. 2000 లు జమచేయాలని మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్‌ను ఆదేశించారు. అని ఎమ్మెల్యే దినేశ్ ఓ ప్రకనటనలో తెలిపారు. రాష్ట్రవ్యా ప్తంగా కోటి మందిపైన లబ్దిదారులకు అందిస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ ఇచ్చిన ఈ 'గ్యారెంటీ'కి విశేషస్పందన లభించడంతో ఐదురాష్ట్రాల్లో హస్తంపార్టీ ఇదే గ్యారంటీని తమ ప్రచారాస్త్రంగా మలుచుకుంది. తాము అధికారం లోకి వస్తే దేశవ్యాప్యంగా 'గృహలక్ష్మి'ని అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు.

## 'డీప్‌ఫేక్'ఆందోళనకరం: మోడీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,నవంబరు 17:** సెలబ్రిటీలను భయపెడుతున్న 'డీప్‌ఫేక్'లపై వీడియోలపై ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించారు.దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న డీప్‌ఫేఖ్ ఫొటోలు, వీడియో సీనీతారలు, సెలబ్రిటీలను తీవ్రంగా కలవరపాటుకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగాప్రధాని మోడీ స్పందించారు. కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి ఇలా డీప్ ఫేక్ వీడియోలు సృష్టించడం సమస్యాత్మకం పెను ఆందోళనకర మన్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని దీనిపై స్పందించారు. 'డీప్‌ఫేక్' వీడియోలు మన వ్యవస్థకు పెనుముప్పుగా మారుతున్నాయి. ఇవి సమాజంలో గందరగోళానికి కారణమవుతున్నాయి. ఇటీవల నేను పాట పాడినట్లుగా ఓ వీడియో వైరల్ అయ్యింది. తెలిసినవాళ్లు కొందరు దాన్ని నాకు ఫార్వర్డ్ చేశారు. ఈ డీప్‌ఫేక్ వీడియోలపై,జర్నలిస్టులు.. ప్రజలు తప్పని సరిగా అవగాహన కల్పించాలి. అభివృద్ధి చెందుత్ను సాంకేతికత వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, వాటి నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలన్న దానిపై అవగాహన కల్పించాల్లి అని మోడీ వ్యాఖ్యానించారు. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయినప్పుడు వాటిని ఫ్లాగ్ చేసి, వార్నింగ్ ఇవ్వాలని చాట్‌జీపీటీ బృందాన్ని తాను కోరినట్లు ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇటీవల నటి రష్మికకు చెందిన ఓ డీప్ వీడియో దుమారం రేపింది. ఆ తర్వాత బాలీవుడ్ నటీమణులు కత్రినాకైఫ్, కాజోల్ దీని బారినపడ్డారు. దీంతో ఈ వీడియోలపై నెటిజన్లు తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల కేంద్రం దీనిపై స్పందిస్తూ.. మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలపై ఎక్స్ (ట్విట్టర్) ఇన్‌స్టా గ్రామ్‌లో, ఫేస్ బుక్ తదితర సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మార్ఫింగ్ ఫొటోలపై ఫిర్యాదు అందిన 36 గంటల్లోపు వాటిని తొలగించాలని సామాజిక మాధ్యమాలను ఆదేశించింది. నిబంధనలు



పాటించని సంస్థలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఎవరైనా, ఏదైనా కమ్యూనికేషన్ పరికరం లేదా కంప్యూటర్ రిసోర్స్ వినియోగించి వ్యక్తులను మోసం చేస్తే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ. లక్షవరకు జరిమానా పడుతుందని హెచ్చరించింది.

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడిన ట్యాక్సీ
### 7గురు మృతి, 4గురికి గాయాలు

**డెహ్రాడూన్, నవంబర్ 17:** ఉత్తరాఖండ్‌లో మరో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై ట్యాక్సీ లోతైన లోయలో పడిపోవడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. నలుగురిని రక్షించి సమీప ఆసుపత్రికి తరలించారు. నైనిటాల్ జిల్లా ఓఖల్‌కండ బ్లాక్‌లోని చీరాఖాన్, రీతాసాహిబ్ మోటార్ రోడ్డులో శుక్రవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. హైవేపై 500 మీటర్ల లోతైన లోయలో టాక్సీ పడిపోవడంతో 7గురు చనిపోయారు.అలాగే నలుగురికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామసభ దాల్కన్య సర్పంచ్ రాజు పనేరు శిబిరం అధౌడ నుంచి హల్ద్వానీ వైపు ఉదయం 8 గంటలకు ఓకలకండ బ్లాక్‌లోని దాల్ కన్య, చిదాఖాన్ సమీపంలో వెళుతున్నాడు. ఆ తర్వాత ఆకస్మాత్తుగా ఎదురుగా బైక్ రావడంతో వాహనం అదుపు తప్పి కాలువలోకి బోల్తా కొట్టింది. టాక్సీలో 11 మంది ప్రయాణించే అవకాశం ఉంది. ప్రమాదంలో వాహనంలో ఉన్న ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి, నలుగురు పరుషులు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనం పడిపోయిన శబ్దం విన్న గ్రామస్థులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులను కూడా పిలిచారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసు బృందం సహాయక చర్యలు చేపట్టింది.

## 18 గంటలు ఎన్‌కౌంటర్..ఐదుగురు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్,నవంబరు 17:** జమ్మూ-కాశ్మీర్‌లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్మూ-కశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. ఇక్కడ కుల్గాం జిల్లాలో జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం అయిదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులను లష్కర్ తోయిబాకు చెందినవారిగా అధికారులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం కుల్గాంలోని సామ్నో ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కిఉన్నారనే సమాచారంతో భద్రతాబలగాలు గురువారంరాత్రి స్థానికంగా తనిఖీలు చేప ట్టారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు కాల్పులుజరపడంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. అయితే చీకటిపడటంతో, పకడ్బంది నిఘా మధ్య ఆపరేషన్ విరామం ఇచ్చారు. మళ్లీ రెండోరోజు శుక్రవారం తెల్లవారు జామున ఇరుపక్షాల నడుమ కాల్పులు జరిగాయి. మొత్తం 18 గంటల పాటు సాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు.కాల్పులధాటికి ఉగ్రవాదులు దాక్కుని ఉన్న ఇల్లుమంటల్లో కాలిపోయిందని, దాంతో బయటకు వచ్చినట్లు చెప్పారు. మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దు వెంబడి పూంచ్‌జిల్లాలో అనుమానాస్పద కదలికలు కనిపించడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. ఈక్రమంలోనే తనిఖీలు ముమ్మరంచేసింది.అంతకుముందు ఉరీ సెక్టార్‌లో కీలక ఉగ్రవాది,లాంచ్‌కమాండర్ బషీర్ అహ్మద్ మాలిక్‌ను భద్రతాబలగాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే.నియంత్రణరేఖవెంబడి సై న్యం,జమ్మూ-కశ్మీర్ పోలీసులుకలిసి 'ఆపరేషన్ కాళీ'తో చేపట్టిన సంయుక్తచర్యల్లో మాలిక్ సహామరో ఉగ్రవాదిని మటుబెట్టినటు అధికారులు తెలిపారు.

## అహ్మదాబాద్‌కు పోటెత్తిన 'కప్' అభిమానులు

**హైదరాబాద్,నవంబరు 17 ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌పై భారత్ క్రికెట్ ప్రియుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించిన భారత్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లడంతో క్రికెట్ అభిమానుల ఆనందం కొత్త పుంతలు తొక్కుతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఈ నెల 19వ తేదీన ఆస్ట్రేలియాతో జరగనున్న తుది పోరును వీక్షించేందుకు క్రికెట్ లవర్స్ ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నారు.భారత్, మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు తహతహలాడుతున్న సెలబ్రిటీలు, విఐపీలు,ఫ్యాన్స్ భారీగా అహ్మదాబాద్‌కు పోటెత్తుతున్నారు. ప్రేక్షకుల తాడికి పెదరగడంతో అహ్మదాబాద్‌లో ధరలు మండిపోతున్నాయి. ముఖ్యంగా ఇక్కడి హోటల్ గదులు, ఫ్లైట్‌లు, నగ రంలో ట్రావెల్ టికెట్లకు భారీఎత్తున డిమాండ్ ఏర్పడింది.దీంతో వాటిరేట్లను భారీగా పెంచేశారు. అహ్మదాబాద్‌లో ప్రస్తుతం హోటల్ రూమ్‌లన్నీ బుక్ అయిపోయాయి. అలాగే అహ్మదాబాద్‌కు వెళ్లే విమానాల టికెట్లకు రిజర్వేషన్లు పూర్తి అయ్యాయి. దీంతో బ్లాక్ మార్కెటింగ్ మొదలైంది. సాధారణంగా అహ్మదాబాద్‌లోని బేసిక్ హోటల్ రూమ్ ధర ఒక్కరాత్రికి సుమారు 10వేల రూపాయలు ఉండగా, ఇక, ఫోర్, ఫైవ్ స్టార్ హోటళ్ల ధరలు మాత్రం మామూలుగా లేవు. ఒక్క గదిని అద్దెకు తీసుకోవాలంటే ఒక్క రాత్రికి దాదాపు లక్ష రూపాయల వరకూ చెల్లించాల్సిందే. ఇంకొన్ని లగ్జరీ హోటళ్ల యాజమాన్యాలు అయితే ఒక్కో గదికి 50 వేల

### 300 శాతం పెరిగిన ఫ్లైట్ టిక్కెట్ల రేట్లు

రూపాయల నుండి ఏకంగా 2 లక్షల 15 వేల రూపాయల మేరకు ఛార్జ్ చేస్తున్నారు. అయితే అక్టోబరు 15వ తేదీన భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరిగిన సమయంలోనూ అహ్మదాబాద్‌లోని హోటల్ ధరలు విపరీతంగా పెరగ్గా, ఇప్పుడు వాటి కంటే రెట్టింపుగా చేరుకోవడం విశేషం. మరో వైపు అహ్మదాబాద్‌కు విమాన టికెట్ ధరలు కూడా సగటు ప్రయాణికుడిని బెంబేలెత్తిస్తున్నాయి. కొన్ని ఎయిర్‌లైన్లలో టికెట్ ధరలు సుమారు 200 నుండి 300 శాతం వరకూ పెద్ద ఎత్తున పెరిగాయి. ఫ్లైట్ టికెట్ ధర 35వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకూ ఉంది. కాగా మరోవైపు ఫైనల్ మ్యాచ్ కోసం ఈనెల 13వ తేదీన తుది దశ టికెట్ల విక్రయాలు చేపట్టగా క్షణాల్లోనే అమ్ముడయ్యాయి.




## నిజ్జర్ కేసులో భారత్ సహకారంపై దృష్టి: కెనడా

**ఒట్టవా,నవంబరు 17:** ఖలిస్థానీ ఉగ్రవాది హార్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసు దర్యాప్తులో భారత్ సహకారం కోసం కృషి చేస్తున్నట్లు కెనడా తెలిపింది. తాజాగా శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సమావేశంలో కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మేరి ఈ మేరకు వెల్లడించారు.'మా దృష్టి దర్యాప్తుపైనే ఉంది. దానికి సంబంధించి పురోగతి ఉంది. ప్రస్తుతానికి దర్యాప్తు జరిగేలా చూడటంపైనే కెనడా దృష్టి పెట్టింది. కెనడా గడ్డపై కెనడా వాసి హత్యకు గురైతే దర్యాప్తు ఎంత కీలకమో మా ప్రభుత్వం గతంలోనే పేర్కొంది. ఇప్పుడు అది సజావుగా జరిగేటట్లు చూడటమే మా లక్ష్యం. దర్యాప్తు జరుగోతోంది' అని పేర్కొన్నారు. ఇక భారత్‌లో పెట్టుబడులు, వ్యాపారంపై మేరీ స్పందిస్తూ 'కెనడా వాసులు భారత్‌లో వ్యాపారాలు కొనసాగిస్తారు. వాణిజ్య మంత్రిగా మా పౌరులు, సంస్థలు భారతలో పెట్టే పెట్టుబడులు,వ్యాపారాలకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా చేయడమే నా విధ్ధి అని పేర్కొన్నారు. బుధవారం భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తన యూకే పర్యటనలో భాగంగా మాట్లాడతూ ఉగ్రవాది నిజ్జరన హత్యకేసులో కెనడా ఇంత వరకు ఎటువంటి ఆధారాలను పంచుకోలేదని ప్రకటించారు.

తాజాగా మరోసారి ఆయన స్పం దిస్తూ తగిన ఆధారాలను కెనడా సమర్పిస్తే విచా రణ జరిపేందుకు సిద్ధమేని పునరుద్ఘాటించారు. బ్రిటన్‌లో ప్రధాని రిషి సునాక్‌తో ఆయన చర్చలు జరిపారు. అనంతరం లండన్ నుంచి బయల్దేరే ముందు విలేకరులతో మాట్లాడడంతో పాటు రాయల్ ఓవర్సీస్ లీగ్ వద్ద ముఖాముఖిలో పాల్గొన్నారు. తమపై ఆరోపణలు చేసిన కెనడా ఎలాంటి ఆధారాలు ఇవ్వలేదన్నారు. 'భారత్ నుంచి ఖలిస్థాన్ విడిపోవడాన్ని ప్రోత్సహించేలా రాజకీయాలలో స్థానం కల్పించారు. వాక్ స్వాతంత్ర్యానికి కొన్ని పరిమితులు, బాధ్యతలు ఉంటాయి. అవి దుర్వినియోగం అవుతున్నప్పుడు చూస్తూ ఊరుకోవడం తప్పు. దానిపై బ్రిటన్ కూడా అప్రమత్తంగా ఉండాలి. కెనడాలో మా దౌత్యవేత్తల్ని బహిరంగంగా బెదిరించినవారిపై అక్కడి వర్గాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని ఆరోపించారు. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య తర్వాత భారత్-కెనడా సంబంధాలు భాగా దెబ్బతిన్నాయి. భారత్ దాదాపు 40 మంది కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పంపించింది. మరో వైపు కెనడాలోని భారత దౌత్యవేత్తలకు తరచూ బెదిరింపులు వస్తున్నాయి.



## చైనాతో వాస్తవంగా విభేదాలున్నాయి: బైడెన్

**వాషింగ్‌టన్, నవంబరు17:** చైనా పలు విషయాల్లో విభేదాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన 24 గంటల తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.పారదర్శకమైన ఆర్థిక సంబంధాల విషంలో బీజింగ్-వాషింగటన్ మధ్య విభేదాలున్నాయని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ వెల్లడించారు. ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆప రేషన్ సీఈవో సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా -చైనా మధ్య పోటీలో బాధ్యాతాయుతంగా వ్యవహరించాలని నేను భావిస్తున్నాను. ప్రపంచం మానుంచి ఆశిస్తున్నదే నేను చేస్తున్నానని హామీ ఇస్తున్నాను. ఎలాంటి కమ్యూనికేషన్ లోపాలు ఉండకూడదనే ఉద్దేశంతో నేను నిన్న జిన్‌పింగ్‌తో భేటీలు అయ్యాను. నేను ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పటినుంచే ఏ దేశాధినేతతో సమావేశం కానన్నిసార్లు జిన్‌పింగ్‌తో భేటీలు నిర్వహించాను. తాజాగా భేటీకి ముందు దాదాపు 68 గంటలపాటు ప్రైవేటు సమా వేశాలు జరిగాయి. నేను సంక్షోభం కోరుకోవడం లేదని మరోసారి ఆయనకు వెల్లడించాను. ఈ క్రమంలో ఇరు దేశాల సైన్యాల మధ్య కమ్యూనికేషన్‌ను పునరుద్ధ రించాం. ఇక పారదర్శక ఆర్థిక విధానాలు, సమాన అవకాశాలున్న ఆర్థిక వేదికలు, మేధో సంపత్తి హక్కుల విషంలో చైనాతో మాకు విభేదాలున్నాయి. బలమైన దౌత్యమార్గాలతో పాటు తెలివైన విధానాలతో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం'అని పేర్కొన్నారు. ఇక చైనా విషయంలో అమలు చేస్తున్న డీరిస్కింగ్, ప్రత్యామ్నాయాలవైపు మొగ్గ వంటి ఆ దేశంతో ఆర్థిక సంబంధాల నుంచి దూరం కావడం కాదని బైడెన్ వివరించారు. 'మా జాతీయ భద్రతతో రాజీ పడకుండా కొన్ని లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకొంటా. మా విలువలు, ప్రయోజనాలు కాపాడుకొనే విషయంలో బలంగా నిలబడతాం. ఆయన(జిన్‌పింగ్)నాతోఎంతో నిర్మొహమాటంగా ఉన్నారో నేను కూడా అంతే నిర్మొహమాటంగా ఉన్నాను' అని బైడెన్ వెల్లడిం చారు.నిన్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం జోబైడెన్ విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు ఓ నియంత అని కరకు వ్యాఖ్యలు చేశారు.అదే సమయంలో బైడెన్ ఎదురుగా కూర్చొన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈ వ్యాఖ్యలతో చాలా ఇబ్బంది పడ్డారు. ఈ విషయం ఆయన ముఖకవళికల్లో స్పష్టంగా కనిపించింది. ప్రస్తుతం నెట్టింట ఈ వీడియో వైరల్‌గా మారింది.

## బైడెన్‌ను కలిసిన పీయూష్ గోయెల్

**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జరుగుతున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సులో బైడెన్‌తో సమావేశమైనట్లు గోయల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో బైడెన్‌తో సంభాషిస్తున్న ఫొటోను షేర్ చేశారు. 'అమెరికా అధ్యక్షుడిని కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను' అని మంత్రి ట్వీట్ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ గురించి పలు అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోడీ ప్రస్తావించిన అంశాలతో అంగీకరిస్తున్నట్లు బైడెన్ తనతో చెప్పారని పీయూష్ గోయల్ తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆమెరికాకు వెళ్లిన పీయూష్ గోయల్ జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదాతోపాటు పలు దేశాలకు చెందిన మంత్రులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు. మరోవైపు బ్రిటన్‌తో స్వేచ్ఛ వానిజ్య ఒప్పందంలో మొత్తం 26 అంశాల్లో 20మంది ముగించామని తెలిపారు. అనిశ్చితి నెలకొన్న అంశాలను త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. అదే విధంగా 2023-24 మధ్య కాలంలో రికార్డుస్థాయిలో కొత్త ఆవిష్కరణలకు పేటెంట్‌లు జారీ చేసినట్లు తెలిపారు. దేశ యువత సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఇది గొప్ప పురోగతిగా మంత్రి అభివర్ణించారు.

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం
## రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు

**మనీలా, నవంబర్ 17:** ఫిలిప్పీన్స్‌లో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. దక్షిణ ఫిలిప్పీన్స్ మిందానో ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 6.9 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు జర్మనీ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది. భూకంప కేంద్రం 10కిలోమీటర్ల లోతులో ఉందని పేర్కొంది. అయితే పసిఫిక్ సునానీ హెచ్చరికల కేంద్రం మాత్రం సునామీ వచ్చే అవకాశం లేదని, భూకంప నష్టం గురించి తక్షణ నివేదికలు అందలేదని చెప్పింది. భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తినష్టం గురించి సమాచారం అందాల్సి ఉంది. కొన్ని సెకన్లపాటు భూకంపం కొనసాగిందని, అనంతర ప్రకంపనలు, నష్టం గురించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఫిలిప్పీన్స్ సిస్మాలజీ ఏజెన్సీ సూచించింది. దక్షిణ కోటాబాటోలోని జనరల్ శాంటోస్ నగరానికి చెందిన రేడియో అనౌన్సర్ సిస్మాలజీ ఏజెన్సీ సూచించింది. దక్షిణ కోటాబాటోలోని జనరల్ శాంటోస్ నగరానికి చెందిన రేడియో అనౌన్సర్ లెనీ అరనెగో మాట్లాడుతూ బలమైన భూకంపంతో గోడలు దెబ్బతిన్నాయని, డెస్కులపై నుంచి కొన్ని



కంప్యూటర్‌లు కింద పడిపోయాయని అన్నారు. గోడలకు పగుళ్లు, కంప్యూటర్ల కిందపడటం వంటివి చోటుచేసుకున్నట్లు చెప్పారు. జనరల్ శాంటాస్ సిటీ విమానాశ్రయంలోని ప్రయాణికులను టార్మాక్‌కు తరలించారని భూకంపం సంబవించినప్పుడు మనీలాకు విమానం ఎక్కబోతున్న మైఖేల్ రికాఫోర్ట్ అనే వ్యక్తి తెలిపారు. భూకంప కార్యకలాపాలకు అవకాశం ఉన్న పసిఫిక్ మహాసముద్రం చుట్టూ ప్రదక్షిణ చేసే అగ్నిపర్వతాల బెల్ట్ రింగ్ ఆఫ్ ఫైర్‌పై ఫిలిప్పీన్స్ ఉంది.

# 'భూహక్కు-భూరక్ష' అంతా కట్టుకథ



## - పేదల భూములను కొల్లగొట్టి వైఎస్సార్సీపీ వారికి సర్వహక్కులు కన్పించాలన్నదే జగన్ ఆలోచన
## - ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ కింద ఒక్క దళితుడికైనా 4 సెంట్లు ఇచ్చారా?
## - టిడిపి సీనియర్ నేత నక్కా ఆనంద్‌బాబు ఆగ్రహం

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు భూపంపిణీ పేరుతో జగన్‌రెడ్డి ఏలూరులోఆర్భాటంతో కూడిన అసత్యాలతో తన అక్కసు మొత్తం చంద్రబాబుపై వెళ్లగక్కారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు.. భూపంపిణీ భూములపై సర్వహక్కులు కల్పిస్తున్నాను.. అని పైకి చెబుతున్న సిఎం జగన్‌రెడ్డి మరోవైపు సెజ్‌లు, థర్మల్ పవర్ ప్లాంట్లు,, ఇతర కారణాలు చెప్పి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల ఎకరాల పేదల భూములు లాక్కున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. రాష్ట్రంలో దళితులు, బిసిలు, ఇతర వర్గాల సాగులోఉన్న వేలాది ఎకరాల అసైన్డ్‌భూముల్ని ఇళ్లపట్టాల కోసమని, అభివృద్ధి కోసమని కట్టుకథలు చెప్పివైకాపా నేతలు అడ్డగోలుగా లాగేసుకున్నారని అన్నారు. జగన్‌రెడ్డి ఇడుపులపాయ ఎస్టేట్‌లోనే దళితులకు చెందిన అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ భూములు తిరిగి ఇస్తున్నట్టు అసెంబ్లీలో చెప్పి తప్పించుకున్నారని, ఒక్క ఎకరం కూడ దళితులకు తిరిగి ఇవ్వలేదన్నారు.. దళితుల భూములు ఆక్రమించుకున్న దోపిడీ కుటుంబం రాజశేఖరరెడ్డిది అని అన్నారు. జగన్ సిఎం అయ్యాక దళితుల నుంచి తన కుటుంబం కొట్టేసిన భూములకు చుట్టూ కంచె వేసుకుని వాటిని అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి కుటుంబం నుంచి వచ్చిన పెద్దదోపిడీదారు పేదలకు భూహక్కులు కల్పిస్తానని చెప్పటం ముమ్మాటికీ నమ్మక ద్రోహమే అన్నారు. తన తాత, తండ్రి ఆక్రమించుకున్న అసైన్డ్ ల్యాండ్స్‌ను దళితులకు ఇచ్చాకే జగన్‌రెడ్డి భూహక్కులపై మాట్లాడాలని అన్నారు. చుక్కల భూములకు చుక్కలు పెట్టటం,ఎంచక్కా అందినకాడికి దోచేయటం , జగన్‌రెడ్డి, అతని పార్టీవాళ్లు చేశారన్నారు. చుక్కల భూములకు చుక్కలు పెడుతోంది జగన్‌రెడ్డిఅని, ఆయన ప్రభుత్వమే 2లక్షల ఎకరాల భూములుంటే వాటిలో లక్షా 50వేల ఎకరాలకు జగన్‌రెడ్డి అతని పార్టీ వారే చుక్కలు పెట్టించి భూయజమానుల్ని భయపెట్టి, వారి నుంచి అందినకాడికి దండుకున్నారన్నారు.. భూసర్వేకు సరైన యంత్రాంగం లేదని, రాష్ట్రంలో రెండుసార్లు జరిగిన సర్వేనే అంతా తప్పుల తడక అన్నారు. సర్వేరాళ్లపై తన బొమ్మలు వేసుకోవటానికి,పాసుపుస్తకాలపై తన ఫొటోలు వేసుకోవటానికి జగన్‌రెడ్డి ఉత్తుత్తి సర్వేలతో ప్రజలినన మోసగించారన్నారు. గతంలో జరిగిన సర్వేలన్నీ తప్పులతడకగా ఉంటే, మరలా కొత్తగా మూడో విడత సర్వే చేయించి, రైతుల్ని, భూహక్కుదారులను ఇంకా ముంచేస్తున్నారంటున్నారని తెలిపారు. చీమలపుట్టలో పాములు చేరినట్టు వైకాపా వారే దళితులు, ఇతర వర్గాల భూముల్ని అక్రమించుకున్నారని, అసైన్డ్ ల్యాండ్స్, చుక్కల భూములు, 22ఏ భూములు, వక్ఫ్ భూములు అన్నీచెరబట్టారని అన్నారు. ఒక్క సెంటు భూమినైనా గిరిజనులకు జగన్‌రెడ్డి ఆర్వోఎఫ్ఆర్ పట్టా ఇచ్చారా;? అని ఆనంద్‌బాబు సిఎంను నిలదీశారు. జగన్‌రెడ్డికి ఓట్లేసినందుకు జనాలకు నాలుగున్నరేళ్లుగా ఏడుపు మిగిలిందని, బాబాయ్‌ను చంపించి అధికారంలోకి వచ్చిన గొడ్డలిపోటుదారు జగన్‌రెడ్డి అని ఆయన వ్యాఖ్యానించారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనకు సమర్థులైన అధికారులే లేరా?

## మళ్లీ శివయ్య పాలన ఎఫ్ఎసి కేనా?

## ఒక్క రోజులో జివో మార్పు



శ్రీకాళహస్తీశ్వరాలయ దృశ్యం, ఇన్‌సెట్‌లో ఇఓ కె.యస్.రామారావు

**శ్రీకాళహస్తి,నవంబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన ఇన్‌చార్జిల పాలనతో రోజుకు రోజుకు అస్తవ్యవస్తంగా మారింది.గత మూడేళ్ళుగా అదనపు బాధ్యతల అధికారి పాలనలో శివయ్య పాలన సాగుతుంది. బయటి దేవాలయాలకు చెందిన అధికారులకు ఇక్కడి ఆలయ అదనపు బాధ్యతలు అప్పగించటంతో ఆ అధికారి ఇక్కడ పూర్తి స్థాయిలో పర్యవేక్షించలేక పోతున్నారు. గత మూడు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన ఇఓ నియామకం వివాదాస్పదంగా మారింది.ఈ నెల 15న జిఆర్‌టి నెంబర్ 1049 తేది 15.11.2023న ఓ జిఓ జారి చేసారు.అయితే ఏమైందో ఏమో కానీ జిఆర్‌టి నెంబర్ 1060 తేది 17.11.2023న మరో జిఓ జారి చేసారు.ఒక్క రోజు వ్యవధిలో ప్రభుత్వ ఉత్తర్వులు మారిపోవటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయంను పరిపాలించుటకు సమర్థులైన అధికారులే లేదా? మళ్ళీ ఎక్కడో విజయవాడలో పని చేసే అధికారికి అదనపు పూర్తి బాధ్యతలు అప్పగించాలా? అనేది చర్చనీయాంశమైంది.

**మొదట రెగ్యూలర్ తరువాత అదనపుపూర్తి బాధ్యల అధికారి:** శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి నియామకం ప్రహసనంగా మారింది. సుమారు ఏడాదిన్నర పాటు ఇక్కడి ఆలయాన్ని తిరుపతి ఆర్‌జెసిని ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహింపజేసిన ప్రభుత్వం ఈ నెల 15న దేవాదాయశాఖలో జాయింట్ కమిషనర్ స్థాయి అధికారి చంద్రశేఖర్ ఆజాద్ అన్నవరం దేవస్థానంలో పని చేస్తుండగా ఆయన్ను శ్రీకాళ హస్తీశ్వరాలయ ఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. అయితే ఒక్క రోజులో పరిస్థితి మారిపోయింది. శుక్రవారం మరో జివో జారి అయ్యింది. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా బాధ్యతలను విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ఇఓగా పని చేస్తున్న కె.యస్,రామారావును అదనపుపూర్తి బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారి అయ్యాయి.

**అస్తవ్యస్తమైన పరిపాలన:** ఒకటిన్న సంవత్సరం ఇన్‌చార్జి పాలనలో ఆలయ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది.దళారుల సామ్రాజ్యంగా రూపొందింది. ఇన్‌చార్జి అధికారి ఇక్కడ పర్యవేక్షణ కన్నా తాను పని చేసే సంస్థకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటంతో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది.ఆలయం దళారుల అడ్డాగా మారింది. నియంత్రించే పరిస్థితి దేవాదాయశాఖ అధికారుల చెయ్యి దాటింది. ఇక్కడ పని చేసే సిబ్బందిలో దళారుల దబాయింపులతో అభద్రతా భావం చోటు చేసుకుంది. అయితే పాలకులు పట్టించుకోలేదు. ఎవరైతే ఏమి మన అనుయాయులు,అనుచరులే కదా అనే భావంతో వ్యవహరించారు.ఈ పరిస్థితి పరిశీలకులను సైతం కలవర పెట్టింది. అయితే ఇక్కడ రెగ్యూలర్ ఇఓగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా పని చేస్తున్న కె. యస్.రామారావును నియమించు కోవాలని స్థానిక నాయకుడుభావించారు. ఈమేరకు ఆ అధికారికి భరోసా కూడా ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే దసరా ఉత్సవాల నిర్వహణకు దుర్గామల్లేశ్వరాలయం పరిపాలనకు కె.యస్.రామారావును ఇఓగా నియమించారు. కాని అప్పటిలో నెల లోపల రామారావు ఆలయ ఇఓగా వస్తారని ప్రచారం కూడా జరిగింది.హఠాత్తుగా ఈ నెల 15న దేవాదాయశాఖకు చెందిన చంద్రశేఖర్ ఆజాద్‌ను ఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. కానీ ఇక్కడ మళ్లీ ఇన్‌చార్జి ఇఓగా ఉన్న అధికారి రావటానికి అన్ని ప్రయత్నాలు చేసినట్లు సమాచారం.పరిపాలనలో ప్రక్షాళనకు,ఎంఎల్‌ఏ అభివృద్ధికి నిధుల కోసం విజయవాడలోనే ఉన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఖంగు తిన్న శాసనసభ్యుడు చక్రం తిప్పారు. దాంతో 17 శుక్రవారం మరో జివో విడుదలైంది.ఈ మేరకు ఇక్కడి ఆలయ బాధ్యతలను విజయవాడ దుర్గామల్లేశ్వరాలయ ఇఓగా ఉన్న రామారావుకు అదనపు పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. దాంతో జనంలో ప్రభుత్వం జారి చేస్తున్న జిఓల ప్రహసనాన్ని చూసి నవ్వుకుంటున్నారు.ఇంతటితో ఈ ప్రహసనాలు ఆగుతాయా? లేక మళ్ళీ నిర్ణయాలు మారుతాయా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి బంగారు పుష్పాభిషేకం



**శ్రీకాళహస్తి,నవంబర్ 17 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయం కార్తీక మాసానికి ముస్తాబు చేస్తున్నారు.ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం కార్తీక మాసం మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.అమ్మవారికి బంగారు చీర అలంకారం ప్రత్యేకం కాగా ఇటీవల బంగారు పుష్పాలతో సాయంత్రం అభిషేకం నిర్వహించటం జరుగుతుంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

**అమ్మవారికి నిత్యోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్ఠిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌ తుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది.

పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

## నేడు బాపట్ల, రాజమహేంద్రవరంలో బిసి రౌండ్ టేబుల్ సమావేశాలు: కొల్లు రవీంద్ర

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు నశించాయని, బిసిలపైఅక్రమ కేసులు బనాయించటం, ప్రశ్నించిన వారిపై దాడులుచేయటం ఎక్కువయ్యాయని టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. వైకాపా అసమర్థ పాలనలో బిసిలకు జరుగుతున్న అన్యాయంపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్యపోరాటం' రౌండ్ టేబుల్ సమావేశాలు ఈనెల 18న (శనివారం) బాపట్ల, రాజమహేంద్రవరంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. బాపట్లలో రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో, రాజమహేంద్రవరంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు ఆధ్వరనయంలోరౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు.

# ధర్మవరం రైల్వే గేటు సమస్యను పరిష్కరించండి

## - జిఎం జైన్‌కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే



**గుంతకల్లు రైల్వే, నవంబర్ 17 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలో పట్టణ నడి బొడ్డునగల ధర్మవరం రైల్వే గేటు సమస్యను తక్షణం పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్‌ను కోరారు. వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా జైపూర్ నుంచి మైసూర్‌వెళ్లే నెంబర్ 12976 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో శుక్రవారం సికింద్రాబాద్(కాచిగూడ) నుంచి గుంతకల్లుకు విచ్చేసిన ఆయనను ఎ మ్మెల్యే వెంకటరామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పట్టణంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న గుంతకల్లు-ధర్మవరం సెక్షన్‌లోని గూళ్యపాళెం-గుంతకల్లు రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటర్ నెంబర్ 278/5-6 వద్ద గల నెంబర్ 157 ఎల్‌సి గేట్‌ను ఆర్‌యుబిగా మార్చే విషయమై జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. గతంలో రైలు మార్గానికి ఇరువైపులా 738 మీటర్ల దూరంలో ఆర్‌యుబి నిర్మాణం ప్లాన్ ఉ ండగా, తాజాగా సవరించిన ప్లాన్ మేరకు, రైలు మార్గానికి ఇరువైపులా 110 మీటర్లతో ఆర్‌యుబి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన జీఎం జైన్‌ను వివరించారు. అనంతరం జీఎం జైన్ డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్, కీలక విభాగాలకు చెందిన శ్రావణ్‌కుమార్, మనోజ్ అక్కిరెడ్డి, అనిల్‌కుమార్, వెంకటరాజు అధికారులతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన అధునాతన కంట్రోల్ కార్యాలయంతోపాటు పాత కంట్రోల్ కార్యాలయాలను పరిశీలించారు. గుంతకల్లు-నంద్యాల సెక్షన్‌ను తనిఖీ నిమిత్తం ప్రత్యేక బోగీలో బయల్దేరి వెళ్లారు. ఇందులో భాగంగా మల్లప్పగేట్, పెండేకల్లు, సిగ్నల్, టెలికాం విభాగాలకు సంబంధించిన క్రాసింగ్ పాయింట్లను డోన్ స్టేషన్‌లో రన్నింగ్ రూం, క్రూ లాబి, మల్కాపురం, పాణ్యంలలో గూడ్స్ షెడ్, లోడింగ్ సైడింగ్ పాయింట్లను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఎం మనీష్ అగర్వాల్, సుదర్శన్‌రెడ్డి, సి.వీరయ్య, గంగరాజు, శీతల్ బన్సల్, టి.మురళీకృష్ణ, వైపి.సింగ్, చంద్రశేఖర్, కుందా ప్రదీప్‌బాబు, జయశంకర్‌చౌహాన్, సోమశేఖర్ నాయుడు, మురళీధర్, జార్జ్ డానియల్, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీకి ఘనస్వాగతం

**విజయవాడ,నవంబర్ 17 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఘనస్వాగతం లభించింది. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపధ్యంలో ఎన్నికల ప్రచారంకోసం రాహుల్ గాంధీ గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు శాలువా కప్పి స్వాగతం పలికారు. వారితోపాటు మాజీ కేంద్ర మంత్రి జెడీ శీలం, కార్య నిర్వాహక అద్యక్షులు మస్తాన్‌వలి, సుంకర పద్మశ్రీ'లు వారిని కలసి స్వాగతం పలికారు. అనంతరం షెడ్యుల్ ప్రకారం ప్రత్యేక హెలికాప్టర్‌లో తెలంగాణ ప్రచారానికి బయలుదేరి వెళ్ళారు.

# నిరుపేదల అభ్యున్నతికే భూమి పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం:కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**_ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ కలెక్టరేట్ , నవంబర్ 17, ప్రభాతవార్త :** సుదీర్ఘకాలం నాటి భూ సమస్యలన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు నిరుపేదలకు భూమి పంపిణీ చేసు_ందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. భూమి పంపిణీ, భూమి హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని వివేకానంద సమావేశ మందిరంలో జరిగింది. ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పేదలకు భూమి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రజలు తిలకించేలా అధికారులు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాల్‌లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కొరకే భూమి పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దీర్ఘకాలం సమస్యలకు సైతం ప్రభుత్వం పరిష్కార మార్గం చూపిందన్నారు. దశాబ్దాలుగా భూమి అనుభవిస్తున్న వారికే హక్కు పత్రాలను ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ముఖ్యంగా భూముల రీసర్వే ప్రక్రియతో సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారమవు తున్నాయని తెలిపారు. జిల్లాలో 3264 మంది



భూమిలేని లబ్ధిదారులకు 2649.69 ఎకరాలు భూమి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో తుని మండలం నుండి 33 మంది లబ్ధిదారులకు 45.62 ఎకరాలు, కోటనందూరు మండలంలో 550 మంది లబ్ధిదారులకు 300.04 ఎకరాలు, శంఖవరం మండలంలో 233 మంది లబ్ధిదారులకు 180.41 ఎకరాలు, రౌతులపూడి మండలంలో 1646 మంది లబ్ధిదారులకు 1379.84 ఎకరాలు, ప్రత్తిపాడు మండలంలో 357 మంది లబ్ధిదారులకు 306.31 ఎకరాలు, కిర్లంపూడి మండలంలో 44 మంది లబ్ధిదారులకు 25.54 ఎకరాలు, జగ్గంపేట మండలంలో 44 మంది లబ్ధిదారులకు 411.93 ఎకరాలు అసైన్ ల్యాండ్ భూమి లేని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కొంతమందికి భూహక్కు పత్రాలను కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, ఏంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి డీఆర్ఓ కె.శ్రీధర్ రెడ్డి చేతులమీదుగా అంద జేశారు.

## భక్తులకు నాగుపాము ప్రత్యక్షం

**గజపతినగరం (విజయనగరం) నవంబర్ 17 ప్రభాతవార్త :** గజపతినగరంలో నాగులచవితి రోజు ఓ ఆద్భుతం చోటు చేసుకుంది. పుట్టలో పాలు వేసేందుకు వెళుతున్న భక్తులకు స్థానిక వీధిలో గల పైడితల్లమ్మ గుడి వద్ద నాగుపాము ప్రత్యక్షమైంది. ఆశ్చర్యపోయిన భక్తులు అక్కడే నాగుపాముకు దూరంగా ఉండి పూజలు చేశారు. పడగవిప్పి కొద్ది సేపు నాట్యం చేసిన నాగుపాము అనంతరం దగ్గరలోని పొదల్లోకి జారుకుంది. ఈ సంఘటనను స్థానికులు విశేషంగా చర్చించుకుంటున్నారు.


# ఏలూరు రేంజ్ ఎసిబి అధికారులు పలు జిల్లాలలో దాడులు

## - కోట్లలో బయటపడుతున్న అక్రమాస్తులు

**_ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 17, ప్రభాతవార్త :** బెండపూడి చెక్పోస్ట్ ఎంవిఐ పెసరమిల్లి రమేష్‌బాబు ఆసు_లపై ఏకకాలంలో ఏలూరు రేంజ్ ఎసిబి డిఎస్పి శరత్‌బాబు ఆధ్వర్యంలో సిఐ భాస్కర్, సిబ్బంది కలిసి హైదరబాద్, మెదక్, కంచికచర్ల, గుడివాడ, విజయవాడ, కర్నూలులో దాడులు నిర్వహించారు. 17 ఫ్లాట్లు, ఇంటి స్థలాల డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు.కోటి యాభై లక్షలు విలువ చేసే ఫిక్స్ డిపాజిట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. బ్యాంక్ బ్యాలెన్స్ ఇంటిలో నిలువరించిన రూ.67లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

నేడు శనివారం ఉదయం వరకు ఈ దాడులు కొనసాగుతాయని డిఎసి ్ర శరత్‌బాబు వెల్ల_డించారు.

# రాష్ట్రంలో కులగణన ఓ మోసం - అచ్చెన్నాయుడు



**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కులగణనో మోసం,అనుచితమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్న నాయుడు ఆరోపించారు.విజయవాడ బిసిల కులగణనపై. సమస్యలపైన అఃల పక్ష రౌండ్ టెబుల్ సమావేశం జరిగింది.ఒక పక్క కొన్ని బిసి కులాలను ఓసిలుగా గుర్తించే కుట్ర చేస్తూ .మరో పక్క కులాల గణన,అది గ్రామ వాలంటీర్లులతో ఎంటన్నారు. ఇదంతా ఓ కుట్రకోణం అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో బడుగు బలహీనులు మళ్ళీ బతికి బట్ట కట్టాలంటే తెలుగుదేశం ఒక్కటి ప్రత్యామ్న యమన్నారు. జగన్ సీఎం అయిన నాటి నుంచి బడుగు బలహభీన వర్గాలపై దమన కాండ జరుగుతొందని విమర్శించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందో దేశమంతా ఓ సారి చూడాలన్నారు. కుంభకర్ణుడు గాఢ నిద్ర వదిలినట్లు ఎన్నికల సమయంలో జగన్ నిద్రలేచి బీసీల జపం చేస్తున్నారన్నారు.నాలుక గీసుకోవడానికి కుడా పనికాని పదవులు బీసీల కిచ్చారని,బీసీలను అవహేల చేసేలా ఇచ్చిన పదవులపై ప్రతి ఒక్కరు కళ్ళు తెరవాలన్నార.బీసీల అంతా తనకే ఓటు వేస్తారనే భ్రమలో సీఎం జగన్ అనుకుంటున్నాడనారు.బీసీలనే ఆయన గద్దె దించనున్నారన్నారు.బీసీలకు న్యాయం టీడీపీ చేస్తుందన్నారు.చంద్రబాబుపై పెట్టిన ఈ కేసుకు ఆధారం లేదన్నారు.ఈ కేసులన్ని కొట్టేస్తారన్నారు.. తెలుగుదేశం- జనసేన అధికారంలోకి రావాలని సీఐఐ నేతగా కోరుకుంటున్నానని సీపీఐ రా ష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. బీసీలు. ఏస్టీలకు చేస్తున్న అన్యాయం జగన్ గుర్తించలేడన్నారు.

# రైల్వే పరిసరాల్లో పేలుడు పదార్థాల నిషేధం - డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 17 ప్రభాతవార్త** రైల్వే పరిసర ప్రాంతాల్లో, ప్రాంగణాల్లో పేలుడు మండే పదార్థాలను, కలిగి ఉండటం, రవాణాలను నిషేదించినట్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్ తెలిపారు. వీటిని నిరోధించినందుకు నెల రోజుల విస్తృత అవగాహన, తనిఖీలు చేపట్టామన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మండే స్వభావముగల వస్తువులను, పేలుడు పదార్థాల సామాగ్రిలను రైల్వే ప్రాంతాల్లో రవాణా చేయకుండా నిరోధించేందుకు అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రైల్వే వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు దీపావళి సీజన్‌కు ముందే ఈ చర్యలు తీసుకుంటామని చెబుతూ రైల్వే జోన్, డివిజన్‌ల నుంచి అక్టోబర్ 18 నుంచి నవంబర్ 16, 2023 వరకు నెల రోజులపాటు ప్రత్యేక ఇంటెన్సివ్ డ్రైవ్‌ను నిర్వహించి రైల్వే నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీగా జరిమానాతోపాటు రైల్వే చట్టం 1989లోని సెక్షన్‌ను 67, 164, 165 ప్రకారం రైల్వే ప్రాంగణంలో, రైల్వే ప్రయాణం మండే/ పేలుడు సామాగ్రిని తీసుకెళ్లడం శిక్షార్హమైన నేరమని దీని రవాణా ద్వారా కలిగే ఏదైనా నష్టం, గాయం లేదా నష్టానికి బాధ్యత వహించడమే కాకుండా 1000 వరకు జరిమానా లేదా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రెండూ కూడా ఉండే శిక్షార్హమైన నేరం, రైలు వినియోగదారులు రైల్వే ప్రాంగణంలోకానీ లేదా రైలు కంపార్ట్‌మెంట్లలోగాని, ప్రయాణ సమయములో సామానుగా/పార్శిల్‌గా గాని టపాసులు లేదా టపాసులు తయారీ కోసం వాడే ముడి పదార్థాలు, గ్యాస్ సిలిండర్, పెట్రోల్/డీజిల్/ కిరోసిన్, స్టవ్‌లు, లాంతరు, పేలుడు రసాయన పౌడర్, యాసిడ్‌లు ఇతర పేలుడు/మండేమండే స్వభావం గల వస్తువులను తీసుకెళ్లకూడదని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా, ప్రచార సాధనాల ద్వారా, సోషల్ మీడియా, డిజైన్ చేసిన ట్వీట్లు, బ్యానర్లు పోస్ట్ చేయడం, వీడియోలు ప్లే చేయడం, కరపత్రాలు పంపిణీ చేయడం, స్టిక్కర్లు అతికించడం రైల్వే స్టేషన్లు, రైళ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు వేయడం ద్వారా విస్తృత ప్రచారం కల్పించబడింది. అదనంగా రైలు ప్రయాణికులకు అవగాహన కల్పించడానికి స్టేషన్లలో క్రమం తప్పకుండా ప్రకటనలు కూడా చేయబడ్డాయి. పార్శిల్ వాన్ లీజు హోల్డర్లు, వారి సిబ్బందితో మండే స్వభావముగల వస్తువులను తీసుకెళ్లడం వల్ల కలిగే పరిణామాల గురించి వారికి అవగాహన కల్పించేందుకు అవగాహన సమావేశాలు కూడా నిర్వహించబడ్డాయి. పార్శిల్ సిబ్బంది, పార్శిల్, కూలి పోర్టర్‌లు, స్టేషన్‌లో క్యాటరింగ్ సిబ్బంది, ప్యాంట్రీ కార్ సిబ్బంది, ఓబిహెచ్ఎస్ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉ ద్యోగులు మొదలైన వారితో కూడా అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయి. అదనంగా, రైలు వినియోగదారులు, ప్రయాణికులే సంరక్షణమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించామన్నారు. ఈ చర్యలన్నీ రైల్వే ఆస్తుల భద్రతకు సంబంధించి రైలు వినియోగదారులలో అప్రమత్తతకు దారి తీశాయి. గుంతకల్ డివిజన్‌లో వివిధ రైల్వే స్టేషన్లలో అక్టోబర్ 18 నుంచి నవంబర్ 16 వరకు 30 రోజుల వ్యవధిలో 193 తనిఖీలు, వివిధ రైళ్లలో 50 తనిఖీలు, ఇతర రైల్వే స్థలాలైన యార్డులు, వాషింగ్ లైన్లు మొదలైన వాటిలో 05 తనిఖీలు నిర్వహించింది. దీంతోపాటు రైల్వే ప్రాంగణాల్లో ధూమపానం చేసే 150 వారిపై కేసులు నమోదు చేశామన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

# రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న నల్లధనం



యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా.. ఫించన్లు ఇస్తామంటున్నారు
50శాతం ఉన్న బిసిలు ఓట్లేస్తే కచ్చితంగా అధికారంలోకి బిజెపి
మీట్ ది ప్రెస్‌లో ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** నల్లధనం, అక్రమ సంపాధన ..తెలంగాణ రాజకీయాలను శాసిస్తుందని ..తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని అనుకున్న నిరుద్యోగుల ఆశపై కెసిఆర్ నీళ్ల చల్లారని ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపి,డాక్టర్ కె.లక్ష్మణ్ లక్ష్మణ్ అన్నారు. ప్రజలకు అందుబాటులోలేని కెసిఆర్ వంటి సిఎంను దేశంలో ఎక్కడా చూడలేదని మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్‌దిప్రెస్ కార్యక్రమంలో లక్ష్మణ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌పై విమర్శలు గుప్పించారు. కొత్త సచి వాలయం నిర్మించి నప్పటికీ ప్రగతిభవన్‌కే కెసిఆర్ పరిమిత మయ్యా రన్నారు. ముఖ్యం గా కమిషన్లకు కక్కుర్తిపడి రాష్ట్ర రాజకీయాలు నడుపుతున్నాడని వి మ ర్శించారు. కాళేశ్వరం ప్రాజెకున్న పేరు మీద నీళ్ల రాలేదు కానీ.. కెసిఆర్ ఇంటికి నిధులు వచ్చాయని ధ్వజ మెత్తారు. కేంద్ర ప్రభు త్వం తెలంగాణకు తొమ్మిదిల లక్షల కోట్లు ఇచ్చిందన్న ఆయన తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష ..నీళ్ల, నిధులు నియామకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో దాదాపు 3లక్షల ఉద్యగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిఏటా డిఎస్సీ వేసేవారని ..కెసిఆర్ సర్కార్ డిఎస్సీ వేడయమే మానేసిందన్నారు. రాష్ట్రంలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కెసిఆర్ వైఫల్యంతో ప్రభుత్వ బడులు మూతపడుతున్నాయని పేదవాడు చదవుకు దూరం అవుతన్నారని ఆరోపించారు. తెలంగాణకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని 3వందే భారత్ రైళు, జాతీయ రహదారులు మంజూరు చేశారన్నారు. దేశంలోనే ఎక్కువ హైవేలు తెలంగాణలో ఉన్నాయని లక్ష్మణ్ పేర్కొన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేస్తాన్న పార్టీ బిజెపినేనని ..52శాతం ఉన్నబిసిలు ఓట్లు వేస్తే బిజెపి కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపికి ఒక్క అవకాశం ఇస్తే..అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

### ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎస్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవ్, మెడికలన బిల్లులు, డీఏ మరియు పీఆర్‌సీ బకాయిల బిల్లులు వెంటనే ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలని ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశం జరిగింది. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు సమస్య లను పరిష్కరించే ఏకైక సంఘం పీఆర్‌టీయూ టీఎస్ ఒక్కటేనని తెలిపారు. తెలంగాణ తొలి పీఆర్‌సీ 30 శాతం సాధించామని, రెండో పీఆర్‌సీలో కూడా మంచి ఫిట్‌మెంట్ సాధిస్తామని తెలిపారు. కోర్టు అడ్డంకులను తొలగించి త్వర లోనే ఉపాధ్యాయులకు బదలీ మరియు పదోన్న తుల షెడ్యూల్ కొనసాగించడమే కాకుండా సర్వీస్ రూల్స్ కూడా సాధిస్తామని తెలిపారు.

# ఇబ్రహింపట్టణం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడులు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహింపట్టణం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ముమ్మర దాడులు నిర్వహించింది,ఈ కార్యాలయంలో అవినీతిపై తీవ్ర అభియోగాలున్నాయి,కాసులేని ఇక్కడ పనిజరుగదనే అభియోగంతో పాటుగా ప్రైవేటు ఉద్యోగులు ఇక్కడ పెత్తనం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.ఈ క్రమంలో ఏసీబీ అధికారులు నేడు కార్యాలయంపై మూకుమ్మడి దాడిని నిర్వహిస్తున్నారు.పలు దస్త్రాలను పరిశీలిస్తున్నారు.ఈ దాడులతో పాటుగా సబ్ రిజిస్ట్రార్ ఇంటిపైన దాడులు జరుపుతున్నారు.దాడులకు సంబంధించి కొన్ని అనుమానస్పద లావాదేవీలు, నగదు లభించిందనే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.

అయితే వీటిని ఏసీబీ అదికారులు ఇంకా ధృవీకరించలేదు.ఈ కార్యాలయంలో ఇటీవల కాలంలో ఏసీబీ దాడి చేయడం ఇది రెండవ పర్యాయం అంటున్నారు.

# వేగంగా దుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనులు

## రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ



మంత్రికి అభివృద్ధి పనుల వివరాలు తెలుపుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 17, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శుక్రవారం అధికారులకు ఆదేశాలిచ్చారు. ఆయన తొలుత దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయనకు కలెక్టర్ ఢిల్లీరావు, ఇఓ కెవెస్ రామారావు తదితర అధికారులు అభివృద్ధి పనుల వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భక్తులకు సరిగా సౌకర్యాలు అందేలా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సాయం సంధ్యాకాలంలో నిర్వహించే సహస్ర దీపాలంకరణలో పాల్గొని దీపారాదన చేశారు.

**- దుర్గమ్మ సేవలో శారదాపీఠాధిపతి:** దుర్గమ్మను విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర స్వామీజి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ఇఓ కెవెస్ రామారావు దేవాలయ అభివృద్ధి పనులు శ్రీ సా ్వమీజికి తెలిపారు.

**- భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు:** దుర్గమ్మ ఆలయంలో భక్తులు నాగుల చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో వేంచేసి యున్న నాగుల పుట్టలో పాలు పోసి తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు. పళ్ళు, పూలు, పసుపు, కుంకుమలు సమర్పించి, టెంకాయలు కొట్టి ప్రణమిల్లారు. ఈ సందర్భంగా ఆలయంలో పెద్దఎత్తున రద్దీనెలకొంది.

**- శాస్త్రోక్తంగా సహస్ర లింగార్చన:** దుర్గమ్మ ఆలయంలో కార్తీకమాసంలో సహస్ర లింగార్చనను వేదోక్తంగా శుక్రవారం నిర్వహించారు. వేదపండితులు నమకం, చమకం, రుద్రం, శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి నిర్వహించారు.

# మండే పదార్థాల రవాణా నిరోధంపై విస్తృత అవగాహన

- రైల్వే ప్రాంగణంలో తనిఖీలు చేపట్టిన దక్షిణ మధ్యరైల్వే

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 17, ప్రభాతవార్త:** మండే స్వభావం గల వస్తువులను రైల్వే ప్రాంగణంలో రవాణా చేయకుండా ఉండేందుకు దక్షిణ మధ్యరైల్వే అధికారులు అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. రైలు వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు దీపావళీ సిజన్‌కు ముందు నుంచే ఈ చర్యలను చేపట్టారు. దీనితో పాటు రైల్వే అక్టోబర్ నుంచి నెల రోజుల పాటు ఇంటెన్సివ్ డ్రైవ్‌ను నిర్వహించి ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉల్లంఘించిన వారికి జరిమానా విధించేందుకు స్టేషన్‌లో రైల్వే అధికారులు తనిఖీలు నిర్వహించారు.

రైల్వే చట్టం 1989లోని సెక్షన్ 67,164,165 ప్రకారం రైల్వే ప్రాంగణంలో,రైల్వే ప్రయాణంలో మండే,పేలుడు వస్తువులను తీసుకెళ్లడం శిక్షార్హమైన నేరంగా దీని రవాణా ద్వార కలిగే ఏదైనా నష్టం గాయం లేదా నాష్టానికి భాధ్యత వహించడమే కాకుండా రూ.1000 వేల జరిమాణ లేదా మూడు సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండు ఉండే కూడా ఉండే శిక్షార్హమైన నేరంగా రైల్వే పరిగణిస్తుంది.



సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేస్తున్న రైల్వే పోలీసులు

రైలు వినియోగ దారులు రైల్వే ప్రాంగణంలో లేదా రైలు కంపార్ట్‌మెంట్లలో, ప్రయాణ సమయంలో సామున్లు,పార్శిల్లు, టపాసులు, టపాసుల కోసం వాడే పదార్థాలు, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డిజిల్, కిరోసిన్, స్టవ్‌లు,లాంతర్లు, పేలుడు రసాయాన పౌడర్, యాసిడ్‌తో పాటు ఇతర ఏ పేలుడు మండే స్వభావం గల వస్తువులను తీసుకెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు వివిధ రైల్వే స్టేషన్లలో 1540 తనిఖీలు, వివిద రైళ్లలో 1028 తనిఖీలు, యార్డులు, వాషింగ్ లైన్లలో 186 తనిఖీలు నిర్వహించారు. టపాసులు మండే వస్తువులను తీసుకెళ్లుతూ ఉల్లంఘించిన వారిపై 7 కేసులు నమోదు చేశారు. దీంతోపాటు రైల్వే ప్రాంగణంలో ధూమపానం చేసే వారిపై 219 కేసులు నమోదు చేశారు.



# మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కారెక్కిన కత్తి కార్తీక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** బిగ్ బాస్ షోతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ రేడియో,జాకీ,యాంకర్ కత్తి కార్తీక బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కత్తి కార్తీక మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. హరీశ్‌రావు ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కత్తి కార్తీక గతంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. అంతకు ముందు ఆమె ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున దుబ్బాక ఉప ఎన్నికల్లోనూ పోటీ చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవలే కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన కత్తి కార్తీక తాజాగా గులాబీ దళంలో చేరారు. గజ్వేల్,దుబ్బాక నియోజక వర్గాల్లో రోడ్ షోలు నిర్వహించాలని మంత్రి హరీశ్‌రావు ఆమెకు సూచించారు.

## వ్యవసాయ, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పంటలను రక్షించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మరియు ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో వ్యవహారించి పంటలను రక్షించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రెండు శాఖలు సమన్వయంతో అంచనా వేసి నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరిపంట కోత దశలో నీరులేక ఎండిపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతుందన్నారు. పత్తి, మొక్కజొన్న పంటలకు క్రిమికీటకాలు సోకడంతో లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లుతోందన్నారు. వర్షాభావం వల్ల వరినాట్లతోపాటు ఇతర మెట్టపంటలు ఆలస్యంగా వేయడంతో మరో 15 రోజుల్లో చేతికి వస్తుందని.. ఈ దశలో వరికిపాలు పట్టే దశలో నీళ్ల లేకపోవడంతో కంకులు తాలుగా మారుతాయని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటల గణాంకాలను సేకరించి జరిగిన నష్టానికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్దఎత్తున కుంభకోణం

## తుగ్లక్ డిజైన్‌తో నిర్మించారు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు

### తెలంగాణ ఇంజినీర్స్ ఫోరమ్ కన్వీనర్ దొంతుల



మాట్లాడుతున్న సుబ్బారావు. చిత్రంలో లక్ష్మీనారాయణ, పాశం యాదగిరి, మామిడి సోమయ్య తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టు-మేటిగడ్డపై బ్యారేజ్‌పై చేసిన ప్రకటనలు తప్పుల తడకని ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే ప్రాజెక్టుకు రీడిజైన్ పేరుతో లక్షా 30 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలంగాణ ఇంజినీర్స్‌ఫోరమ్ కన్వీనర్ దొంతుల లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఈ తుగ్లక్ డిజైన్‌తో నిర్మించి లక్ష కోట్ల ప్రజా ధనం వృదా చేశారని, ఆ ధనం సిఎం కెసిఆర్ ఫాంహౌస్‌కు వెళ్లిందని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాఖ్య, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'కుంగిన మేడిగడ్డ బ్యారేజ్ కుంభకోణంపై జరిగిన చర్చా గోష్ఠిలో లక్ష్మీనారాయణ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 4 సంవత్సరాల పాటు కాలం వృదా చేశారని, 4 గేట్లు కుంగిపోయాయని, తిరిగి పునర్‌నిర్మాణం చేయడం సాధ్యం కాదన్నారు. అప్పులు చేసి నిర్మాణం చేసిన ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం గ్లోబెల్ ప్రచారం చేసుకుంటున్నదని, వాస్తవాలు చెపితే తనకు అవగాహన లేదని నిశితంగా విమర్శించారని, కెసిఆర్, హరీశ్‌రావు ఎన్నికల్లో ఈ ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తెలంగాణను తోడేళ్ళువలే దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీస్‌బాయిగా పనిచేసిన హరీష్‌రావు నేడు వేల కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని, ల్యాండ్ మాఫియా వారేనని, ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు డిజైన్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని, రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చుకుందని, అందువల్లనే ఈ ప్రాజెక్టు పరిశీలనకు కేంద్ర బృందం రాలేదన్నారు. వీటి అన్నింటిపైన కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. ప్రముఖ న్యాయవాది నిరూప్‌రెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయవాదులను సైతం మేడిగడ్డ బ్యారేజ్‌ని చూడనీయకుండా అడ్డుకున్నారని, ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని ఆరోపించారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రజాస్వామ్యాని ు కాపాడాలని మేధావులకు విజ్ఞప్తి చేశారు. పాశం యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రం అవినీతి మయం అయ్యిందని, కాంట్రాక్టులన్ని ఆంధ్రావాళ్ళకే కట్టబెడుతున్నారని ధ్వజ మెత్తారు. మీడియా అంటే ప్రశ్నించే గోంతుని, కొంత మంది జర్నలిస్టులు మీడియా పరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఇద్దరు ఆర్టిజన్ ఉద్యోగులు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), నవంబరు 17, ప్రభాతవార్త :** ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటుకోసం బాధితులు నుండి 50వేలు లంచం తీసు కుంటూ ఇద్దరూ ఆర్టిజన్ ఉద్యోగులు ఏసీబీ వలలో చిక్కారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీలో గల అసిస్టెంట్ డివిజన్‌ల్ ఇంజనీర్ కార్యాలయంలో ఆర్టిజన్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న కోటిరెడ్డి, నాగరాజులు స్థానికంగా ఉండే ఓ వ్యక్తి ట్రాన్స్ఫ్రర్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ఏడీఈ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు 50 వేల రూపాయలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించగా శుక్రవారం ఏసీ అధికారులు డ్రాప్ చేసి ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. ప్రస్తుతం ఎడిఇ కార్యాలయంలోనే విచారణ కొనసాగుతుంది.

## తెలంగాణ బయోగ్రఫీ విడుదల చేసిన రేవంత్

**హైదరాబాద్, నవంబరు 17,ప్రభాతవార్త:** తెలంగాణ ఆత్మఘోష, పదేండ్ల వేదన, రైతు, యువత, మహిళ మనోభావాలను ప్రతిబిం బిస్తూ తీసిన డాక్యుమెంటరీ-ఎ తెలంగాణ బయోగ్రఫీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డాక్యుమెంటరీని విడుదల చేశారు. ఇది కేవలం తనకో, కాంగ్రెస్ పార్టీకో సంబంధించినది కాదని ప్రతీ తెలంగాణ బిడ్డచూడాల్సిన ఆత్మకథ అని రేవంత్ చెప్పారు. అందుకే ఏ తెలంగాణ బయోగ్రఫీ అని పేరు పట్టారని ప్రశంసించారు. తెలంగాణ మీద అక్కరతో ప్రజల ఆదేవన చూసి ఈ డాక్యుమెంటరీ నిర్మించినట్లు నిర్మాతలు విహాన్‌రెడ్డి చిలుక అయాన్ష్ బొంగునూరి కిషోర్ రెడ్డి తెలిపారు. విన్స్‌స్పైర్ స్టాటజీస్ కాన్సెప్ట్ మరియు క్రియేటీవ్ బృందం ఈ డాక్యుమెంటరీని చిత్రీకరించారు.

# తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండిపై సస్పెన్షన్ వేటు

- ఓఎస్డీ సత్యనారాయణపై కూడా..
- కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి బోయినపల్లి మనోహర్ రావును కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. ఇటీవల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంట తిరుమలకు వెళ్లారని ఆయనపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కోడ్ అమల్లో ఉండగా, ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం లేదనీ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈసీ హెచ్చరించింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపిన అనంతరం కేంద్ర ఎన్నికల సంఘానికి సీఈవో వికాస్ రాజ్ నివేదిక పంపారు. ఈ నివేదిక ఆధారంగా మనోహర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేసింది. అలాగే, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఓఎస్డీ వై.సత్యనారాయణపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేసింది. వీరిద్దరూ అక్టోబర్ 15, 16 తేదీల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంట ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి తిరుమలకు వెళ్లిన కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు సీఈసీ వెల్లడించింది.

# ఉద్యోగం పోయిందని కుటుంబసభ్యుల ఆత్మహత్య

**హైదరాబాద్ (సికిందరాబాద్), నవంబరు 17, ప్రభాతవార్త:** పార్సిగుట్ట గంగపుత్ర కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ముందుగా నాలుగేళ్ల కుమార్తెకు ఉరివేసిన అనంతరం భార్యభర్తలు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. కర్నూలు జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొప్పుల సాయికృష్ణ, చిత్రకళ భార్యభర్తలు. వీరికి నాలుగు సంవత్సరాల కుమార్తే తేజస్వినిలు పార్సిగుట్ట సమీపంలోని గంగపుత్ర కాలనీలో నివాసం ఉండే




ఆత్మహత్య చేసుకున్న కుటుంబసభ్యులు (ఫైల్)

వారు. చిత్రకళ బిర్లా ప్లానిటోరియంలో పనిచేసేది. కొన్ని రోజుల కిందట ఉద్యోగం పోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. గురువారం రాత్రి కుమార్తేకు ఉరివేసిన అనంతరం భార్యభర్తలు ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. ఉద్యోగ విషయంలో తమకు అన్యాయం జరిగిందని ఇంటిగోడపై సూసైడ్ నోట్ రాశారు. కేసు నమోదు చేసుకొని వారాసిగూడ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలుగు సాహిత్య సంపద అన్య భాషల్లోకి అనువదించాలి

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 17, ప్రభాతవార్త:** తెలుగు భాషలో ఎంతో సాహితీ సంపద ఉందని, అన్య భాషలలోకి అనువాదం కావాలని, ఇందువల్ల మన సాహితీవేత్తల ప్రతిభ విస్తృతంగా పరిచయం అవుతుందని మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్య జీవితం ఇతర భాషల వారికి పరిచయం కావాలని అభిప్రాయపడ్డారు. శుక్రవారం త్యాగరాయ గానసభ నిర్వహణలో తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షురాలు, రచయిత్రి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తమ తండ్రి ఆచార్య కొలకలూరి ఇనాక్ జీవితచరిత్ర గ్రంథం 'నాన్న' ఆచార్య కొలకలూరి ఇనాక్ జీవిత చరిత్ర' తెలుగు గ్రంథం పారనంది నిర్మల హిందీ భాషలో అనువదించిన గ్రంథావిష్కరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన జూబ్లిహిల్స్‌లోని వెంకయ్యనాయుడు నివాసంలో జరిగింది. ముఖ్యఅతిథిగా వెంకయ్య నాయుడు గ్రంథావిష్కరించి ప్రసంగించారు. తండ్రి జీవిత కథను కుమార్తె రాయడం అరుదన్నారు. ఎట్టి అవాస్తవాలు లేకుండా సాధికారికంగా రాయగలశక్తి వారికే ఉంటుందని, ఇనాక్ విభిన్న ప్రక్రియలలో రచనలు చేసిన సాహితీ పండితులనీ, అంతేకాక ఉత్తమ పాలనా దక్షుదను అభినందించారు.ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ ఉన్నత పదవి నిర్వహించి ఆ పదవికే వన్నె తెచ్చిన వెంకయ్యనాయుడు మానవీయ విలువలు కలిగిన వారిని ఆత్మీయత ఆయన వేషభాషల్లో వుట్టి పడుతుందని కొనియాడారు. కళావిఎస్. జనార్ధనమూర్తి మాట్లాడుతూ త్యాగరాయ గానసభలో జరిగబోయే త్యాగరాజుస్వామి ఆరాధన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చిత్రంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, కళావిఎస్. జనార్ధనమూర్తి తదితరులు

వెంకయ్యనాయుడును ఆహ్వానించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఇనాక్ సాహిత్యం ఎంతో గొప్పదని, ఆయన సాహిత్యం అందరికి ఎన్‌సైక్లోపీడియా వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు పబ్బా వైకుంఠం, ఇనాక్ కుమార్తె కొలకలూరి శ్రీకిరణ్ తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14